www.manatelangana.news
Mana Telangana

మన తెలంగాణ

హైదరాబాద్ | సంపుటి 6 | సంచిక: 274 | సోమవారం | 26 మార్చి, 2018
...అక్షరం సాక్షిగా ఇది ప్రజల పక్షం
Published from: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahabubnagar, Nizamabad
పేజీలు: 12 + టాబ్లాయిడ్ | వెల రూ. 5.00

మృత్యు ఆటో

బావిలో పడి 11 మంది మృతి

మృతుల్లో ఆరుగురు చిన్నారులు

నిజామాబాద్ జిల్లా మెండోరా వద్ద ఘోర విషాదం





మన తెలంగాణ/ నిజామాబాద్ / మెండోరా: దూసుకుపోతున్న ఒక ఆటో అదుపుతప్పి మృత్యు ఒడిలోకి దూకినట్లు వ్యవసాయ బావిలో పడిపోవడంతో ఆరుగురు చిన్నారులు సహా 11 మంది మృతి చెందారు. ఈ ఘోర విషాదం నిజామాబాద్ జిల్లా మెండోరా గ్రామం వద్ద ఆదివారం నాడు సంభవించింది. ముప్కాల్ గ్రామం నుండి సావెల్ వెళ్తున్న (టిఎస్16 యుబి 5782) ప్యాసింజర్ ఆటో మెండోరా శివారులో రహదారిని ఆనుకొని 20 ఫీట్ల లోతున్న వ్యవసాయ బావిలో అదుపు తప్పి పడిపోయింది. ప్రమాద సమయంలో ఆటోలో పదిహేడు మంది ప్రయాణిస్తుండగా, వారిలో 11 మంది అక్కడికక్కడే మృతి చెందారు. సహాయక సిబ్బంది కొంతమందిని సురక్షితంగా బయటకు తీసుకురాగా, మరో వ్యక్తి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ముప్కాల్ మండల కేంద్రానికి చెందిన ఆటో డ్రైవర్ గోపిశీను వాహనాన్ని అతి వేగంతో నడపడం వల్లనే ఈ ప్రమాదం సంభవించిందని స్థానికులు తెలిపారు. మృతుల్లో నలుగురు పెద్దలు, ఆరుగురు పిల్లలున్నారు. బావిలోంచి బయటకు తీసిన మృతుల్లో వేంపల్లి గ్రామానికి చెందిన బోప్పారం చిన్నారాజు, నాగంపేట్ సాయమ్మ(50), ధర్మోరాకు చెందిన మాదికుంట లక్ష్మి (38), కేశవాపురం గ్రామానికి చెందిన కసపురం గంగవ్వ(41), గుండం గంగమని (45), మోస్రాకు చెందిన పెద్దోల్ల సంపత్(14), సుమలత (30), కొడిచర్లకు చెందిన మెట్టు విన్యశ్రీ (06), పెద్దోల్ల మల్లవ్వ, ఆలూరుకు చెందిన మనస్విని (03), చిట్టాపూర్‌కి చెందిన రోజా (27), మెండోరాకు చెందిన నిమ్మ సత్తెమ్మ (55)లుగా గుర్తించామని పోలీసులు తెలిపారు. మొదటగా పది మంది మృతదేహాలను వెలికి తీయగా, బావిలో నుంచి పూర్తిగా నీరు తొలగించిన తరువాత సత్తెమ్మ మృతదేహం లభ్యమైంది. అంతకుముందు బావి యజమాని ద్వారా విషయాన్ని తరువాయి 6లో

11 గుల్‌బర్గా వద్ద ప్రమాదంలో సంగారెడ్డి జిల్లా వాసులు నలుగురు దుర్మరణం

ఆశా వర్కర్ల వేతనాలు త్వరలో పెంపు?

మన తెలంగాణ / హైదరాబాద్ : రాష్ట్రంలో పనిచేస్తున్న 'ఆశా' కార్మికులకు ముఖ్యమంత్రి కెసిఆర్ త్వరలో వేతన పెంపును ప్రకటించనున్నారు. ఈ బడ్జెట్ సమావేశాల్లోనే అసెంబ్లీలో ప్రకటన చేసే అవకాశం ఉన్నట్లు తరువాయి 6లో

పంచాంగం

శ్రీచాంద్రమాన విళంబినామ సంవత్సరం,
ఉత్తరాయణం, వసంత ఋతువు, చైత్రమాసం
తిథి : శుక్ల. దశమి రా.2.46 వరకు
తదుపరి ఏకాదశి
నక్షత్రం: పునర్వసు ప.12.22 వరకు
అనంతరం పుష్యమి
వర్జ్యం: రా.7.43 - 9.14 వరకు
దుర్ముహూర్తం : ప.12.31 - 1.19 వరకు
తదుపరి ప.2.55 - 3.42 వరకు
రాహుకాలం: ఉ.7.30 - 9.00 వరకు
యమగండం: ఉ.10.30 - 12.00 వరకు
శుభ సమయాలు: ఉ.8.22 గంటలకు
మేషలగ్నంలో అన్నప్రాశన, అక్షరస్వీకార,
ఉపనయనాలు, క్రయ విక్రయాలు.
భద్రాచల శ్రీసీతారామ కల్యాణం

వలసలు వాపస్

• సాగునీటి సౌకర్యం కల్పనతో తిరిగి గ్రామాలకు చేరుకుంటున్న రైతులు
• ఉపాధి కోసం నగరానికి వచ్చిన పలువురు
• మళ్లీ వ్యవసాయం వైపు మళ్లుతున్నామని నాతోనే చెప్పారు : శాసన సభలో మంత్రి హరీశ్ ప్రకటన



కెసిఆర్ అందరివాడు 2

కొలువులకు 108 పిలుపులిచ్చాం


మన తెలంగాణ / హైదరాబాద్ : ఒకప్పుడు సాగునీటి వసతి లేక సేద్యాన్ని మానుకుని ఉపాధి కోసం పట్టణాల బాటపట్టిన రైతులు.. ఇటీవలి కాలంలో మళ్లీ స్వగ్రామాలకు బయలుదేరుతున్నారని, సాగునీటి సౌకర్యంతో వ్యవసాయంవైపు మళ్ళుతున్నారని మంత్రి హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. మిషన్ కాకతీయతో పాటు పలు సాగునీటి ప్రాజెక్టుల కారణంగా అనేక చెరువులు మార్చిలో సైతం నీటితో కళకళలాడుతున్నాయన్నారు. ఆదివారం శాసనసభ ప్రశ్నోత్తరాల సందర్భంగా సాగునీటి ప్రాజెక్టులపై సభ్యులు గువ్వల బాలరాజు, మర్రి జనార్ధన్‌రెడ్డిలు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిస్తూ, టిఆర్‌ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సాగునీటిపై రైతులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. సింగూరు ప్రాజెక్టు కింద ఆంథోల్, పుల్కల్ మండలాల్లో 40 వేల ఎకరాలకు మూడు పంటలకు సరిపడేంత సాగునీరు ఇచ్చామన్నారు. పటాన్‌చెరువు, రామచంద్రాపురంలకు ఉపాధి నిమిత్తం వలస వచ్చి కూలీ పనిచేసుకుంటున్న 750 మంది తిరిగి తమ సొంత గ్రామాలకు వెళ్ళారని, హైదరాబాద్‌లో ఉన్న రేషన్ కార్డులను తిరిగి గ్రామాలకే మార్చాలని దరఖాస్తు చేసుకున్నారని మంత్రి హరీశ్‌రావు గుర్తుచేశారు. ఇకపై కూలీలకు వెళ్లబోమని, స్వగ్రామాల్లోనే వ్యవసాయం చేసుకుంటామని రెండెకరాల పొలం సాగు చేసుకుంటున్న రాములు అనే రైతు తన దరఖాస్తులో అధికారులకు వివరించాడని మంత్రి తెలిపారు. అచ్చంపేటకు చెందిన ఒక రైతు సైతం ఉపాధికోసం నగరానికి వచ్చి ఎల్‌బి నగర్‌లో పని చేసుకుంటున్నాడని, తిరిగి గ్రామానికి వెళ్తానని స్వయంగా తనతోనే చెప్పాడని గుర్తుచేశారు. గతంలో సింగూరు నీటిని తాగునీటి అవసరాల కోసం నగరానికి తరలించారని, స్థానిక రైతుల అవసరాలను అప్పటి ప్రభుత్వాలు పట్టించుకోలేదని, ఇప్పుడు అదే నీరు రైతుల పొలాలకు పారుతున్నాయని మంత్రి వివరించారు. ఒకప్పుడు బతకడానికి దారిలేక పొట్టచేత పట్టుకుని పట్టణాలకు వలస వెళ్తూ ఉండే పరిస్థితులు ఇప్పుడు రివర్స్ అయ్యాయని, దీన్ని బట్టే రైతుల్లో ఆత్మవిశ్వాసం ఏ మేరకు పెరిగిందో అర్థం చేసుకోవచ్చన్నారు. ప్రభుత్వానికి మంచిపేరు వస్తే తరువాయి 6లో



సీతారాముల కల్యాణం చూతము రారండి

మన తెలంగాణ/ భద్రాద్రి కొత్తగూడెం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో విళంబి నామ సంవత్సరంలో సోమవారం శ్రీ సీతారామచంద్ర స్వామివారి కల్యాణోత్సవాన్ని నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. దక్షిణ అయోధ్యగా భాసిల్లుతున్న భద్రాద్రిలో లోక కల్యాణార్థం ప్రతీ ఏటా జరపనున్న మిథిలా స్టేడియంలో కల్యాణ క్రతువు నిర్వహిస్తారు. అదే సాంప్రదాయాను సారంగా నేడు సీతారాముల పెళ్లి, రేపు మహా పట్టాభిషేకాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా భద్రాద్రిని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. రామాలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఆలయ పరిసరాలు విద్యుత్ కాంతుల వెలుగుల్లో పండుగ శోభన సంతరించుకున్నాయి. భద్రాద్రిలో రాముని పెళ్లి పూర్తయిన తర్వాతే దేశంలోని మిగతా ప్రాంతాల్లో సీతారాముల కల్యాణాన్ని నిర్వహించడం సాంప్రదాయం. తానీషా నవాబు కాలం నుంచి ప్రభుత్వం తరుపున సీతారాముల పెళ్లి సమయంలో పట్టు పితాంబ్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పిస్తారు.ఇప్పటికే పెళ్లి పనులు పూర్తయ్యాయి. రామాలయం కరకట్ట ప్రాంతాలు, బ్రిడ్జిపై విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు. భక్తులు భద్రాద్రిలోకి అడుగుపెట్టగానే భక్తి భావం ఉట్టిపడేలా చర్యలు తీసుకున్నారు. తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా పొరుగున ఉన్న మూడు రాష్ట్రాలకు చెందిన ప్రజలు కూడా పెళ్లికి వచ్చే అవకాశాలు ఉండటంతో భక్తుల రద్దీకి తగిన ఏర్పాటు చేశారు. సమారు 2 లక్షల మంది భక్తులు తరువాయి 6లో

కుంచెపోటు



సోషల్ మీడియాలో వాళ్లని ఫాలో అవమని అడగటానికి మనల్ని ఫాలో అవుతున్నారులే!



ఎలుగెత్తిన ఉద్యోగులు

డిమాండ్లు నెరవేర్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

మన తెలంగాణ/ హైదరాబాద్ / మాదన్నపేట్ : తెలంగాణ ఉద్యోగుల న్యాయపరమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని, లేకుంటే ఉద్యోగులు ప్రభుత్వానికి దూరమవుతారని టిఇజెఎసి హెచ్చరించింది. ఆదివారం హైదరాబాద్ సరూర్‌నగర్ స్టేడియంలో తెలంగాణ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తెలంగాణ ఉద్యోగ గెజిటెడ్ అధికారుల ఉపాధ్యాయ కార్మిక, పెన్షన్ల ఐక్య కార్యాచరణ సమితి (టిఇజెఎసి) ఆధ్వర్యంలో సకల ఉద్యోగుల మహాసభ జరిగింది. ఈ సభకు 31 జిల్లాల నుంచి వేలాది సంఖ్యలో ఉద్యోగులు విచ్చేశారు. ముఖ్య తరువాయి 6లో

పారిశుద్ధ్యానికి రోబోలు: కెటిఆర్



మన తెలంగాణ/ హైదరాబాద్ : హైదరాబాద్ నగరంలో డ్రైనేజీని పరిశుభ్రం చేయడంవంటి పారిశుద్ధ్య పనులకు మనుషులకు బదులుగా రోబోలను ప్రవేశపెడతామని పురపాలక శాఖ మంత్రి కెటిఆర్ స్పష్టం చేశారు. ఆదివారం శాసన మండలిలో సభ్యులు సయ్యద్ అమీనుల్ హసన్ జాఫ్రి అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ పట్టణ జనాభా పెరిగినందున పారిశుద్ధ్యంతో పాటు డ్రైనేజీ అవసరాలు కూడా పెరిగాయని, ప్రస్తుతం డ్రైనేజీ పనుల్లో యంత్రాలతో పాటు మనుషులూ పని చేస్తున్నారని, భవిష్యత్తులో ఇలాంటి ఎంపిక చేసిన పనులకు రోబోలను వినియోగిస్తామని వివరించారు. డ్రైనేజీ మరమ్మతు పనుల్లో మనుషులతో పనిచేయించడాన్ని రూపుమాపాలన్న ఉద్దేశంతోనే ఆ దిశగా ఆలోచిస్తున్నామని, త్వరలోనే రోబోల వినియోగ కార్యరూపం దాల్చుతుందని పేర్కొన్నారు.

తాగునీటి ఇబ్బందులు ఉండవు : హైదరాబాద్ నగరానికి ఎన్నటికీ తాగునీటి సమస్య రాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టామని, ప్రస్తుతం నగరానికి వస్తున్న కృష్ణా, గోదావరి, తరువాయి 6లో



10

పెళ్లి చేసుకోబోతున్న ముఖేష్ అంబానీ కుమారుడు ఆకాష్, వజ్రాల వ్యాపారి మెహతా కుమార్తె శ్లోకా పరిచయ వేడుక

సింగరేణిలో కాంట్రాక్ట్ వర్కర్ల క్రమబద్ధీకరణ సాధ్యం కాదు : మంత్రి జగదీశ్‌రెడ్డి



మన తెలంగాణ/హైదరాబాద్ : సింగరేణిలో కాంట్రాక్ట్ వర్కర్ల క్రమబద్ధీకరణ సాధ్యం కాదని ఇంధనశాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి స్పష్టంచేశారు. ఆదివారం శాసనమండలిలో సభ్యులు ఎన్.రాంచంద్రరావు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ సింగరేణి కొన్ని ప్రధానేతర కార్యక్రమాలను బయటి ఏజెన్సీలకు ఔట్‌సోర్సింగ్ చేస్తోందన్నారు. ఇవి కాంట్రాక్ట్ వర్కర్లను అందిస్తున్నాయని చెప్పారు. కాంట్రాక్టర్లు నియమించిన వారితో కంపెనీకి 'యజమాని ఉద్యోగి' సంబంధం ఉండదన్నారు. వారిపై ఎటువంటి నియంత్రణ కూడా లేదని, ఇలాంటి నియామకాల కాంట్రాక్ట్ వర్కర్ల క్రమబద్ధీకరణ సాధ్యం కాదని చెప్పారు. ఇలాంటి వారు సింగరేణిలో 14,921మంది పనిచేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విధానం మేరకు సింగరేణి వారికి వేతనాలను చెల్లిస్తోందన్నారు. అయితే కనీస వేతనం విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో ఏది ఎక్కువ ఉంటే దానిని చెల్లిస్తున్నామన్నారు. సింగరేణి ప్రత్యక్ష్యంగా ఔట్‌సోర్సింగ్ నియామకాలు చేయడం లేదని చెప్పారు. కాంట్రాక్టర్ వేతనాలు చెల్లించనట్లయితే 1971 కాంట్రాక్ట్ లేబర్ ఆక్ట్ ప్రకారం బోనస్ చెల్లించే విషయంలో సింగరేణి వేతనాలు చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. అయితే 1965 బోనస్ చెల్లింపు చట్టం బోనస్‌ను వేతనంగా ప్రకటించనందున సింగరేణికి ఇది చెల్లించాల్సిన అవసరం లేదని తెలిపారు.

సెప్టెంబర్‌లో ఆర్‌టిసి ఎలక్ట్రిక్ బస్సులు



మన తెలంగాణ / హైదరాబాద్: పర్యావరణ పరిరక్షణ, ఖర్చు తగ్గింపు తదితర ప్రయోజనాల కోసం వచ్చే సెప్టెంబర్‌లో ఆర్‌టిసి ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభిస్తుందని రవాణాశాఖ మంత్రి డాక్టర్ పి.మహేందర్ రెడ్డి చెప్పారు. శాసనమండలిలో ఆదివారం ప్రశ్నోత్తరాల సమయంలో ప్రభుత్వ విప్ పాతూరి సుధాకర్ రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి పై విధంగా సమాధానమిచ్చారు. రాష్ట్రంలో టిఎస్‌ఆర్‌టిసి 'ఫేమ్ ఇండియా పథకం' కింద కేంద్రం సహకారంతో 100 ఎసి ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టనున్నదని, తొలిదశలో 40 బస్సులను ప్రారంభించేందుకు నిర్ధేశాలు అందించామని, రెండో దశలో మరో 60 బస్సులను ప్రవేశపెడుతామని మంత్రి వివరించారు. వీటిని నడపడానికి ఆపరేటింగ్ సంస్థలను టెండర్ విధానం ద్వారా పిలువగా 5 సంస్థలు ముందుకు వచ్చాయని, సిద్ధార్థ్ ఇన్‌ఫ్రా టెక్ సర్వీసెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ తొలి విడత 40 బస్సులను నడిపే బిడ్ దక్కించుకుందన్నారు. ఎసి ఎలక్ట్రిక్ బస్సులను ఒక సారి చార్జీ చేస్తే కనీసం 4 గంటలు పనిచేస్తుందని, ఇలా 250 కిమీ దూరాన్ని 60 కిమీ వేగంతో ప్రయాణం చేసే సామర్థ్యం ఉంటుందన్నారు. ఎలక్ట్రిక్ బస్సులతో పర్యావరణం కాపాడటంతో పాటు తక్కువ ఖర్చుతో ఆర్‌టిసి నష్టం తగ్గించుకోవచ్చనేది ప్రధాన ఉద్దేశ్యమని మహేందర్ రెడ్డి వెల్లడించారు.

రైతు యూనిట్‌గా పంట నష్టపరిహారం




మన తెలంగాణ/హైదరాబాద్ : పంటల భీమా పథకాల్లో రైతును యూనిట్‌గా తీసుకుని నష్టపరిహారం ఇవ్వాలని వ్యవసాయ మంత్రి పోచారం శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం మండలిలో సభ్యులు పాతూరి సుధాకర్ రెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ఇదే విషయాన్ని రాష్ట్ర అసెంబ్లీ తీర్మానం కూడా చేసి కేంద్రానికి పంపిందని తెలిపారు. ఒక గ్రామంలో ఒక రైతుకు పంట నష్టం జరిగితే ఆ గ్రామంలోని అందరి పంటలు నష్టపోతేనే పరిహారం ఇస్తామనడం సబబు కాదని, ఇలాంటి పద్ధతి ఉండకూడదని తెలిపారు. ఈ అంశం కేంద్రం పరిశీలనలో ఉందన్నారు. వడగండ్లు, పంట నీళ్లలో మునిగిపోవడం వంటి విషయాల్లో మాత్రం రైతువారీగానే పరిహారం అందుతోందని చెప్పారు. ఆయా మండలాల్లో పండించే పంటలను బట్టి దానిలో ఒక్క పంటకు మాత్రమే మండలాన్ని యూనిట్‌గా తీసుకుంటున్నారన్నారు. ఒక రకం పంటకు ఎక్కువ ప్రీమియం, మరో రకానికి తక్కువ ప్రీమియం ఉండడం వల్ల రైతులు తక్కువ ప్రీమియం ఉన్నదానికి భీమా చేసి మరో పంటను పండిస్తున్నారన్నారు. ఇలాంటప్పుడు ఆ పంట నష్టం జరిగితే పరిహారం అందదని చెప్పారు. ఇలా చేసి చాలా మంది రైతులు నష్టపోతున్నారని తెలిపారు.

ఆరోగ్యశ్రీలో కలపొద్దు : బిజెపి



మన తెలంగాణ/ హైదరాబాద్ : జర్నలిస్టుల ఆరోగ్య పథకాన్ని 'ఆరోగ్యశ్రీ'లో కలిపేందుకు ప్రభుత్వం యత్నిస్తున్నట్లు వస్తున్న వార్తల పట్ల జర్నలిస్టులు తీవ్ర ఆందోళనగా ఉన్నారని, ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని బిజెపి ఎంఎల్‌ఏలు జి.కిషన్ రెడ్డి, డా. కె. లక్ష్మణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల ఇతర సమస్యలపై కూడా ప్రభుత్వం సానుకూలంగా స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ ఏర్పాటు కాకముందు ఉద్యమ సమయంలో జర్నలిస్టులకు టిఆర్‌ఎస్ అధినేతగా కెసిఆర్ అనేక వాగ్ధానాలు ఇచ్చారని, తెలంగాణ వస్తే జర్నలిస్టులందరికీ వారు కోరిన చోట ట్రిబుల్ బెడ్ రూం ఇళ్లను కట్టిస్తామన్నారని, ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జరిగిన సభకు కెసిఆర్‌తో పాటు తాను కూడా హాజరయ్యానని కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. ఎంఎల్‌ఏ చింతల రామచంద్రారెడ్డి తదితరులతో కలిసి అసెంబ్లీ మీడియా పాయింట్‌లో ఆదివారం వారు మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగుల కోరిక మేరకు వారికి పాత పెన్షన్ విధానాన్నే అమలు చేయాలన్నారు.

పాఠశాల విద్య నిర్వీర్యం : కృష్ణయ్య



మన తెలంగాణ / హైదరాబాద్ : రాష్ట్ర ప్రభుత్వానికి పాఠశాల విద్య అంటే చిన్నచూపుగా ఉందని అందుకే దీనిని నిర్వీర్యం చేస్తోందని టిడిపి ఎంఎల్‌ఏ ఆర్. కృష్ణయ్య ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణవ్యాప్తంగా 40 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ప్రభుత్వం కేవలం 8 వేల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చి మిగతావారిని విద్యావాలంటీర్లతో నెట్టుకొచ్చే ప్రయత్నం చేస్తోందన్నారు. కాంట్రాక్ట్ వ్యవస్థను నిర్మూలిస్తామని ఉద్యమ సమయంలో చెప్పిన కెసిఆర్ ఇప్పటికి ఖాళీ పోస్టుల్లో రెగ్యులర్ నియామకాలు చేపట్టకుండా కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, పారా టీచర్లు, విద్యావాలంటీర్లు అంటూ కాలం నెట్టుకొస్తున్నారని ఆరోపించారు. మరో వైపు కార్పొరేట్, ప్రైవేటు విద్యా సంస్థలు ప్రభుత్వ పాఠశాల విద్యా వ్యవస్థను దెబ్బతీస్తున్నాయన్నారు. ఎన్నికల సంవత్సరం సమీపిస్తోందని బిసిలకు ఇచ్చిన హామీలను కూడా ప్రభుత్వం అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. బిసి విద్యార్థులకు ఉన్నత విద్య కోసం లక్ష రూపాయల రుణం కూడా అందడంలేదని అన్నారు.

నలుగురి మధ్యనే పాలన : ప్రభాకర్

మన తెలంగాణ/హైదరాబాద్ :తెలంగాణ ఉద్యమంలో 'అందరివాడి'గా ఉన్న కెసిఆర్ అధికారంలోనికి రాగానే 'కొందరివాడి'గా మారాడాని, ఎంఎల్‌ఏలను కూడా కలిసే పరిస్థితులు లేవని బిజెపి సభ్యులు ఎన్‌విఎస్‌ఎస్ ప్రభాకర్ అన్నారు. రాష్ట్రంలో పాలన నలుగురితోనేనా, నలుగురి మధ్యనే నలుగుతోందా అని ప్రశ్నించారు. శాసనసభలో పద్దులపై జరిగిన చర్చలో ఆయన పాల్గొన్నారు. ఒక కులానికి సంబంధించిన భవన నిర్మాణానికి ప్రభుత్వం రూ.5 కోట్లు కేటాయిస్తే, ఆ భవన నిర్మాణ పనుల శంకుస్థాపనకు రూ.7.5 కోట్లతో పత్రికలలో ప్రకటనలకు ఖర్చు చేసిందని తెలిపారు. రాష్ట్రంలో కొత్త ఉద్యోగాలు వస్తాయని నిరుద్యోగులు ఆశపడితే, ప్రభుత్వం వారి ఆశలపై నీళ్లు చల్లుతూ కొత్తగా అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ విధానాన్ని మొదలుపెట్టిందన్నారు. రాష్ట్రంలో కావాల్సిన సిబ్బంది లేకపోవడంతో పాలన నత్తనడకన సాగుతోందన్నారు.

అసైన్డ్ భూముల చట్టం తేవడానికి కారణాలు చెప్పాలి : సండ్ర

మన తెలంగాణ / హైదరాబాద్ : ఉమ్మడి రాష్ట్రం లో అసైన్డ్ భూములపై వైఎస్ రాజశేఖర రెడ్డి చట్టం తెస్తే టిఆర్‌ఎస్ వ్యతిరేకించిందని, మళ్లీ ఇప్పుడు అదే టిఆర్‌ఎస్ ఆ చట్టాన్నే తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తోందని తెలుగుదేశం ఎంఎల్‌ఏ సండ్ర వెంకటవీరయ్య వ్యాఖ్యానించారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో ఆదివారం ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో ఎవరి దగ్గర ఎంత అసైన్‌మెంట్ భూములు ఉన్నాయో ప్రభుత్వం లెక్కలు చెప్పాలని డిమాండ్ చేశారు. రైతుల దగ్గరి నుంచి 25 లక్షల క్వింటాళ్ల కందులను, ఇతర పంటలను కొనుగోలు చేసిన ప్రభుత్వం రైతాంగానికి ఇప్పటివరకు నిధులు విడుదల చేయనేలేదని ఆరోపించారు. కందుల డబ్బుల కోసం రైతులు ఆందోళన చేస్తే రాష్ట్ర మంత్రులు సమావేశాల పేరుతో కాలయాపన చేస్తున్నారుగానీ డబ్బులు మాత్రం చెల్లించడం లేదని వ్యాఖ్యానించారు.

ఏప్రిల్ 30లోగా కొత్త రేషన్ కార్డులు

పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్



మన తెలంగాణ / హైదరాబాద్ : రాష్ట్రంలో ఏప్రిల్ నెలాఖరు నాటికి అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులను జారీ చేస్తామని పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్ తెలిపారు. ఆదివారం శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో రేషన్ కార్డుల జారీ ప్రక్రియపై సభ్యులు జాఫర్ హుస్సేన్, లక్ష్మణ్, శ్రీనివాస్‌గౌడ్ ప్రభృతుల అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇస్తూ కొత్త రేషన్ కార్డుల జారీ కోసం ఇప్పటివరకు 2 లక్షల 56 వేల 704 దరఖాస్తులు అందాయని, వాటిలో 89,723 దరఖాస్తులను పరిశీలించి 77,100 కొత్త కార్డులను జారీ చేశామని తెలిపారు. ఇంకా లక్షా 66 వేల981 దరఖాస్తులు ప్రస్తుతం పరిశీలనలో ఉన్నాయని, వచ్చే నెలాఖరు నాటికి దరఖాస్తులన్నీ పరిశీలించి అర్హులందరికీ కొత్త కార్డులను అందజేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం 2013లో తెచ్చిన ఆహార భద్రతా చట్టాన్ని తెలంగాణ ప్రభుత్వం 2015 అక్టోబర్ 1 నుండి అమలు చేస్తోందని, రాష్ట్రంలో 50.13 లక్షల కుటుంబాలను (కోటి 91 లక్షల 69 వేల 600 మంది) దారిద్ర్య రేఖకు దిగువన (బిపిఎల్) ఉన్నట్లు గుర్తించి వారికి మాత్రమే ఒక్కక్కరికి 5 కిలోల చొప్పున కుటుంబానికి 20 కిలోలకు మించకుండా సబ్సిడీ బియ్య ం అందిస్తోందని, కానీ రాష్ట్రప్రభుత్వం మాత్రం అదనంగా 82.64 లక్షల కుటుంబాలకు సబ్సిడీ బియ్యం ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున కుటుంబ సభ్యులందరికీ రూపాయి కిలో చొప్పున ఇస్తోందని అన్నారు. (రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో 'ఈ పాస్' అమలు చేస్తున్నామని త్వరలోనే రాష్ట్రమంతటా ఈ విధానాన్ని అమలు చేయనున్నట్లు ప్రకటించారు. బియ్యం అక్రమ రవాణాపై చర్యలు తీసుకుంటున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా 3,896 'ఆరు ఎ' కేసులు, 175 క్రిమినల్ కేసులు, 8 మందిపై పి.డి కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. 20,470 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని రికవరీ చేసినట్లు వివరించారు. గ్రామాల్లో, హైదరాబాద్ నగరంలో రెండు చోట్ల రేషన్ కార్డులు కలిగి ఉండడం, ప్రభుత్వ ఉద్యోగులు, భూస్వాముల వద్ద ఉన్న రేషన్ కార్డులను రద్దు చేశామని మంత్రి తెలిపారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల జిహెచ్ ఎంసి ప్రాంతాలలో 4 లక్షల ఆరు వేల 397 బోగస్ కార్డులను ఏరివేసినట్లు తెలిపారు. తమ ప్రభుత్వం ఉన్న వారికి బియ్యం ఇవ్వడానికి సిద్దంగా లేదని ఈటల స్పష్టం చేశారు. ఆహార భద్రతా కార్డులు కేవలం రేషన్ కే వినియోగించాలని ఇతర అవసరాలకు ఈ కార్డులు పనికిరావని మంత్రి స్పష్టం చేశారు. ఆహార భద్రత చట్టం ప్రకారం త్వరలోనే రేషన్ డీలర్లకు కమిషన్ పెంచనున్నట్లు మంత్రి తెలిపారు. డీలర్లకు కమిషన్ పెంచాలని, అంతకు ముందు సభ్యుడు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ డీలర్ల ఖాళీలను ఎప్పటిలోగా భర్తీ చేస్తారో చెప్పాలని కోరారు. బోగస్ కార్డుల పేరుతో అర్హుల కార్డులను కూడా రద్దు చేశారని వాటిని పునః పరిశీలించాలని జాఫర్ హుస్సేన్ సూచించారు.

పద్దులపై ముగిసిన చర్చలు

రేపు బిఏసి సమావేశం

మన తెలంగాణ/హైదరాబాద్: ఈ నెల 12వ తేదీన ప్రారంభమైన బడ్జెట్ సమావేశాల్లో శాసనసభలో అన్ని శాఖల పద్దులపై చర్చ ఆదివారంతో ముగిసింది. ఇక ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లులపై చర్చించి ఆమోదం తెలపడంతో పాటు ద్రవ్య వినియోగ బిల్లుకు కూడా ఆమోదం తెలపాల్సి ఉంది. శ్రీరామనవమి పండుగ సందర్భంగా సోమవారం అసెంబ్లీ, మండలి సమావేశాలకు సెలవు ప్రకటించడంతో ఈ మూడు బిల్లులపై మంగళవారం నుంచి చర్చ జరగనుంది. బిఏసి (బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో తీసుకున్న నిర్ణయం ప్రకారం మంగళవారంతో సమావేశాలు ముగియాల్సి ఉన్నప్పటికీ పురపాలక, పంచాయతీరాజ్ చట్టాలకు సవరణలు చేసే బిల్లులపై చర్చ జరిగి ఆమోదం పొందాల్సి ఉన్నందున రెండు రోజుల పాటు సమావేశాలను పొడిగించడంపై మంగళవారం జరిగే బిఏసి సమావేశంలో చర్చ జరగనుంది. మంగళవారం ప్రశ్నోత్తరాల సమయాన్ని రద్దు చేసినందున ప్రభుత్వం ద్రవ్య వినిమయ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదం పొందిన తర్వాత పంచాయతీరాజ్, పురపాలక చట్ట సవరణల బిల్లుల్ని ప్రవేశపెట్టనుంది. ఆ ప్రకారం బుధ, గురువారాల్లో కూడా సమావేశాలు జరగనున్నట్లు సమాచారం. అన్ని శాఖలకు సంబంధించిన పద్దులపై శాసనసభలో చర్చలు ముగిసినందున ఇక బిల్లులకు ఆమోదం తెలపడమే తరువాయి.

హైకోర్టు విభజన తర్వాతే న్యాయ సిబ్బంది విభజన



మన తెలంగాణ / హైదరాబాద్ : శాసనసభలో ఆదివారం న్యాయపాలనకు సంబంధించి జరిగిన చర్చలో ఆ శాఖ మంత్రి ఎ. ఇంద్రకరణ్‌రెడ్డి మాట్లాడుతూ, హైకోర్టు విభజన జరిగిన తర్వాతనే న్యాయమూర్తులు, అధికారుల నియామకాలు, పదోన్నతులు జరుగుతాయని స్పష్టం చేశారు. కోర్టు విభజన అంశంపై ఇదివరకే సిఎం కెసిఆర్, న్యాయవాదుల బృందం కేంద్ర న్యాయశాఖ మంత్రి, సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిని కలిశారని గుర్తుచేశారు. రాష్ట్రప్రభుత్వం 21 కొత్త జిల్లాలను ఏర్పాటుచేయడంతో జిల్లా కోర్టుల వ్యవస్థ పూర్తయిందని, వాటి భవన నిర్మాణాలకు ఆదేశాలు జారీ చేశామని వివరించారు. నాంపల్లి, సిటీసివిల్ కోర్టులలో సౌకర్యాలను ఏర్పాటు చేస్తామన్నారు. న్యాయవాదుల సంక్షేమ నిధి ద్వారా జూనియర్ న్యాయవాదులను ప్రోత్సాహించేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. అంతకుముందు జరిగిన చర్చలో సభ్యులు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి మాట్లాడుతూ ప్రజ ప్రయోజన నిర్ణయాల అంశంలో కూడా న్యాయస్థానాలు తరచూ స్టేలు విధిస్తున్నాయన్నారు. సభ్యులు కౌసర్ మొయినుద్దీన్ మాట్లాడుతూ న్యాయస్థానాల్లో న్యాయమూర్తులు, సిబ్బంది కొరత ఉన్నదన్నారు. సండ్ర వెంకటవీరయ్య మాట్లాడుతూ అసైన్డ్ భూముల బిల్లులో రూల్స్ ఫ్రేమ్ అంశమే లేదన్నారు. ప్రభుత్వ ఉత్తర్వులను వెబ్‌సైట్‌లో కొన్ని మాత్రమే అందుబాటులో పెడుతున్నారన్నారు. జర్నలిస్టులకు మజీదియా కమిటీ నివేదిక ఆధారంగా వేతనాలను అమలు చేయాలన్నారు. ప్రకటనలకు కేటాయించిన నిధుల కంటే కూడా ఖర్చులు ఎక్కువగా జరుగుతున్నాయని చెప్పారు. సున్నం రాజయ్య మాట్లాడుతూ ఎస్‌సి,ఎస్‌టి యాక్ట్ కేసులో తీవ్ర జాప్యం జరుగుతుందన్నారు. లోకాయుక్తాలో 3740 కేసుటుల పెండింగ్‌లో ఉన్నాయన్నారు. రాజ్యాంగ పరిరక్షకునిగా ఉన్న గవర్నర్‌ను కలిసిందేకు అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వడం లేదన్నారు.

ఉద్యానవన పోస్టుల భర్తీ నోటిఫికేషన్ రద్దు?

ఒకరిద్దరి కోసం కొత్త నోటిఫికేషన్ జారీ చేయించేందుకు లాబీయింగ్

మన తెలంగాణ/హైదరాబాద్: పదోన్నతి కోసం ఇద్దరు, ముగ్గురు ఉద్యానవన వర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్లు రెండేళ్లుగా టీచింగ్ పోస్టులు భర్తీకాకుండా అడ్డుకుంటున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. గత ఏడాది సెప్టెంబర్‌లో ఉద్యానవన వర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్‌ను రద్దు చేయించేందుకు లాబీయింగ్ మొదలుపెట్టినట్లూ గుసగుసలు మొదలయ్యాయి. 2017 సెప్టెంబర్‌లో వర్సిటీలో మొత్తం 107 టీచింగ్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం అనుమతిచ్చింది. వాటికి 500 వరకు దరఖాస్తులు వచ్చినట్లు సమాచారం. 'ఐకార్' నిబంధనల ప్రకారం ఎనిమిది సంవత్సరాలు అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తేనే అసోసియేట్ ప్రొఫెసర్‌గా పదోన్నతి లభిస్తుంది. గత ఏడాది సెప్టెంబర్ నాటికి అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న ముగ్గురికి ఎనిమిదేళ్ళ సర్వీసు పూర్తి కాకపోవడంతో ఇప్పటి వరకు పోస్టులు భర్తీ కాకుండా అడ్డుకున్నారని తెలిసింది. అయితే ప్రస్తుత నోటిఫికేషన్ ప్రకారం వారికి అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టులకు అర్హత ఉండదు. ఈ నేపథ్యంలో ప్రస్తుత నోటిఫికేషన్‌ను రద్దు చేయించి, మళ్లీ కొత్తగా నోటిఫికేషన్ జారీ అయ్యేలా రాజకీయ ప్రయత్నాలు మొదలుపెట్టినట్లు తెలిసింది. ఓ మంత్రి ద్వారా నోటిఫికేషన్‌ను రద్దు చేయించేందుకు లాబీయింగ్ చేస్తున్నట్లు సమాచారం. ఒకరిద్దరి అభ్యర్థుల కోసం నోటిఫికేషన్ రద్దు చేయకూడదని, ప్రభుత్వం వెంటనే నోటిఫికేషన్ ప్రకారం పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

మండలిలో ఆరు బిల్లులకు ఆమోదం

అధికార, విపక్ష సభ్యుల మద్దతుతో ఏకగ్రీవం

మన తెలంగాణ / హైదరాబాద్ : శాసనమండలిలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు బిల్లులకు అధికార, విపక్ష సభ్యులు మద్దతు పలికి స్వాగతించడంతో సభ ఏకగ్రీవంగా అమోదం తెలిపింది. ఎలాంటి వ్యతిరేకత, అభ్యంతరాలకు తావులేకుండాపోయింది. ముందుగా ఉప ముఖ్యమంత్రి, (విద్యాశాఖ) కడియం శ్రీహరి రాష్ట్రంలోని పాఠశాలలో 'తప్పనిసరి తెలుగుభాష బోధన' బిల్లును ప్రవేశపెట్టారు. బిల్లుకు సంబంధించిన అంశాలను మంత్రి సభకు వివరిస్తూ రానున్న విద్యా సంవత్సరం నుంచి ఒకటి నుంచి పదవ తరగతి వరకు అన్ని పాఠశాలల్లో దశల వారీగా తెలుగు భాష బోధన, అధ్యయనాన్ని తప్పనిసరి చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ, ఇతర సిలబస్ పాఠశాలల్లో కూడా కచ్చితంగా అమలు కానుందన్నారు. ఈ విధానం ప్రకారం 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు తెలుగుతో పాటు ఇంగ్లీష్ నేర్చుకోవడం, ఆరో తరగతి నుంచి సులభశైలిలో బోధన ఉంటుందని మంత్రి తెలిపారు. అమ్మ ఒడి పలుకులు బడి పలుకులు కావాలనే లక్ష్యంతోనే తెలుగును తప్పనిసరిగా అమలు చేయాలనే సదుద్దేశ్యంతో బిల్లును తీసుకొచ్చినట్లు చెప్పారు. తెలుగును అమలు చేయడం కోసం తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ సిధారెడ్డి ఆధ్వర్యంలో కమిటీ తమిళనాడు, పంజాబ్‌లలో పర్యటించి, అక్కడ మాతృభాషను అమలు చేస్తున్న తీరును అధ్యయనం చేశారని, తమిళనాడు తరహాలోనే తెలుగును అమలు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. తెలంగాణ సాహిత్య అకాడమీ, తెలుగు విశ్వవిద్యాలయానికి సిలబస్‌ను రూపొందించే బాధ్యతను అప్పగించామన్నారు. ఆ తర్వాత ఉప ముఖ్యమంత్రి (రెవెన్యూశాఖ) మహమూద్‌అలీ అసైన్డ్ భూముల పట్టాల బదలాయింపు సవరణ బిల్లును ప్రవేశపెట్టారు. ఈ బిల్లు వల్ల కలిగే లాభ నష్టాలను మంత్రి సభకు వివరించారు. రెవెన్యూ రికార్డుల్లో అసైన్డ్‌భూములు అదే పేరుతో కొనసాగుతాయని, పట్టాదారుల పేర్లు మారినా ఆ భూమి అసైన్డ్‌గానే ఉంటుందని వివరించారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ సి.లక్ష్మారెడ్డి పిజి వైద్య విద్యార్థులు నిర్బంధ గ్రామీణ సర్వీసు నిబంధన రద్దు సవరణ బిల్లును ప్రవేశపెట్టారు. గతంలో స్పెషలిస్టు డాక్టర్ల కొరత కారణంగా ఈ నిబంధనను ప్రవేశపెట్టారని ప్రస్తుతం సీనియర్, స్పెషలిస్టు డాక్టర్ల కొరత లేని కారణంగా గ్రామీణ నిర్బంధ సర్వీసు రద్దు చేస్తున్నట్లు మంత్రి సభకు వివరించారు. ప్రస్తుతం సర్వీసులో ఉన్న వారికి నష్టం జరగకుండా వారు కోర్సు పూర్తి చేసిన నాటికే రిజిస్ట్రేషన్‌ను పరిగణలోకి తీసుకొని బిల్లును ప్రవేశపెట్టినట్లు మంత్రి వివరించారు. ఆ తర్వాత రాష్ట్ర ఐటిశాఖ మంత్రి కెటిఆర్ రాష్ట్ర డిజిపి ఎంపిక, నియామకాన్ని రాష్ట్రం పరిధిలోకి తీసుకువచ్చే బిల్లును సభ ప్రవేశపెట్టారు. ప్రస్తుతం ముగ్గురు సీనియర్ అధికారుల పేర్లతో కూడిన జాబితాను రాష్ట్ర ప్రభుత్వం యుపిఎస్‌సికి పంపితే అందులో నుంచి ఒకరిని ఎంపిక చేసే విధానముందన్నారు. ఈ విధానాన్ని అన్ని ప్రభుత్వాలు ఇప్పటికే మార్చుకున్నాయని చివరగా తెలంగాణ రాష్ట్రం కూడా మార్చుకునేందుకు బిల్లును ప్రవేశపెట్టామని మంత్రి వివరించారు. కొత్త విధానంతో రాష్ట్ర ప్రభుత్వమే డిజిపిని ఎంపిక చేసుకుంటుందని వివరించారు. తెలంగాణ అడ్వకేట్స్, క్లర్కుల సంక్షేమ నిధి చట్ట సవరణ బిల్లులకు సభను న్యాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి ప్రవేశపెట్టారు. సభకు బిల్లు ప్రాధాన్యాన్ని వివరించడంతో సభ అమోదించింది. బిల్లులపై జరిగిన చర్చలో బిజెపి పక్ష నేత రాంచందర్‌రావు, ఎంఐఎం సభ్యులు జాఫ్రీ, టిఆర్‌ఎస్ సభ్యులు పాతూరి సుధాకర్‌రెడ్డి, పురాణం సతీష్, ప్రభాకర్, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ స్కూళ్లలోనూ ఎల్‌కెజి, యుకెజి


విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి



మన తెలంగాణ/హైదరాబాద్ : ప్రభుత్వ పాఠశాలల్లోనూ ఎల్‌కెజి, యుకెజి (ప్రీప్రైమరి) తరగతుల నిర్వహణకు చర్యలు తీసుకుంటున్నామని విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి తెలిపారు. ఆదివారం శాసనమండలిలో సభ్యులు కాటేపల్లి జనార్ధన్‌రెడ్డి, పూల రవీందర్‌లు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు చేరకపోవడానికి ప్రీప్రైమరీ విభాగం లేకపోవడం కూడా ఒక కారణమన్నారు. ఒకటో తరగతి నుంచి ఇంగ్లీష్‌మీడియంను ఇప్పటికే ప్రవేశపెట్టామన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ఎల్‌కెజి, యుకెజి తరగతులు జరుగుతాయని, ఆ రెండూ పూర్తికాగానే దానికి అనుబంధంగా ఉన్న పాఠశాలలోనే ఒకటవ తరగతిలో పిల్లలు చేరుతారని వివరించారు. ఇప్పటి వరకు 11,800 అంగన్ వాడీ కేంద్రాలను సమీపంలోని ప్రాథమిక, ఇతర పాఠశాలలకు అనుసంధానం చేశామని తెలిపారు. అవకాశం ఉన్న ఇతర పాఠశాలల్లో సైతం అంగన్‌వాడీలను కలిపేస్తామన్నారు. ఇలా ఏర్పాటుచేసిన చోట ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులతో పాటు మరొకరని నియమించి ఎల్‌కెజి,యుకెజి తరగతులను నిర్వహించే ఏర్పాట్లు చేస్తామని ఆయన వివరించారు.

విద్యార్థుల ప్రవేశాలు పెరిగాయి : 2015–16తో పోలిస్తే ప్రభుత్వ పాఠశాలల్లో చేరేవారి సంఖ్య పెరిగిందని తెలిపారు. కెజి టు పిజిలో భాగంగా గురుకులాలలను పెద్ద సంఖ్యలో ఏర్పాటుచేయడం కూడా ఎన్‌రోల్‌మెంట్ పెరగడానికి కారణమైందన్నారు. పాఠశాలల్లో చేరిన వారికి ఆధార్‌లింకేజి చేయడం, పిల్లల వారీగా పర్యవేక్షణ చేస్తుండడంతో బోగస్ ఎన్‌రోల్‌మెంట్ చూపించకుండా కట్టడి చేశామన్నారు. టీచర్లకు వేసవిలోనే శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

కెసిఆర్ అందరివాడు : హరీశ్




మన తెలంగాణ/హైదరాబాద్: పక్షపాతం, సంకుచిత మనస్థత్వం, అధికార, ప్రతిపక్షం అనే తేడా లేకుండా ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమదృష్టితోనే చేపడుతున్నారని మంత్రి టి.హరీశ్‌రావు ఆదివారం శాసనసభలో వ్యాఖ్యానించారు. ఏ రాజకీయ పార్టీ ఎంఎల్‌ఏ ప్రాతినిధ్యం వహించే నియోజకవర్గమైనప్పటికీ అది ఆయనకు సమానమేనని, అభివృద్ధి, నిధుల కేటాయింపులో ఒకే పాలసీని అవలంబిస్తారని స్పష్టం చేశారు. కొందరే పాలిస్తున్నారని, నలుగురి పాలనేనని, సిఎం కెసిఆర్ అందరివాడు కాదని సిఎం కెసిఆర్‌పై ఆరోపణలు చేయడం మంచిది కాదని హరీశ్‌రావు అన్నారు. నియోజకవర్గాల్లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, నిధుల విడుదల కోసం గతంలో సిఎం, మంత్రుల చుట్టూ తిరిగే పరిస్థితులు ఉండేవని, తన నియోజకవర్గంలో ఒక ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు నిమిత్తం అప్పటి సిఎం వైఎస్‌ఆర్‌ను దాదాపు అడుక్కునే పరిస్థితి ఉన్నదని హరీశ్‌రావు గుర్తు చేశారు. చంద్రబాబు, వైఎస్‌ఆర్‌ల హయాంలో నియోజకవర్గ అభివృద్ధి నిధులలో సగం జిల్లా మంత్రికి, మిగిలిన సగం స్థానిక ఎంఎల్‌ఏలు వాడుకునే పద్ధతి ఉండేదని, ప్రస్తుతం నియోజకవర్గ అభివృద్ధి నిధుల (రూ.3 కోట్లు)ను స్థానిక ఎంఎల్‌ఏలే వాడుకునే పూర్తి స్వేచ్ఛ వచ్చిందని వివరించారు. 'మిమ్మల్ని'(ఎంఎల్ఎలను ఉద్దేశించి) బలోపేతం చేయాలని చూస్తున్న సిఎం కెసిఆర్‌ను పట్టుకుని 'నలుగురు పాలన, కొందరివాడ'ని అనడం బాధకరమని అన్నారు. మొత్తం 119 ఎంఎల్‌ఏలనూ ఆయన భాగస్వాములుగా గుర్తిస్తున్నారన్నారు. కళ్యాణలక్ష్మి నుంచి మొదలు అనేక కార్యక్రమాల్లో పార్టీలకు అతీతంగా స్థానిక ఎంఎల్‌ఏలను భాగస్వామ్యం చేస్తున్నామన్నారు. టిఎస్‌పిఎస్‌సి ద్వారా 30,490 ఉద్యోగాలకు గాను 108 నోటిఫికేషన్లను జారీ చేశామని, 6463 పోస్టులను భర్తీ చేశామని, మరో 12,863 ఉద్యోగాలకు సంబంధించిన ఫలితాలు రానున్నాయన్నారు.

పత్రికలతోనే తెలంగాణకు దేశ వ్యాప్త గౌరవం

జర్నలిస్టుల సంక్షేమానికి కృషి

రాష్ట్ర ప్రభు త్వం అమలు చేస్తున్న మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ లాంటి కార్యక్రమాలను పత్రికలలో ప్రచారం చేయడం ద్వారానే దేశ వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్రానికి గౌరవం, ఔన్నత్యం పెరిగిందని హరీశ్‌రావు అన్నారు. పత్రికలలో ప్రకటనలు చూసే దేశం వ్యాప్తంగా తెలంగాణరాష్ట్ర పథకాల గురించి మాట్లాడుకుంటున్నారని, బిజెపి పాలిత రాష్ట్రాలు కూడా నేర్చుకునే పరిస్థితిలో ఉన్నదని వివరించారు. జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని, సిఎం కెసిఆర్ ఆలోచించినంత గొప్పగా గత ముఖ్యమంత్రులు, ఇతర రాష్ట్రాల సిఎంలు కూడా ఆలోచించలేదని చెప్పారు. జర్నలిస్టులకు, వారి కుటుంబ సభ్యులకు కార్పొరేట్ వైద్యాన్ని అందిస్తున్నామని, ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా 'వెల్‌నెస్ సెంటర్ల' ద్వారా మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి జర్నలిస్టులకు వైద్య సదుపాయాలను కల్పిస్తున్నామని వివరించారు. జర్నలిస్టులకు నిధిని ఏర్పాటు రూ.34.50 లక్షల మంజూరు చేశామని, ప్రస్తుత బడ్జెట్‌లో మరో రూ.20 కోట్లు కేటాయించామని, వాటిపై వస్తున్న వడ్డీతో జర్నలిస్టులకు సంక్షేమానికి ఖర్చు పెడుతున్నామన్నారు. ఇప్పటి వరకు జర్నలిస్టులకు 8535 హెల్త్‌కార్డులు ఇవ్వగా వారి కుటుంబ సభ్యులకు 27,327 కార్డులతో మొత్తం కలిపి 35,862 కార్డులను పంపిణీ చేశామని, ప్రమాదవశాత్తు చనిపోయిన జర్నలిస్టుల కుటుంబ సభ్యులకు రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియాను చెల్లిస్తు న్నామన్నారు.16,793 మంది జర్నలిస్టులకు రాష్ట్ర, జిల్లా స్థాయి అక్రెడిటేషన్ల కార్డులను పంపిణీ చేశామన్నారు. చిన్న పత్రికలకు కూడా ప్రభుత్వ ప్రకటనలను జారీ చేస్తున్నామన్నారు.

41 చేపల మార్కెట్‌లు



మన తెలంగాణ / హైదరాబాద్ : రాష్ట్రంలో వివిధ పథకాల నిధులతో ఇప్పటివరకు 41 చేపల మార్కెట్‌లను నిర్మించినట్లు మత్స్య పరిశ్రమల శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. శాసన సభ ప్రశ్నోత్తరాల సమయంలో ఆదివారం సభ్యులు సోలిపేట రామలింగారెడ్డి ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, రాష్ట్రీయ కృషి వికాస్ యోజన, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ నిధులు, వెనుకబడిన ప్రాంతాల గ్రాంట్ నిధి, జాతీయ మత్స్య పరిశ్రమల అభివృద్ధి మండలి, రాష్ట్ర ప్రణాళిక వంటి పథకాల నిధులతో వీటిని నిర్మించినట్లు తెలిపారు. ఇవి గాకుండా జిహెచ్ ఎంసి నాలుగు మార్కెట్ కమిటీలను బేగంబజార్, చిలకలగూడ, కూకట్‌పల్లి, నాచారంలలో రూ.9.65 కోట్లతో నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఏకీకృత మత్స్య పరిశ్రమ అభివృద్ధి పథకం క్రింద సిద్దిపేటలో ఏకీకృత చేపల మార్కెట్‌ను రూ.53 లక్షలతో నిర్మించినట్లు తెలిపారు. మోండా చేపల మార్కెట్‌కు కోటి 40 లక్షల రూపాయలను విడుదల చేయడానికి ప్రభుత్వం అనుమతించిందని తెలిపారు. పై మార్కెట్లతో పాటుగా 200 మార్కెట్‌లు (టోకు, రిటైల్, సమగ్ర మార్కెటింగ్ కియోస్కలతో కలిపి) ఎఫ్‌డిఎస్ కింద నెలకొల్పాలని ప్రతిపాదించినట్లు తెలిపారు.



జనహితమే లక్ష్యంగా పరిశోధనలు : కేంద్ర మంత్రి హర్షవర్ధన్

మన తెలంగాణ/హైదరాబాద్: దేశంలోని అన్ని శాస్త్ర పరిశోధన సంస్థల శాస్త్రవేత్తలు జనహితమే లక్ష్యంగా ప్రభావశీలమైన పరిశోధనలు చేయాలని కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి హర్షవర్ధన్ తెలిపారు. ఏకలవ్య ఫౌండేషన్, అక్షయ కృషి పరివార్ సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఐఐసిటి (ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ)లో రెండు రోజుల పాటు జరిగిన 'భూమి పోషణ' అనే అంశంపై అధ్యయనం చేసి తదను గుణమైన సిఫార్సులను, భవిష్యత్ కార్యాచరణను రూపొందించే సందర్భంగా కేంద్ర మంత్రి హర్షవర్ధన్ పై విధంగా వ్యాఖ్యానించారు. భూసారాన్ని పెంపొందించడం ప్రతి పౌరుని బాధ్యత అని, మన పూర్వీకులు మనకు అందించిన నేల తల్లిని సుసంపన్న స్థితిలో మనం భావితరాలకు అందించేందుకు సహాయపడాల్సిన బాధ్యత శాస్త్రవేత్తలదేనని చెప్పారు. డా. త్రిలోచన్ మహాపాత్ర మాట్లాడుతూ సేంద్రీయ వ్యవసాయాన్ని శాస్త్రబద్ధంగా నిరూపించాల్సిన అవసరం ఉందన్నారు. వ్యవసాయ అవసరాల మేరకు ఎరువులు, పురుగు మందులను వాడాలని రైతులకు సూచించారు. వి. భాగయ్య మాట్లాడుతూ వ్యవసాయంలో పరివర్తన రావాల్సిన అవసరం ఉందన్నారు. ఐఐసిటి డైరెక్టర్ ఎస్.చంద్రశేఖర్ మాట్లాడుతూ సేంద్రీయ వ్యవసాయ అభివృద్ధికి ఐఐసిటి ప్రత్యేక కార్యాచరణను రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిఒఎఫ్ డైరెక్టర్ డా. కిషన్‌చంద్ర తదితరులు పాల్గొన్నారు.

సభలో 'డప్పు' నవ్వుల్.. నవ్వుల్

మన తెలంగాణ/హైదరాబాద్ : శాసనసభలో పద్దులపై జరిగిన చర్చలో 'డప్పు' అంశం నవ్వులు కురిపించింది. పద్దులపై చర్చలో పాల్గొన్న బిజెపి సభ్యులు ఎన్‌విఎస్ఎస్.ప్రభాకర్ మాట్లాడుతూ జిహెచ్ఎంసిలో పేదలు పన్నులు చెల్లించకపోతే అధికారులు వారి ఇంటి ముందు 'చావు డప్పు' వాయిస్తున్నారని, ఒక స్వర్ణకారుడి దుకాణానికి తాళం వేశారన్నారు. దీంతో స్పీకర్ జోక్యం చేసుకుని కేవలం పద్దుల పైనే మాట్లాడాలని సూచించారు. జిహెచ్ఎంసి అంశం కూడా సాధారణ పరిపాలన పద్దులో భాగమేనంటూ ప్రభాకర్ ప్రసంగాన్ని కొనసాగిస్తూ నగరంలో లైట్లు, డ్రైనేజీ పొంగితే జిహెచ్ఎంసి ముందు డప్పు కొట్టాలా..? అని అన్నారు. దీంతో స్పీకర్ ఇతర సభ్యునికి అవకాశం కల్పించారు. తమ సభ్యునికి అవకాశం కల్పించాలని బిజెపి సభ్యులు స్పీక ర్‌ను కోరగా ఇప్పటికే అధిక సమయం కేటాయించామన్నారు. అందుకు బిజెఎల్‌పి నేత జి.కిషన్ రెడ్డి స్పందిస్తూ 'సార్ ఒకసారి అవకాశం ఇవ్వండి (ఎన్‌విఎస్ఎస్. ప్రభాకర్)...డప్పుకొట్టడు' అంటూ నవ్వుకుంటూ స్పీకర్‌ను విజ్ఞప్తి చేయగా ఆయన కూడా నవ్వుకుంటూ కుదరదని సమాధానమివ్వడంతో కిషన్‌రెడ్డి సమీపంలోని మిగతా సభ్యులు కూడా ఒక్కసారిగా నవ్వుకున్నారు. చర్చ కొనసాగుతుండగా కిషన్‌రెడ్డితో పాటు మిగతా సభ్యులు కూడా కొద్ది సేపునవ్వుకున్నారు.

దుబారా నివారణకు 'ప్రీపెయిడ్' మీటర్లు

మన తెలంగాణ/హైదరాబాద్ : విద్యుత్ వినియోగంలో దుబారాను అరికట్టేందుకే 'ప్రీపెయిడ్ మీటర్లు' ఏర్పాటుచేస్తున్నామని విద్యుత్ శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి తెలిపారు. ఆదివారం శాసనమండలిలో సభ్యులు పాటూరు సుధాకర్‌రెడ్డి, ఎంఎస్.ప్రభాకర్‌రావులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు. ఇప్పటి వరకు 3318 ప్రీపెయిడ్ మీటర్లు బిగించామని, ప్రస్తుతానికి ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల్లోనే ఏర్పాటు చేశామన్నారు. అవసరమున్నా లేకున్నా లైట్లు వేసి వదిలేయడం, ఫ్యాన్లు ఆన్ చేయడంతో విద్యుత్ దుబారా అవుతున్నదని, ఈ మీటర్ల వల్ల ఎంత వాడుతున్నారో ముందే తెలిసి జాగ్రత్త పడతారన్నారు. దీనివల్ల కాలుష్యం కూడా తగ్గుతుందన్నారు. ఒక్కో మీటర్‌కు అయిదేళ్లు గ్యారంటీ ఉంటుందని, ఈ కాలంలో ఎలాంటి సర్వీసైనా పంపిణీ సంస్థనే అందిస్తుందన్నారు. దశల వారీగా ప్రీపెయిడ్ మీటర్ల ఏర్పాటును ప్రైవేటుకు విస్తరిస్తామన్నారు. 24 గంటల విద్యుత్ సరఫరా వల్ల బిల్లు ఎక్కువగా రాదని, కరెంట్ ఎంత సమయం ఇచ్చినా అవసరం ఉన్నంత వరకే వాడుకుంటారని చెప్పారు. 24గంటలు విద్యుత్ సరఫరా వల్ల ముఖ్యమంత్రి కెసిఆర్‌కు వచ్చిన పేరు ప్రతిష్టలు, ప్రశంసలు చూసి ఓర్వలేని వారు దీనివల్లనే బిల్లు ఎక్కువ వస్తోందంటూ దుష్ప్రచారం చేస్తున్నారన్నారు.

హైదరాబాద్‌లో 40 బస్తీ దవాఖానాలు : మంత్రి లక్ష్మారెడ్డి



మన తెలంగాణ / హైదరాబాద్ : ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ సర్వీసులను ఏర్పాటు చేయడానికి జిహెచ్ఎంసి పరిధిలో ప్రత్యేకించి మురికివాడల్లో 40 బస్తీ దవాఖానలను ఏర్పాటు చేస్తున్నామని వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి లక్ష్మారెడ్డి తెలిపారు. ఆదివారం శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో బస్తీ దవాఖానాలపై సభ్యులు వివేకానంద్, సాయన్న, కృష్ణారావు తదితరులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. అన్ని పట్టణాల్లోని బస్తీలలో బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నామని, వీటిని దశలవారిగా ఏర్పాటు చేస్తామని తెలిపారు. మొదటి దశలో జిహెచ్ ఎంసి పరిధిలో 40 బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేయనున్నామని అందులో 15 ఈ వారంలో ప్రారంభమవుతాయన్నారు. వీటిలో ఒక డాక్టర్, ఒక స్టాఫ్ నర్స్, సపోర్ట్ స్టాఫ్ ఉంటారని వీటిలో ఒపి సేవలు అందించడంతో పాటు చెకప్‌లు, రక్త పరీక్షలు, మెడిసిన్స్ అందుబాటులో ఉంటాయన్నారు. అన్ని బస్తీల్లో అవసరమైన చోటల్లా ఏర్పాటు చేస్తామని తెలిపారు. షాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 50 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేసే విషయాన్ని పరిశీలిస్తామని, కంటోన్మెంట్ ఆసుపత్రిని తమ పరిధిలోకి తీసుకొని నిర్వహించే విషయంలో త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

బోదకాల వ్యాధిగ్రస్తులకు పెన్షన్లు

రాష్ట్రంలోని బోదకాల వ్యాధిగ్రస్తులకు పెన్షన్లు ఇస్తామని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి లక్ష్మారెడ్డి తెలిపారు. ఆదివారం శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు వేముల వీరేశం అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ రాష్ట్రంలో 60 వేల మంది బోదకాల వ్యాధిగ్రస్తులు ఉన్నారని అందులో 30 నుండి 40 వేల మంది మూడో గ్రేడ్‌లో ఉన్నారని ఇలాంటి వారిని గుర్తించి పెన్షన్ ఇవ్వనున్నామన్నారు. మూడో గ్రేడ్ వ్యాధిగ్రస్తులు పనిచేసే స్థితిలో ఉండరని తెలిపారు. కొద్ది పాటి జాగ్రత్తలు తీసుకుంటే ఈ వ్యాధిని అరికట్టవచ్చని, దోమలు పెరగకుండా శాసనసభ్యులు ప్రజల్లో అవగాహన కల్పించాలని కోరారు. శ్రీలంక దేశం మలేరియా ఫ్రీ దేశంగా ప్రకటించిందని దేశంలో తెలంగాణ రాష్ట్రం కూడా ఫైలేరియా ఫ్రీ రాష్ట్రంగా తయారు చేసేందుకు కృషిచేయాలన్నారు. ఇందుకు సభ్యులు సహకరించాలని సూచించారు. దోమల నిర్మూలను పరిశుభ్రత ఉండే విధంగా చర్యలు చేపట్టాలని ఇప్పటికే జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. దోమలు లేకుండా చేయడం వల్ల విషజ్వరాలను పూర్తిగా అరికట్టవచ్చన్నారు. బోధకాల వ్యాధితో బాధపడుతున్న వారు మల విసర్జన విషయంలో ఇబ్బంది పడుతున్నారని వారిని దృష్టిలో పెట్టుకొని గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించే మరుగుదొడ్లలో వెస్ట్రన్ స్టైల్ మరుగుదొడ్డి నిర్మించాలని అధికారులకు ఆదేశాలిచ్చామన్నారు.

రెండో విడత బస్సుయాత్ర కూడా తుస్సుమంటుంది : జీవన్ రెడ్డి



మన తెలంగాణ / హైదరాబాద్ : కాంగ్రెస్ పార్టీ బస్సు యాత్రను అంగడి యాత్రగా మార్చిందని టిఆర్ఎస్ ఎంఎల్‌ఎ జీవన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో ఆదివారం ఆయన మాట్లాడుతూ, మొదటి విడత బస్సు యాత్ర తరహాలోనే రెండో విడత బస్సుయాత్రకు కూడా తుస్సుమంటుందని, ప్రజల నుండి స్పందన రాదని అన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించి సమస్యలను పరిష్కరిస్తారని కాంగ్రెస్ ఎంఎల్‌ఏలను ప్రజలు ఎన్నుకుని అసెంబ్లీకి పంపిస్తే వారు దానిని సద్వినియోగం చేసుకోలేకపోయారని వ్యాఖ్యానించారు. శాసనసభలో ప్రతిపక్ష కాంగ్రెస్ ఎంఎల్‌ఏలు లేకపోవడంత గతంలో ఎన్నడూలేని విధంగా అసెంబ్లీ సమావేశాలు సజావుగా సాగుతున్నాయన్నారు. కాంగ్రెస్ నేతల దగ్గర సబ్జక్టు లేకపోవడంతో గవర్నర్ ప్రసంగానికి అడ్డుపడ్డారని,. రైతులకు మద్దతు ధర ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.

వేములవాడలో సీతారాముల కళ్యాణం





తెలంగాణలో అతిపెద్ద దేవాలయంగా వెలుగొందుతున్న సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి ఆలయంలో శ్రీ సీతారాముల వారి కళ్యాణం ఆదివారం కన్నుల పండవగా జరిగింది. ఆలయ ఇఒ దూస రాజేశ్వర్, నగరం పచాయతీ చైర్ పర్సన్ నామాల ఉమ, వైస్‌చైర్మన్ ప్రతాప రామకృష్ణలు సీతారాముల స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు.భక్తులకు మెరుగైన సేవలు అందజేశారు. అదేవిధంగా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు

మనతెలంగాణ/వేములవాడ

'పెద్దపల్లి' భూవివాదాన్ని పరిష్కరించండి

సిఎం కెసిఆర్ ఆదేశాలు

మన తెలంగాణ/హైదరాబాద్ : పెద్దపల్లి మండలం కాసులపల్లి, గోపయ్యపల్లి, పాలితం గ్రామాల్లో నెలకొన్న భూవివాదాన్ని వెంటనే పరిష్కరించాలని ముఖ్యమంత్రి కెసిఆర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. స్థానిక ఎంఎల్‌ఎ మనోహర్‌రెడ్డి ఈ అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకురావడంతో పై విధంగా స్పందించినట్లు ముఖ్యమంత్రి కార్యాలయం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపింది. ఈ గ్రామాలకు చెందిన 462 ఎకరాల భూమి విషయంలో నెలకొన్న వివాదాన్ని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆదివారం ప్రగతిభవన్‌లో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చి, ఈ భూమిలో ప్రస్తుతం గ్రామాలు ఏర్పడ్డాయని, రైతులు వ్యవసాయం చేసుకుంటున్నారని, రోడ్లు, పాఠశాలల వంటి నిర్మాణాలు కూడా జరిగాయని ముఖ్యమంత్రికి వివరించారు. 1950కి ముందు ఈ భూములన్నీ దేవాదాయశాఖ పరిధిలో ఉన్నట్లు రికార్డుల్లో నమోదయ్యాయని, గతేడాది నిర్వహించిన భూరికార్డుల ప్రక్షాళనలో ఈ విషయం స్పష్టమైందని పేర్కొనింది. దీని కారణంగానే అధికారులు ఈ భూములకు హక్కుదారులెవరో తేల్చలేకపోయారు. కాస్తులో ఆయా గ్రామాలకు చెందిన రైతులున్నారని, ఇండ్లు, స్కూళ్ళు, ఇతర నిర్మాణాలున్నాయని పేర్కొనింది. కానీ రికార్డుల్ల మాత్రం ఈ భూములు 'దేవుడి మాన్యం'గా నమోదైందని, ఈ కారణంగానే అధికారులు ఈ వివాదాన్ని పరిష్కరించలేకపోయినట్లు వివరించింది. 'పార్ట్ బి' కింద చేపట్టడం కోసం పెండింగ్‌లో పెట్టారు. దీంతో ఈ గ్రామాల రైతులకు యాజమాన్య హక్కులు రావడం లేదు. ఇదే విషయాన్ని ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి సిఎంకు వివరించారు. దశాబ్దాలుగా రైతులు ఈ భూముల్లో సాగు చేసుకుంటున్నారని, కాస్తులో కూడా వారి పేర్లే ఉన్నాయని, అందువల్ల వారికి యాజమాన్యహక్కులు కల్పించాలని సిఎంను కోరారు. సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి వెంటనే సమస్యను పరిష్కరించాలని, కాస్తులో ఉన్న రైతులకు హక్కులు కల్పించాలని ఆదేశించినట్లు సిఎంఒ ఆ ప్రకటనలో పేర్కొంది.



ప్రశాంతంగా శోభాయాత్ర

మన తెలంగాణ/ హైదరాబాద్ సిటీబ్యూరో

హైదరాబాద్ నగరంలో శ్రీరామనవమి సందర్భంగా భాగ్యనగర శ్రీరామనవమి ఉత్సవ సమితి నిర్వహించిన శ్రీరామ శోభయాత్ర ప్రశాంతంగా ముగిసింది. నగరంలోని సీతారాంబాగ్ నుండి కోఠిలోని హనుమాన్ దేవాలయం వరకు సాగిన యాత్రలో సుమారు 20 వేల మంది భక్తులు పాల్గొన్నారు. ఊరేగింపులో పలురకాల వేషధారణలు, కోలాటాలు, కాషాయ వస్త్రధారణతో అడుగడుగునా శ్రీరామనామం వినిపించింది. ఉత్సవ యాత్రలో హనుమాన్, భరతమాత, శివాజీ రథాలను ఏర్పాటుచేశారు. ఏడున్నర కిలోమీటర్ల మేర సాగిన శోభయాత్రలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. సున్నితమైన ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా, ముందస్తు చర్యలు తీసుకున్నారు. 20 వేలమంది పోలీసులు ఈ బందోబస్తులకు భద్రతలో నిమగ్నమయ్యారు. యాత్ర మార్గంలో ట్రాఫిక్ ఆంక్షలను విధించి, వాహనాలను ప్రత్యామ్నాయ మార్గాలకు మళ్ళించారు. నగర పోలీసు కమిషనర్ అంజనీకుమార్, జాయింట్ కమిషనర్ తరుణ్ జోషి, అదనపు కమిషనర్ డిఎస్ చౌహాన్‌లు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపట్టారు. భక్తులు రామనామాన్ని స్మరించగా, ఉత్సవ సమితి ప్రతినిధులు వేదికల ద్వారా స్వాగతం పలికారు.

కెసిఆర్ విజన్ ఉన్న నాయకుడు

రాబోయే ఎన్నికల్లో 'ఫ్రంట్'దే అధికారం

హైదరాబాద్‌లో ఛత్తీస్‌గడ్ మాజీ సిఎం అజిత్‌జోగి



మన తెలంగాణ / హైదరాబాద్ : రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో జాతీయ స్థాయిలో ప్రాంతీయ పార్టీలతో కూడిన 'ఫెడరల్ ఫ్రంట్' అధికారంలోకి వస్తుందని ఛత్తీస్‌గడ్ మాజీ ముఖ్యమంత్రి, జనతా కాంగ్రెస్ అధినేత అజిత్ జోగి వ్యాఖ్యానించారు. తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ విజన్ ఉన్న నాయకుడని, ప్రాంతీయ పార్టీలన్నింటినీ ఒక్క తాటి మీదకు తెచ్చి ఫ్రంట్‌ను ఏర్పాటు చేయాలన్న ఆయన ఆలోచన గొప్పదని వ్యాఖ్యానించారు. సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జాతీయ పోలీసు అకాడమీలో సోమవారం జరిగే పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొనడానికి హైదరాబాద్ వచ్చిన ఆయన ఓ ప్రైవేటు హోటల్‌లో మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ, దేశంలో మోడీ వ్యతిరేక పవనాలు బలంగా వీస్తున్నాయని, కాంగ్రెస్ ఇప్పటికే కుప్పకూలిందని, ఇలాంటి తరుణంలో ప్రాంతీయ పార్టీలన్నీ ఒక్కచోటికి చేరి ఫ్రంట్‌గా ఏర్పడితే బలమైన విజయావకాశాలు ఉంటాయని వ్యాఖ్యానించారు. ఫెడరల్ ఫ్రంట్ గురించి ఇప్పటికే కెసిఆర్‌తో తాను ఫోన్‌లో మాట్లాడి సంపూర్ణ మద్దతును తెలియజేశానని అన్నారు. రానున్న ఎన్నికల్లో చత్తీస్‌ఘడ్‌లో తమ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఎక్కడికక్కడ ప్రాంతీ య పార్టీలు బలపడుతున్నాయని వ్యాఖ్యానించారు. బిజెపి దక్షిణాదిపై కన్నేసిందని, ఈ రాష్ట్రాలను అణగదొక్కుతున్నదని, ప్ర శ్నించినవారిని కేసుల పేరుతో జైళ్ళకు పంపుతోందని, రాష్ట్రాల హక్కులను కాలరాస్తోందని, ఆధిపత్యం చెలాయించే వైఖరి అవలంబిస్తోందని.. ఇలాంటి పలు అభిప్రాయాలతో ప్రాంతీయ పార్టీల్లో బిజెపి పట్లా, కాంగ్రెస్ పట్లా తీవ్ర వ్యతిరేకత ఉందని అన్నారు. ప్రస్తుతం ఫ్రంట్ ఏర్పాటు ఇంకా ప్రాథమిక దశలోనే ఉన్నదని, కెసిఆర్‌కు గొప్ప విజన్, గట్టి నిబద్ధత ఉన్నప్పటికీ ఈ ఫ్రంట్‌కు ఎవరు నాయకత్వం వహిస్తారనేది ఇప్పుడే చెప్పలేమని అన్నారు. కాంగ్రె స్, బిజెపి కూటముల్లో ఉన్న పలు ప్రాంతీయ పా ర్టీలు సైతం బైటకు వచ్చి 'ఫ్రంట్'లో చేరే అవకాశాలు లేకపోలేదని, ఇప్పటికే ఎన్‌డిఏ కూటమి నుంచి తెలుగుదేశం బైటకు వచ్చిందని గుర్తుచేశారు. మమతా బెనర్జీతో ఇప్పటికే కెసిఆర్ భేటీ అయ్యారని, హేమంత్ సోరేన్ సైతం ఈ ఫ్రంట్‌లోకి వచ్చే అవకాశాలు లేకపోలేదని అన్నారు. గతంలో పలు ఫ్రంట్‌లు ఉనికిలోకి వచ్చి కనుమరుగైపోయిన అంశాన్ని పాత్రికేయులు ప్రస్తావించగా, 'అది వాస్తవ మే. దాన్ని నేను ఒప్పుకుంటాను. కానీ ప్రస్తుతం పరిస్థితులు కాస్త భిన్నంగా ఉన్నాయి. కచ్చితంగా ఈ ఫ్రంట్‌కు భవిష్యత్తు ఉందనే నమ్మకం కలుగుతోంది. వాజ్‌పాయి లాంటి బలమైన నాయకుడు అవసరం' అని వ్యాఖ్యానించారు. ఎక్కువ సీట్లు వ చ్చిన పార్టీల నాయకులే నాయకత్వం వహించాల్సి ఉంటుంది అని అభిప్రాయపడ్డారు. అయితే ఫ్రంట్ గూటికి వచ్చే అన్ని పా ర్టీలు కూలంకషంగా, లోతుగా చర్చించి సమిష్టిగా నాయకత్వం వహించే వ్యక్తిని ఎన్నుకుంటాయని అన్నారు. ప్రాంతీయ పార్టీలు స్థానికంగా గతంలోకంటే చాలా లోతుగా బలపడుతున్నాయని, భవిష్యత్తంతా ప్రాంతీయ పార్టీలదేనని అన్నారు. తమ రాష్ట్రంలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో తప్పకుండా తమ పార్టీ అధికారంలోకి వస్తుందని, ఆ తర్వాతనే సార్వత్రిక ఎన్నికలపై దృష్టి సారిస్తామని అన్నారు.



శాసనసభ నిబంధనల 'ఉర్దూ' పుస్తకావిష్కరణ

తెలంగాణ చరిత్రలోనే తొలిసారి ఉర్దూలోకి నిబంధనలు

మన తెలంగాణ/హైదరాబాద్: శాసనసభ వ్యవహారాలు, నిబంధనలు, నియమాలతో రూపొందించిన పుస్తకాన్ని స్పీకర్, మండలి ఛైర్మన్‌తో పాటు పలువురు మంత్రులు ఆదివారం ఆవిష్కరించారు. మన దేశంలో జమ్మూకశ్మీర్ తర్వాత ఉర్దూలో ఇలాంటి పుస్తకం రావడం తెలంగాణలోనే. ఉమ్మడి రాష్ట్రంలో సైతం ఇలాంటి ప్రయత్నం జరగలేదని, తెలంగాణ ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో రెండవ అధికార భాషగా ఉర్దూను గుర్తించడంతో పాటు ఇప్పుడు శాసనవ్యవహారాల నిబంధనావళిని ముద్రించినట్లు ఆవిష్కరణ సందర్భంగా శాసన వ్యవహారాల మంత్రి హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. శాసనసభ కమిటీ హాల్‌లో ఆదివారం శాసనసభ వ్యవహారాలకు సంబంధించిన ఐదు పుస్తకాలను స్పీకర్ సి.మధుసూదనాచారి, మండలి ఛైర్మన్ స్వామిగౌడ్, డిప్యూటీ ఛైర్మన్ విద్యాసాగర్ రావు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి టి.హరీశ్‌రావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఇంద్రకరణ్ రెడ్డి, జి.జగదీశ్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, జోగు రామన్న, శాసన మండలి చీఫ్ విప్ పాతూరి సుధాకర్ రెడ్డి, విప్ డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎంఎల్‌సి బి. వెంకటేశ్వర్లు, ఎంఎల్‌ఏ అహ్మద్ పాషా ఖాద్రి, షకీల్‌తో పాటు అసెంబ్లీ కార్యదర్శి వి. నర్సింహచార్యులు పాల్గొన్నారు. రూల్స్ బుక్, ప్రొసీజర్స్ ఉర్దూ మీడియం, శాసనమండలి, సభ్యులకు ఉపయోగపడే 'ప్రొఫైల్ లైబ్రరీ రీసెర్చ్, అనాల్సిస్', 'బుక్‌లెట్ ఆన్ లెజిస్లేటివ్ కమిటీస్', సభ్యుల మౌలిక సౌకర్యాలు, వసతులకు సంబంధించిన పుస్తకాలు ఉన్నాయి.

మే 5 నాటికి కాలేజీల జాబితా

మూసివేతకు స్వచ్ఛందగా దరఖాస్తు చేసుకుంటున్న ఇంజినీరింగ్ కళాశాలలు

పూర్తి కావచ్చిన జెఎన్‌టియు తనిఖీలు



మన తెలంగాణ/హైదరాబాద్ : ఇంజినీరింగ్ కళాశాలలకు మే 5 నాటికి అనుబంధ గుర్తింపు ఇచ్చేందుకు జెఎన్‌టియుహెచ్ చర్యలు చేపడుతోంది. మే నెలలో ఇంజనీరింగ్ ప్రవేశాలకు కౌన్సెలింగ్ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్న ఉన్నత విద్యామండలి, మే 7లోగా అనుబంధ గుర్తింపు పొందిన కళాశాలల జాబితాను అందజేయాలని యూనివర్సిటీలకు సూచించింది. దాంతో ఇంజినీరింగ్ కళాశాలల్లో తనిఖీలు నిర్వహించి, అఫిలియేషన్ల ప్రక్రియ పూర్తి చేసేందుకు ఆయా వర్శిటీలు చర్యలు చేపట్టాయి. ఎక్కువ కళాశాలలు కలిగి ఉన్న జెఎన్‌టియు మే 5 నాటికే కళాశాలల జాబితా అందజేయాలని నిర్ణయించుకుని, అందుకు అనుగుణంగా ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ నేతృత్వంలో తనిఖీలు చేపడుతోంది. ప్రస్తుతం ఆ తనిఖీలు పూర్తి కావచ్చాయి. ఎఐసిటిఇ నిబంధనల ప్రకారం జూన్ 30లోగా ప్రవేశాల ప్రక్రియ పూర్తయి, జూలై 1 నుంచి 201819 విద్యాసంవత్సానికి సంబంధించిన తరగతులు ప్రారంభం కావాలి. గతంలో మాదిరిగా కాకుండా ఈ సారి మేలో పరీక్షలు పూర్తి కాగానే వారం పది రోజుల్లో ఫలితాలు ప్రకటించి, వెంటనే కౌన్సెలింగ్ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వచ్చే విద్యాసంవత్సరం షెడ్యూల్ ప్రకారం తరగతులు ప్రారంభం అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో ఇంజినీరింగ్ కళాశాలలు నడపలేమంటూ మూసివేతకు 11 కళాశాలలు ఇప్పటికే స్వచ్ఛందంగా దరఖాస్తు చేసుకున్నాయి. మరో 8 కళాశాలలు అంత గా డిమాండ్ లేని 11 రకాల కోర్సుల రద్దుకు దరఖాస్తు చేసుకున్నాయి.అలాగే సుమారు 25 ఎంటెక్ కళాశాలల్లో పలు బ్రాంచీలు రద్దు చేసుకునేందుకు యాజమాన్యాలు ముందుకు వచ్చాయి. దాంతోపాటు ఫార్మసీ, ఎంబిఎ, ఎంసిఎ కళాశాలలు కూడా బ్రాంచీలను రద్దు చేసుకునేందుకు దరఖాస్తు చేసుకున్నాయి. దాంతో ఆ కళాశాలల్లో సీట్లు భారీగా తగ్గనున్నాయి. గతంలో ఎప్పుడు అనుమతులిస్తారో తెలియక కళాశాలలతోపాటు విద్యార్థులు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎంసెట్ పరీక్ష ముగిసి, ఫలితాలు వెలువడి, సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియ ప్రారంభమైన తర్వాత జెఎన్‌టియు అనుమతులు ఇచ్చిన కళాశాలల జాబితా విడుదల చేస్తుండేది. వెబ్ ఆప్షన్ల తేదీలు ప్రారంభమయ్యే సమయం లో కళాశాలల జాబితా అందుబాటులోకి వస్తుండటంతో వి ద్యార్థులు కూడా తీవ్ర అయోమయానికి గురయ్యేవారు. ఇంజినీరింగ్ కళాశాలల అనుమతి పొడిగింపుకు ఏటా అఖిల భారత విద్యామండలి (ఎఐసిటిఇ) దరఖాస్తులు ఆహ్వానిస్తూ షెడ్యూల్ విడుదల చేస్తుంది. దరఖాస్తుల స్వీకరణకు తుది గడువు, పరిశీలన తేదీలు, అనుమతులు ఎప్పు డు జారీ చేస్తారో తదితర విషయాలు షెడ్యూల్‌లో పొందుపరుస్తారు. దానివల్ల యాజమాన్యాలకు, విశ్వవిద్యాలయాల కు, సాంకేతిక విద్యాశాఖకు ఎఐసిటిఇ షెడ్యూల్‌పై స్పష్ట త ఉంటుంది. కానీ జెఎన్‌టియుహెచ్ మాత్రం ఇప్పటివర కు స్పష్టమైన షెడ్యూల్ ప్రకటించకపోవడంతో కళాశాలల కు ఎప్పుడు అనుబంధ గుర్తింపు ఇస్తారన్న విషయంపై ఏ టా అయోమయం నెలకొంటుంది. ఈ సమస్యను అధిగమించేందుకు ఈ ఏడాది సకాలంలో కళాశాలలకు అనుబంధ గుర్తింపు జారీ చేసేందుకు జెఎన్‌టియుహెచ్ కసరత్తు చేస్తోంది.

టీ, కాఫీ ధరలు చూసి షాకైన చిదంబరం

చెన్నై: విమానాశ్రయంలో టీ, కాఫీల ధరలు చూసి కేంద్ర మాజీ ఆర్థిక శాఖ మంత్రి పి.చిదంబరం ఆశ్చర్యపోయారు. ఈ విషయాన్ని ఆయన ట్విటర్ పంచుకున్నారు. ఆదివారం ఉదయం చిదంబరం చెన్నై ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్నారు. విమానానికి ఇంకా సమయం ఉండడంతో విఐపి క్యాబిన్‌లో విశ్రాంతి తీసుకుంటున్నారు. విమానం వచ్చేలోగా ఒక టీ తీసుకురావాలని తన గార్డుకు సూచించారు. అతను టీతో పాటు బిల్లు తెచ్చాక చూసి షాక్‌కు గురయ్యారు. ఎందుకంటే అందులో పాలతో చేసిన టీ కాకుండా టీ బ్యాగ్ ముంచిన టీ ఉంది. ఈ విషయాన్ని చిదంబరం ట్విటర్ ద్వారా వెల్లడించారు. 'చెన్నై ఎయిర్‌పోర్ట్‌లోని కాఫీ హోటల్‌లో టీ ఆర్డర్ చేశాను. చిన్న కప్పులో వేడి నీళ్లు పోసి ఓ టీ బ్యాగ్ వేసి ఇచ్చారు. దాని ధర రూ.135. ఆ తర్వాత కాఫీ ఎంత అని అడిగాను. రూ.180 అని చెప్పారు. ఇంత ధర ఉంటే ఎవరు కొంటారు అని అడిగాను. అతను చాలా మంది కొంటారు అని చెప్పడంతో షాకయ్యాను. వెంటనే ఆ టీ వద్దని చెప్పి వచ్చేశాను. నేను చేసింది తప్పా? కరెక్టా?' అని చిదంబరం పేర్కొన్నారు.

ఎవరు వజ్రం? ఎవరు బొగ్గు?




వేల కోట్లు కొల్లగొట్టి చేతులెత్తేసి
బ్యాంకింగ్ వ్యవస్థను నీరుగార్చి
శ్రీరంగనీతులు చెప్పే వజ్రాల వ్యాపారి
నీరవ్, పాపాల భైరవ!
నిన్ను చూడ కళ్ళు చాలవు. విన చెవులు చాలవు
లలిత్ మోదీ, విజయ్ మాల్యా, కొఠారీ
ఇలాంటి ఎందరో రాసేకొద్దీ దండకం పెరుగుతది
అందినకాడికి దండుకున్న పేర్లతో బ్యాంకుల నుంచి
వేలవేల కోట్లు అప్పులు చేసి విదేశాలకు జారుకుని
దర్జాగా జల్సాలు చేసుకుంటూ
వికటాట్టహాసాలు చేస్తున్న వికృత కీటకాలు
దోషమెంత వున్నా రోషం సుంతైనా లేని సన్నాసులు
ఈ పరాన్న జీవుల విలాసాల కోసమా
మనం పన్నులు కట్టేది?
ఇచ్చేటోడుంటే, సచ్చేటోడు లేచొస్తడంట

మన కష్టార్జితానికి భద్రతేది? భరోసా ఏది?
మోసం మీసం మెలేస్తున్నా తెలుసుకోలేని
అమాయకులా అధికారులు
ఏళ్ళతరబడి ఈ తమాషా దామాషా అట్లనే ఉన్నది
వాళ్ళు రారు, వీళ్ళు రప్పించలేరు
చిత్తశుద్ధి లేని ఈ నాయకులను చూసి
వెర్రివెంగళప్పలై నోళ్లు వెళ్ళబెట్టుతున్నది ప్రజలే కదా!
ఎవరు వజ్రమో, ఎవరు బొగ్గో తెలుసుకోవలసింది ప్రజలే
ఏనాటికీ దోపిడీకి అవకాశం లేని సుపరిపాలన
ఓటుతో సాధ్యమయ్యేనా?
ఎట్లనన్న గాని ఏమి చేసైన గాని
వజ్రం లాంటి దృఢ ప్రభుత్వ స్థాపన కోసం
ప్రజలు వజ్రసంకల్పులు కాక తప్పదు

ఆచార్య జి.చెన్నకేశవరెడ్డి

మన మూలాల ముచ్చట!



డా. పల్లేరు వీరస్వామి
9441602605

తెలుగు భాష, సంస్కృతి, సాహిత్యం, చరిత్ర వంటి విషయాల్లో తెలంగాణకు ఒక ప్రత్యేకత వుంది. తెలంగాణ పదాన్ని వాడకంగా పరికిస్తే చరిత్రకాధారాలను బట్టి మెదక్ జిల్లా తెల్లపూర్‌లో బయల్పడిన క్రీ.శ. 1417 నాటి శాసనంలో 'తెలుంగణ' అనే పదం ప్రయోగింపబడింది. ఇది తెలంగాణ పదాన్ని సూచించే మొదటి శాసన నిదర్శనం. అనంతరం క్రీ.శ. 1577లో ప్రతాపరుద్ర గజపతి వెలిచర్ల శాసనంలో 'తెలంగాణా' వాడబడింది. కాకతీయులు, ముస్లిం రాజుల పాలనా వ్యవహారాల్లో తెలంగాణ పదం విస్తృతంగా ఉపయోగించారు కూడా.

ఆంధ్ర వలసవాదులు తెలంగాణకు రావడం మొదలైన తర్వాత ఇక్కడి భాషా సంస్కృతులపై అవహేళనలు చేశారు. తెలంగాణ వారికి భాషా జ్ఞానం లేదన్నారు. ఇది తౌరక్యాంధ్రం అన్నారు. తెలంగాణలో తెలుగుతనమే లేదని, తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవాన్ని మొదట దెబ్బ తీశారు. ఒక ప్రణాళిక ప్రకారంగా భాషపై దురాక్రమణ చేస్తే, ఇక ఈ ప్రాంతాన్ని ఆధీనం చేసుకోవచ్చనే దురుద్దేశం అందులో ఉంది. అట్లా వలసాధిపత్యం వల్ల, అణచివేతల వల్ల 1956 నుండి చాపకింది నీరులా తెలంగాణ సాహిత్య, సాంస్కృతిక, మేధో సంపత్తిని నిర్వీర్యం చేశారు. ఈ కుట్రలను గత రెండు దశాబ్దాలుగా ప్రత్యేకంగా గుర్తించడం జరిగింది. తెలంగాణ మేధావుల్లో జాగృతి మొదలయ్యింది. తమను తాము గుర్తించుకోవడం, గౌరవింప చేసుకోవడం, గుండెలకు హత్తుకోవడం మొదలయింది. ''మరుగునపడిన తెలుగు జాతి చరిత్రకు తెలంగాణ నేల బంగారు గని వంటిది'' అన్నారు కొమర్రాజు లక్ష్మణరావు. తెలంగాణలోని మేధావులు పూర్వం నుండీ సహజంగా తమ అధ్యయనాల్ని, ఆచరణలూ, బోధనలూ, ఎలాంటి ఆర్భాటాలు, ప్రచారాలు, పటాటోపాలు లేకుండా సాగించారు. అటువంటివారి కృషిని వారి రచనలను తవ్వి తీయవలసిన అవసరం మొదలయింది. ఆ దీపధారులను వెతుకులాడుకోవడం, వారిని తిరిగి ప్రపంచానికి తెలియజేయడం, వారి రచనల్ని కృషిని తిరిగి పునర్మించుకోవడం అనివార్యమైందిప్పుడు. సాహితీ సాంస్కృతిక, చారిత్రక అంశాలను తవ్వి తీయవలసిన పని ప్రారంభమయింది. 29వ రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడిం తర్వాత గత డిసెంబరులో జరిగిన ప్రపంచ తెలుగు మహాసభలు ఆ పునర్వికాస పనులను మరింత వేగవంతం చేశాయి. ఇదంతా ప్రభుత్వ పక్షాన, ఔత్సాహిక పుస్తక ప్రచురణల పక్షాన జరిగాయి.

2009లో 'తెలంగాణ ప్రచురణలు హైదరాబాద్' వారి పక్షాన నలుగురు సాహితీ ప్రసిద్ధులు బి.నర్సింగరావు, సుంకిరెడ్డి నారాయణ రెడ్డి, సంగిశెట్టి శ్రీనివాస్, కాసుల ప్రతాప రెడ్డి ఉత్సాహంగా, ఉద్వేగంగా ఒక సోయితో చైతన్యం తో వెనుకటి తెలంగాణ అన్వేషణను సాహిత్య పరంగా మొదలుపెట్టారు. సా హితీ రంగంలోనే అనేక ప్రక్రియలు తెలంగాణలో ఉద్భవించాయనే సత్యాన్ని వెలికి తీసి చూపించారు. అణగారిన కళలూ, సంస్కృతినీ ఆవిష్కరింప పూనుకున్నారు. అట్లా మనల్ని మనం బతికించు కోవాలనీ, చరిత్రను పునర్నిర్మించుకోవాలనీ సంసిద్ధులయ్యారు. ఇప్పుడు బ్రతికి ఉన్న వాళ్లతో పాటు, గతించిన చరిత్ర పొరల్లో అజ్ఞాతంలో మ్రగ్గిపోతున్న వారినీ వెతుకులాడుకొని పునః ప్రతిష్ట గావించుతున్నారు.

నిజంగా ఇదొక యజ్ఞం. అస్తిత్వాన్ని నెలకొల్పడం, వాళ్ల వారసత్వాన్ని సొంతం చేసుకోవడం అంటే ఇది మరో సాహిత్య సంగ్రామం. ఈ ప్రయత్నం తెలంగాణ చరిత్రను సమగ్రం చేయడంతోపాటు, తెలుగు సాహిత్య చరిత్రను పరిపుష్టం చేయడానికి, అసమగ్రతలను సవరించడానికి చేస్తున్న ప్రయత్నంగా భావించాలి. అప్పుడే 'ముంగిలి' తెలంగాణ ప్రాచీన సాహిత్య చరిత్రను తెలియజేసే మొదటి గ్రంథాన్ని సుంకిరెడ్డి నారాయణ రెడ్డి సంపాదకత్వంలో విడుదల చేశారు. క్రమక్రమంగా పురోగమిస్తూ 2015 వరకు ఆరు పుస్తకాల్ని వెలికి తీసి ముద్రించారు. సురవరం ప్రతాపరెడ్డి ''తెలంగాణ వ్యాసాలు' ''పొట్లపల్లి రామారావు కథలు'' ''తెలంగా ణ చరిత్ర''లతోపాటు కాసుల ప్రతాపరెడ్డి ''తెలంగాణ సాహిత్యోద్యమాలు' కె.శ్రీనివాస్ ''తెలంగాణ సాహిత్యవికాసం'' వంటి పుస్తకాల్ని వెలువరించారు.

గత డిసెంబర్ 2017లో నిర్వహింపబడిన ప్రపంచ తెలుగు మహాసభల సందర్భం వారి కార్యశీలతను తట్టి లేపింది. ఏకంగా ప్రాశస్త్యం గల 28 గ్రంథాల్ని అచ్చు వేయించారు. ఇవన్నీ పునర్ముద్రణలే. గతంలో చారిత్రకావసరాలుగా ప్రచురితాలైన గ్రంథాలు కూడా ఇందులో ఉన్నాయి. తెలంగాణ తల్లికి గర్వకారణమై, అనంతర కాలాల్లో విస్మృతాలైన గ్రంథాలు కొన్ని ఉన్నాయి. విహంగ వీక్షణంగా వాటి తీరు తెన్నులు.

'ఆదిరాజు వీరభద్ర రావు జీవిత చరిత్ర' ఆంధ్రదేశపు చారిత్రక పరిశోధన చేయడంతో, విద్యా సంస్థలు, గ్రంథాలయాల నిర్వహణలు, సారస్వత సంస్థల స్థాపనలు గావించాడు. ఈయన తెలుగు జాతి గర్వించదగిన తెలంగాణ బిడ్డ, ఆయన జీవిత చరిత్రను వేశారు. క్రీ.శ. 1940 కాలంలో సురవరం ప్రతాపరెడ్డి రాసిన 'ఖగోళ విజ్ఞానం' రెడ్డి గారు ఆధునిక జ్ఞానాన్ని అందించే పుస్తకాలు తెలంగాణలో లేని రోజుల్లో ఈ అద్భుతమైన పుస్తకాన్ని రాశారు. ఇప్పటి వాళ్లకు ఇది మామూలుగా తోచిన ఆకాలం నాటి నుండి చూస్తే ఈ పుస్తక ప్రాశస్త్యం అర్థమవుతుంది. తెలంగాణలోనూ వైజ్ఞానిక సంపదకు కొదువలేదని చెప్పగలిగే పుస్తకమిది.

1936 నుండి 1950 వరకు వచ్చిన తెలంగాణ కవిత్వాన్ని పట్టి చూపే కవితా సంపుటులు తొలి సంజ, తొలి కారు, ప్రత్యూష, అంజలిలు. వీటిలో ఆకాలం నాటి ప్రముఖ కవుల రచనలు పొందుపరచనైనాయి. భావ, అభ్యుదయ, తెలంగాణ, ఆంధ్ర, జాతీయోద్యమ కవితలు నిండి ఉన్నత విలువలున్న గ్రంథాలివి. తెలంగాణలో విస్మృతులైన చరితార్థుల కవులను, వారి సాహితీ సేవలను, స్థల కాలాదులను వెలికి తీసి చూపే గ్రంథం ''చరిత్ర కెక్కని చరితార్థులు'. ఎంతో శ్రమకోర్చి బిరుదురాజు రామరాజుగారు పరిశోధించి రాశారు. దీనివల్ల తెలంగాణలోని సాహితీ తెలంగాణలోని సాహితీ రత్నాలెందరో బయటపడ్డారు.

తెలంగాణలో తొట్టతొలిసారిగా దళిత బహుజన కవిత్వం చాటిచెప్పిన గ్రంథం 'బహువచనం'. ఇందులో తెలంగాణ బహుజన రచయితలు తమ భాషను, అనుభవాలను, కులాలను, వారి జీవద్భాషను, ఆచార సంప్రదాయాలను చొప్పించి రాశారు. దేశ స్వాతంత్ర్యం కోసం హిందువులతోపాటు మహ్మదీయ సోదరులు కూడా ఎన్నో త్యాగాలు చేశారని తెలిపే గ్రంథం 'స్వాతంత్ర్య సమరంలో ముస్లిం యోధులు' దీన్ని ప్రముఖ రచయిత హీరాలాల్ మోరియా రాశారు. దేశాన్ని కాషాయీకరణలో కొనసాగిస్తామంటున్న నేటి సమాజంలోని కొందరికి ఈ పుస్తకం తప్పక జవాబుగా నిలుస్తుంది. మత సామరస్యతను కాపాడుటలో తోడ్పడుతుంది.

1933 నాటికే తెలంగాణలో ఒక మహిళా రచయిత్రి ప్రణయ కవిత్వం 'కావ్యావళి' పేరిట రాసింది. ఖమ్మం జిల్లాకు చెందిన ఇందుమతి రాసిన ఈ కవితా సంపుటి వల్ల తెలంగాణలో మహిళా కవయిత్రులకు కొదవలేదని తెలుస్తుంది. వరంగల్‌కు చెందిన పాములపర్తి సదాశివరావు పత్రిక రచయిత, ఆలోచనాపరుడు, సిద్ధాంత కర్త, తత్త్వవేత్త, కళాసాహిత్య విమర్శకుడు, బహుభాషా కోవిదుడు, సంగీతజ్ఞుడు, రాజకీయ సామాజిక కార్యకర్త ఆయన రాసిన 'భారతీయ సాహిత్య పరిణామ పరిశీలన' తొలి మార్క్సిస్టు విమర్శనా గ్రంథం. తెలంగాణలో ప్రసిద్ధులయిన మార్క్సిస్టు విమర్శకులున్నారని చెప్పడానికి ఈ గ్రంథం నిదర్శనం.

1930లో చెన్నూరు శోభనాద్రిచే విరచితమైన శృంగార ప్రబంధ కావ్యం 'శృంగార సుధా సముద్ర పూర్ణ చంద్రోదయం 'ఇది సిక్కున్నొక్క కావ్యాల్లో తెలంగాణకూ భాగముందని చెప్పే కావ్యం. 'బొమ్మ హేమాదేవి కథలు', మాదిరెడ్డి సులోచన 'సుషుప్తి' నవల ప్రచురణల తెలంగాణలో తొలి తరం నుండే మహిళ కథా నవలా రచయిత్రులు రాణించారని తెలుస్తుంది. 'జాతీయ గేయములు' రాసిన మంత్రి ప్రగడ వెంకటేశ్వర రావు విస్మృత రచయిత. 1939లో ప్రథమ ముద్రణ గావించిన పుస్తకాన్ని మలి ముద్రణ గావించారు. శతాధిక గ్రంథ కర్త లోకమహరి రాసిన సాంఘిక నవల 'సంఘము'. ఇందులో తెలంగాణ జీవద్భాష, పద్మశాలీల జీవన విధానాలు తొణికిసలాడాయి. నూతన కవి సూరన రాసిన 'ధనాభిరామం' తెలుగు సాహితీ చరిత్రలోనే తొలి కల్పిత కావ్యం.

వివిధ నిష్ణాతులచే సంకలింపబడిన 'సుజాత' తెలంగాణ ప్రత్యేక సంచికలో తెలంగాణ చరిత్ర, భౌగోళిక స్వరూపం, సాహిత్యం, రాజకీయోద్యమాలు, ప్రకృతి సంపద, పరిశ్రమలు, నుడికారం, శిల్పం, పత్రికలు, చిత్రకళ వంటివి పొందుపరుచనైనాయి. 'మహైక' తెలుగులో తొలి వచనా కవితా కావ్యం. కవి పేరు కవిరాజ మూర్తి. పేదల జీవితాల్ని , అన్నార్తుల ఆక్రందనల్ని ఇందులో విప్పి చెప్పిందు. ఊటుకూరు రంగారావు 'శరధార', 'శ్రీ వాసుదేవరావు కథలు' , దైదవేములపల్లి దేవేందర్ రాసిన 'భాగ్య నగర వైభవం', భల్లా పేరయ రాసిన అధిక్షేపాత్మక 'భద్రగిరి శతకం', గంగుల శాయిరెడ్డి రాసిన 'కాపుబిడ్డ మావూరు' కావ్యం, శేషాద్రి రమణ కవులు విరచించిన 'నైజాం రాష్ట్ర ప్రశంస', గవ్వా మురహరి రెడ్డి 'గుంటక పురాణం' ఆధునిక అధిక్షేప పద్యాలు ఇలా వేటికవే ప్రసిద్ధ గ్రంథాలు.

తెలంగాణ గత సాహితీ వైభవాలు మరే ప్రాంతం కన్నా తక్కువ కావని ఇవన్నీ చాటిచెప్పేవే. 'తెలంగాణ నవలా చరిత్ర – 1956' అనే పరిశోధనా గ్రంథాన్ని సంగిశెట్టి శ్రీనివాస్ రాశారు. ఇందులో తెలుగు నవలా వికాస ఆవిర్భావంపై వివిధ కోణాల్లో చర్చిస్తూ, తెలుగు సాహిత్యంలోనే మొట్టమొదటి నవల 'కంబు కంధర చరిత్ర' గా నిర్ధారించారు. దీని రచయిత నల్లగొండ జిల్లా హుజూర్ నగర్ (బేతవోలు) కు చెందిన తడకమళ్ల వెంకట కృష్ణారావుగా తేల్చి చూపారు. ఈ పరిశోధనా గ్రంథంలో 1910 నుండి వచ్చిన తెలుగు నవలల్ని ఆసాంతంగా వింగడించి చూపారు. తెలుగు నవల ఆవిర్భావం తెలంగాణలోనే జరిగిందని ఢంకా భజాయించి చెప్పారు.

1971–80 వరకు వచ్చిన తొలి 'దశాబ్ది కవితా సంకలనం' ఈ తరం యుద్ధ కవిత. ఉస్మానియా విశ్వ విద్యాలయ క్యాంపస్‌లో ఆనాటి వామ పక్ష ఆలోచనలు కలిగిన విద్యార్థులు 'రైటర్స్ సర్కిల్' ను ఏర్పాటు చేసుకొని చైతన్యవంతంగా సాగుతూ ఉద్యమాలు కొనసాగిస్తున్న కాలం. దాదాపు ఇప్పటి ప్రసిద్ధ కవులందరూ ఆనాటి రైటర్స్ సర్కిల్ నుండి వచ్చినవారే. నాయకత్వ స్థానంలో ఉన్న సుంకిరెడ్డి నారాయణ రెడ్డి ఆ దశాబ్ది (1971–80) లో వచ్చిన ఉత్తమ కవితల్ని మిత్రుల సహకారంతో కష్టపడి సమకూర్చి 1982లో ప్రచురించిన కవితా సంకలనం ఇది. ఇందులోని కవులందరిదీ ఒకే లక్ష్యం. కానీ వీరి కవిత్వంలో వస్తు వైవిధ్యముంది. బలమైన ఆధునిక వ్యక్తీకరణతో పాటు దృష్టి నైశిత్యం, వస్తు విస్తృతి వుంది.

కిషన్ రాసిన 'విప్లవం పిలుస్తుందిరా!' అనే కవితతో ప్రారంభమై నిజం రాసిన 'కళ్లు' వరకు 32 కవితలున్నాయి. కిషన్ 'విప్లవమంటే / రాచపుండును కత్తులతో కోసి తీసేయడం' గా విశ్లేషిస్తే, అప్పాజీ 'ఇప్పుడు వీస్తున్న గాలి / పాలికావు నుదిటి చెమటను ఆరుస్తుంది' అని హామీ ఇచ్చాడు. శివసాగర్ 'వేడీ, వెలుతురూ ప్రజలకు పంచడం' సూర్యోదయంగా నొక్కి చెప్పాడు. ఉరి తీయబడ్డ విప్లవ వీరులిద్దరిని 'వాళ్లిద్దరిలో ఒకడు భూమి, రెండవ వాడు ఆకాశం' గా వింగడించాడు శ్రీశ్రీ. తనదైన ప్రత్యేక ముద్రతో అప్పటి నుండి ఇప్పటికీ రాస్తున్న నిజం 'కళ్లు' అనే కవితను రాశారు. 'కళ్లను పీకేస్తున్న ఈ వ్యవస్థకు పిచ్చి ముదిరింది/ చూపును దోచేస్తున్న ఈ సమాజం సమాధికి చేరువవుతోంది' అని ఆవేదనతో చెప్పాడు నిజం కవి. కె శివారెడ్డి, నగ్నముని, నందిని సిధారెడ్డి, టంకశాల అశోక్, వరవరరావు, సుంకిరెడ్డి నారాయణ రెడ్డి, అజంతా వంటి చేయి తిరిగిన రచయితల కవితల్ని జాగ్రత్తగా ఏరి సమకూర్చిన కవితా సంకలనం ఇది. నాటిచారిత్రక సందర్భాన్ని ఎత్తి చూపే గ్రంథమిది. కవిత్వం ఎందుకోసం, ఎవరి కోసం రాయాలో లక్ష్య నిర్దేశం చేసి గమ్యం చూపిన పుస్తకమిది.

తెలంగాణ ప్రచురణలు హైదరాబాదు వారిచే పునర్ముద్రణలు కాబడుతున్న ఈ అపురూప గ్రంథాలన్నీ వేటికవే చెప్పుకోదగ్గవి. తెలంగాణ ప్రాంతేతరులచే కావాలనే అణచబడిన, విస్మృతి గావించబడిన సంస్కృతీ సాహితీ చరిత్రలకు సవాలుగా నిలిచిన రచనలివి. ఇప్పటికీ కొంతవరకే పరిమితమైన ఇలాంటి రచనలు ఇంకా విస్తృతంగా వెలువడాలని ఆశిద్దాం. ఇందుకు 'తెలంగాణ ప్రచురణలు' సంస్థను అన్ని విధాలుగా ఆదరించవలసిన ఆవశ్యకత అటు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మీదా, ఇటు ప్రజల మీదా ఉంది.

ఊదారంగు పక్షి

అతను యుగయుగాలుగా నడచి వస్తూనే ఉన్నాడు
గాలి గురించీ ఆలోచిస్తూ, నీరు గురించి
ఆలోచిస్తూ వస్తున్నపుడు
ఆ సముద్రం ఒడ్డున ఇసుకలో అనాదికాలంనాటి
ఒక శంఖం దొరికింది
దాన్ని అప్పుడే తపస్సునుండి లేచి వస్తూ
విషాన్ని మింగిన పూర్ణపురుషుడెవరో మహోగ్రతతో
పూరించాలేమో అనిపించింది
అప్పుడు సృష్టి దద్దరిల్లిపోతుందా
ఎక్కడో రాజగోపురం శిఖరపు గూళ్ళలోని పావురాలు
టపటపా రెక్కలను కొట్టుకుంటూ
అదృశ్యమైపోతాయా పాటలు పాటలుగా
అంతా కర్పూర హారతి వాసన ,
కనురెప్పల వెనుక దగ్ధారణ్యాల పొగ మసక
రక్తంతోనో , క్షీరంతోనో , శుద్ధజలంతోనో
అభిషిక్తమౌతున్న ఆత్మలింగం
ఒట్టి వర్చస్సును మాత్రమే ప్రసరిస్తూ
శక్తి ఎప్పుడూ ' అదృశ్యమే ' అని ప్రవచిస్తూంటుంది
చుట్టూ హిమ శిఖర పరంపరలో
సకలమూ మంచుగా ఘనీభవిస్తూంటే
ఒక 'మానససరోవరం' మాత్రం
నిర్మలనీలిజలంగా విరాజిల్లడమేమిటని అర్థంకాని ప్రశ్న
అకస్మాత్తుగా శబ్దసమర ధ్వనులతో
సారంగీ .. మృదంగం .. వయొలిన్ ..
జుగల్ బందీ సాగుతూండగా
మనుషులు ఒట్టి నిమిత్తమాత్రులే కదా గాలిలా
ఎక్కడ బందీ ఔతుంది .. అజేయ అది
ఎక్కడో ఒక తాళం చెవి దొరుకుతుంది
ఇక తాళంకోసం వెదుకులాట దొరకదది ..
ఎదుట గాజుపలకపై అశ్రువెవరిదో
జారుతూంటుంది మెల్లగా చుట్టూ వీక్షిస్తూ
చంద్రోదయ సూర్యోదయాలకోసం పరితపన
కాని ఎక్కడా ఎవరి అలికిడీ ఉండదు
సాగుతున్న నిరంతర ప్రయాణంలో
ఏమి కావాలో .. ఏమి వద్దో తెలియదు
....
ఎవడో దారి కనిపెడ్తే .. మనం దానిపై నడుస్తూ
ఎవడో నాల్గు గింజలు పండిస్తే మనం తింటూ
ఎవడో ఒక సెల్ ఫోన్ ను కనిపెడ్తే
జీవితమంతా దాన్లోనే మరణిస్తూ .. మనం
థూ .. నీయవ్వ .. పరాన్నభుక్కులం..
పారసైట్స్ కాళ్ళ కింద మట్టో
మట్టి మీద కాళ్ళో .. తేల్చుకోలేక పోతున్నపుడు
జనవరి నెల దీర్ఘరాత్రుల ఉషోదయాన
నిశ్శబ్దంగా రెక్కలు విప్పి దేవదారు చెట్టు గుబురుల్లోనుండి
చటుక్కున బయటికొచ్చి ఆకాశంలోకి
ఎగిరిపోతూంటుంది ఆ ఊదారంగు పక్షి
లోపల హృదయమంతా ఒక చిక్కుపడ్డ దారపు ఉండ

రామా చంద్రమౌళి, 9390109993

తెలంగాణ లిటరరీ ఫెస్ట్ – 2018

తెలుగు విశ్వ విద్యాలయం హైదరాబాద్‌లో ఏప్రిల్ 28,29,30 తేదీల్లో తెలంగాణ లిటరరీ ఫెస్ట్ – 2018 సదస్సు జరుగుతుంది. తెలంగాణ సాహితీ ఆధ్వర్యంలో జరిగే ఈ సదస్సులో పరిశోధనా వ్యాసాల్ని ఆహ్వానిస్తున్నారు. అంశాలు – తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట కాలంలో వచ్చిన సాహిత్యం, ప్రపంచీకరణ కవిత్వంలో తెలంగాణ ప్రాదేశికత, తెలంగాణ ఉద్యమ కవిత్వం– తొలి మలి దశలు, సామాజిక మాధ్యమాలు – కవిత్వ ప్రమాణాలు, తెలంగాణ కవిత్వం, తెలంగాణ భాషాను శీలన. వ్యాసాలు ఐదు పేజీల నిడివితో అనుఫాంట్ 7.0 వెర్షన్‌లో ఓపెన్, పిడిఎఫ్ ఫైల్స్‌తో ఏప్రిల్ 10 లోపు అందేటట్లు పంపించాలి. ప్రతి వ్యాసానికి రూ. 300/– రుసుముగా mk.ananthoju @gmail.com State bank of India, a/c no: 20137804969, ifs code : sbi 000916 ద్వారా చెల్లించాలి. వ్యాసంతోపాటు రుసుము చెల్లించిన రశీదును జతపరచాలి.

కవితా సంపుటులకు ఆహ్వానం

2016–17 సం॥లో అచ్చయిన కవితా సంపుటాలను పల్లా నర్సింహులు స్మారక కవితా పురస్కారం కోసం ఆహ్వానిస్తున్నారు. ఎంపికైన వాటికి పురస్కారముంటుందని నిర్వాహకులు యువ సాహితి, ప్రొద్దుటూరు వారు ప్రకటిస్తున్నారు. కవితా సంపుటులు చేరవలసిన చివరి తేదీ ఏప్రిల్ 6; పూర్తి వివరాలకు 9985193868 సెల్‌లో సంప్రదించవచ్చును.

పుస్తకావిష్కరణలు

ఈ నెల 30న సా.గం॥ 5.30 లకు శ్రీకళా దీక్షితులు కళావేదిక (త్యాగరాయ గానసభ) హైదరాబాద్‌లో వి.గీతా నాగరాణి పరిశోధన గ్రంథం 'ఆధునిక తెలుగు సాహిత్యంలో ముస్లిం జీవన చిత్రణ' మరియు సలీం నవల 'అనూహ్య పెళ్లి' అనే రెండు పుస్తకాల ఆవిష్కరణలుంటాయి. నవ్య వారపత్రిక సంపాదకులు జగన్నాథ శర్మ అధ్యక్షత వహించే ఈ సభలో ఎస్‌వి సత్యనారాయణ, నిడమర్తి నిర్మలా దేవి, వాడ్రేవు చిన వీరభద్రుడు, యాకూబ్, కళా జనార్దన్ మూర్తి పాల్గొంటారని శ్రీమానస ఆర్ట్స్ థియేటర్స్ పక్షాన రఘుశ్రీ తెలిపారు.

ర్యాలి ప్రసాద్‌కి మల్లెతీగ పురస్కారం


మల్లెతీగ పురస్కారం – 2017 ప్రధాన పురస్కారం కాకినాడకు చెందిన కవి ర్యాలిప్రసాద్ రాసిన 'డెత్ సర్టిఫికెట్ కవితకు లభించింది. ఈ పురస్కారానికి రూ. 5000/ – నగదుతో కవికి సత్కారం ఉంటుంది. మరో ఐదు మల్లెతీగ ఆత్మీయ పురస్కారాలు (రూ. 1000/– ల నగదుతో సత్కారం) డా॥ సుధేరా, విశాఖపట్నం (కవిత – తాళం చెవిని పోగొట్టుకున్నాను), కె. కిషోర్ కుమార్ – శిఖా ఆకాష్, నూజివీడు (కవిత – నదిని మీటుకుంటూ), చిత్తలూరి సత్యనారాయణ, భువనగిరి (కవిత – నాకోసారి జరమొస్తే బాగుణ్ణు)లకు లభించాయి. మరో నాలుగు ప్రత్యేక పురస్కారాలు (రూ. 500/–ల నగదుతో సత్కారం) జూన్ 17న విజయవాడలో జరిగే బహుమతి ప్రదానోత్సవ సభలో పురస్కార గ్రహీతలకు నగదు బహుమతితో సత్కారం ఉంటుంది.

గిడుగు ముందడుగు తెలుగుకు కొత్త వెలుగు

అమ్మ ఒడిలో బిడ్డ మొదట పలికే పదం అమ్మ. ఆ మాటతోపాటు ఎన్నో పదాలను నేర్చుకుని తియ్యగా పలికే భాష తెలుగు. అమ్మభాష అంటే మన తెలుగు భాష. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఎన్ని భాషలు నేర్చుకున్నా మన అమ్మ భాషను ఎవరూ మరిచిపోలేరు. క్రీస్తు పూర్వం అయిదో శతాబ్ది నాటికే తెలుగు వాడుకలో ఉండేదని పురాతన శాసనాలు రుజువు చేస్తున్నాయి.

ఛందస్సు, వ్యాకరణం సాహిత్యంతో దాదాపు కొన్ని శతాబ్దాలుగా గ్రాంధికంగా సాగిన భాష ఇతిహాసాలు, ప్రబంధాల రచనలతో ఎన్నో మలుపులు సొంపులు చేకూర్చుకుంది. అయితే పండితులపరంగా గ్రాంధిక పదాలే ఎక్కువగా చోటు చేసుకోవడంతో నిరక్షరాస్యులకు సామాన్యులకు ఆ పదాల అర్థాలు ఒకంతట తెలిసేవికావు. ప్రజలు నిజజీవితంలో మాట్లాడే వ్యావహారిక భాషకు, కవితా సాహిత్యంలో వినిపించే భాషకు పొంతన ఉండేదికాదు. అటువంటి గ్రాంధిక దిగ్బంధం నుంచి విముక్తి కలిగించడానికి వ్యావ హారిక భాషా ఉద్యమం సాగించిన వారిలో మొదటి అడుగువేసింది గిడుగురామమూర్తి పంతులే. గిడుగు కృషివల్లనే తెలుగు సాహిత్యంలో వాడుక భాషకు ప్రాధా న్యం పెరిగింది. ప్రాచీన కావ్యాల ప్రభావం నుంచి బయటపడి తెలుగు కవిత్వం ఆధునిక సొబగులతో ముందుకు పోడానికి వ్యావహా రిక భాషే కొత్త ఊపిరిని అందించింది. ఆ మహనీయుడు గిడుగు రామమూర్తి సాగించిన ఉద్యమం తెలుగు సాహిత్యంలో అభ్యుదయాన్ని నవీనయుగాన్ని సృష్టించింది.

అందుకే గిడుగు జయంతి అయిన ఆగస్టు 29న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలుగుభాషా దినోత్సవాన్ని జరుపుకొంటోంది. కోస్తాంధ్రలోని శ్రీకాకుళం జిల్లా పర్వతాల పేటలో 1863 ఆగస్టు29న వీర్రాజు,వెంకమ్మ దంపతులకు గిడుగు రామమూర్తి జన్మించారు. గిడుగురామమూర్తి పంతులూ, గురజాడ అప్పారావు వీరిద్దరూ చిన్ననాటినుంచి సహధ్యాయులే. ప్రాచీన తెలుగు కావ్యాలను బాగా అధ్యయనం చేసిన గిడుగు గ్రాంధిక భాషాద్వేషి కాదు. ఏరచనయినా,ఏ కావ్యమయినా పండితులకే పరి మితం కాకుండా ప్రజల వాడుకలో ఉంటేనే భాషాపరంగా అందరికీ సులువుగా అర్థం అవుతుందని, ఎక్కువ మందికి ఆ రచనల సమా చారం అందుతుందని గిడుగు పూర్తిగా నమ్మేవారు. దీని వెనుక సామాజిక దృక్పథం ఉండేది.అయిన ఉద్యోగ రీత్యా సవరలు ఎక్కు వగా నివసించే పర్లాకిమిడిలో ఉండేవారు. అందుకే సవరల గురించి ముమ్మరంగా పరిశోధనలు సాగించారు. సవర భాషకు లిపిని రూ పొందించింది గిడుగురామమూర్తే. వాడుక భాషా ఉద్యమానికి అంకితమైన గిడుగు గ్రాంధిక వాదులైన జయంతి రామయ్య పంతులు, కాశీభట్ట బ్రహ్మయ్య శాస్త్రి,వేదం వెంకట రాయి శాస్త్రి, శ్రీపాద కృష్ణ మూర్తి శాస్త్రి వంటి కవిపండిత ప్రకాండులతో వాదానికి తరచుగా దిగవలసి వచ్చేది. గిడుగు ఆశయాలకు గురజాడ సంస్కరణ భావా లు అండగా ఉండేవి.


గిడుగు రామ్మూర్తి

1911లో ప్రారంభమయిన ఆంధ్రసాహిత్య పరిషత్తు గ్రాంధిక వా దానికే మద్దతు ఇచ్చే ది. అయినా గిడుగు వెనుకడుగు వేయకుం డా తన తెలుగు పత్రిక ద్వారా వ్యావహారిక వా దాన్ని ఆయుధంగా చేసుకుని గ్రాంధిక వా దాన్ని ఖండించేవారు. వ్యాసావళి, బాలకవి శరణ్యం, పండిత భిష క్కుల భాషాభేషజం, సూర్యరాయాంధ్ర నిఘంటు విమర్శనం మొదలైన గ్రంధాలు రచించి కవి పండితులకు దీటుగా నిలబడ్డారు. అదే సమయంలో కొన్ని పత్రికలు, గురజాడ రచించిన కన్యాశుల్కం నాటకం తెలుగు వ్యావహారిక భాషకే పట్టం గట్టి ప్రజా బాహుళ్యాన్ని ఆకట్టుకోగలిగాయి. శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి సారథ్యంలోని ప్రబుద్ధాంధ్ర పత్రిక, నవ్యసాహిత్య పరిషత్తు వారి 'ప్రతిభ పత్రికలు గిడుగుభాషా ఉద్యమానికి దన్నుగా నిలిచాయి. కొండకోనల్లో అనాగరికంగా జీవించే సవరుల కోసమే సవర భాషలో వ్యాకరణం రచించి చరిత్ర సృష్టించారు. సవరలకు చేరువగా వారితో మమేకమై వారి జీవితాల్లోని వాస్తవాలను లోకానికి తెలియచేయాలన్న ఆసక్తితో ఆయన సవర భాషను నేర్చుకున్నారు.

పుట్టి పెరిగింది సనాతన బ్రాహ్మణ కుటుంబంలోనే అయినప్పటికీ కుల మతాలను పట్టించుకోకుండా వారికి దగ్గరై పరిశో ధన సాగించారు. హరిజనోద్ధరణ ఉద్యమం పుట్టకముందే అంటే 120 సంవత్సరాల ముందే 1894లో గిరిజనులు కూడా అంటరాని వారిగా భావించే సవరలను అంటే శబరులను తన ఇంటిదగ్గరే పెట్టుకుని సవర భాష నేర్చుకోవడం ఆనాడు ఒక సాహసమే. కులాల కట్టుబాట్లు దృఢంగా ఉండే ఆ రోజుల్లో రామమూర్తి చర్యలు సాటి బ్రాహ్మణ వర్గానికి గిట్టేవికావు. సమాజంలో బాగా అట్టడుగున అనాగరికంగా బతికే వారికి అర్థమయిన భాషలో విజ్ఞాన బోధ చేయడమే గిడుగు వ్యావ హారిక భాషా వాదంలోని పరమార్థంగా భావించేవారు. ఎ మెమోరాండం ఆన్ మోడర్న్ తెలుగు (1913)లో ఈ లక్ష్యం కనిపిస్తుంది. గురజాడ మద్రాసు విశ్వవిద్యాలయానికి సమర్పించిన డిసెంటు పత్రం (అసమ్మతి పత్రం)లో ఉన్న వాదనే గిడుగు వాదనలోనూ కనిపిస్తుందని భాషావేత్తలు అభిప్రాయపడుతున్నారు. కవిత్రయం రచించిన మహాభారతాన్ని ఎంతగా ఇష్టపడేవారో ఈ సఫ్ కథలనూ అంతే ఇష్టం ఉండేది. అందుకే ఈసఫ్ కథలను సవర భాషలోకి అనువదించారు. 1919లో 'తెలుగు' పేరుతో పత్రికను స్థాపించారు.

గ్రాంధిక వాదుల విమర్శలకు దీటుగా ఈ పత్రిక ద్వారా తన వాదాన్ని విని పించేవారు. రచన సాహిత్యం వ్యావహారిక భాషలో ఉంటేనే పాఠకులకు ప్రయోజనం కలుగుతుందన్న సంకల్పంతో 'నిజమైన సంప్రదాయం' పేరుతో చిన్న పుస్తకం రాశారు. సాహిత్యం ద్వారా భాషా వ్యాప్తి కలుగుతుందనే ఆశయంతో 1932లో 'అప్పకవీయ విమర్శనం' తాళపత్ర కావ్యాలను పూర్తిగా పరిశీలించి గ్రంథరచన చేశారు. అలాగే పరవస్తు చిన్నయ సూరి 'నీతిచంద్రిక' రెండవ ముద్రణను ప్రచురించారు.శాసనాల ఆధారంగా, కావ్యాల ఆధారంగా ముఖలింగ క్షేత్రం కాశీ వంటిదని వెల్లడించారు.ఈ క్షేత్రాన్ని పూర్వం 'జయంతి పురం అని పిలిచేవారని నిరూపించారు.

తూర్పుగోదావరి జిల్లా రామచంద్రాపురం సమీపాన గల కొంకుదురు గ్రామంలో 1887లో దొరికిన శాసనాన్ని పరిశీలించి అందులోని అంశాలు అమలాపురం దగ్గర్లోని వెదిరేశ్వరం,పలివెల,ముమ్మిడివరం గ్రామాలకు సంబంధిం చిన వని నిర్ధారించగలిగారు. వ్యావహారిక భాషా ఉద్యమనేతగా ఎంత పేరు గడించారో సవరలపై సాగించిన పరిశోధనల్లోనూ ఆయనకు అంతే ఖ్యాతి వచ్చింది. సవరల సంస్కృతిని పరిరక్షించడానికి అహర్నిశలూ కృషి చేశారు. సవరలకు సంబంధించి ఐతరేయ బ్రాహ్మణం నుండి అనేక కావ్యాల నుంచి ఎన్నో విశేషాలను వెలుగులోకి తె చ్చారు. రామాయణంలో శబరి, ఈ సవరలకు సంబంధించిందే అని మహాభారతం శాంతిపర్వంలో వీరి ప్రస్తావన ఉందని, విశ్వామిత్రుని శాపం పొందిన వారిలో సవరలున్నారని, భారతం, హరివంశం తదితర కావ్యాల్లో వీరి ప్రస్తావన ఉందని తెలుసుకుని పాఠకులకు వెల్లడించారు. వేటలో ప్రవీణులైన సవరలు స్వతంత్ర జీవనం కొన సాగిస్తూ విశాఖ జిల్లా,ఒడిశా, బెంగాల్, సంబల్‌పూర్, తదితర ప్రాంతాల్లో ఉండేవారని పేర్కొన్నారు.

సవర సంస్కృతిని వెలుగులోకి తేవడం వల్లనే ప్రభుత్వం వారిని గిరిజనులుగా గుర్తించింది. గిడుగు వ్యావహారిక భాషా ఉద్యమ వ్యాప్తికి చేసిన కృషి ఆయన జీవించిన కాలంలోనే సంపూర్ణంగా విజయవంతం కాలేదు. గిడుగు దీనికి ఆవేదన పడేవారు. కానీ తరువాత కాలంలో ఈ ఉద్యమం సత్ఫలితాలను అందించింది. పరీక్షల్లో వ్యావహారిక భాషలోనే రాయడం అమలయింది. రచనలు వ్యావహారిక భాషలోనేరావడం ప్రారంభమ యింది. అంతవరకూ గ్రాంధిక భాషలోనే సంపాదకీయాలు రచించే పత్రికలు తమ పంథామార్చుకొన్నాయి. 'గిడుగు రామమూర్తి వ్యావ హారిక భాషావాదం లేవనెత్తడంతో తెలుగు కావ్యభాషా స్వరూపం మారిపోయింది అని శ్రీశ్రీ ప్రశంసించడం ఈ సందర్భంగా గుర్తు చేసుకోవడం ఎంతయినా సముచితం.

శ్రీనివాసు, 9395512175





రాముడి పుట్టినరోజున సీతమ్మ హడావుడి

శ్రీరామనవమి అంటే రాముడి పుట్టిన రోజు. కాకతాళీయంగా అదే రోజున రాముడి కళ్యాణం కూడా జరిగింది. దాంతో రాముడికి పెళ్ళిరోజు, పుట్టినరోజూ ఒక్కటే అయ్యాయి. కానీ సీతమ్మ పరిస్థితి అదికాదు. సీత వైశాఖమాసం శుక్లపక్షం నవమినాడు పుట్టింది. ఈ రోజును సీతానవమిగా జరుపుకోవడం ఆనవాయితీగా ఉంది. ఉత్తరాదిన జరిగే ఈ పండగకు దక్షిణాదిన అంతగా ప్రాచుర్యంలేదు. రామయ్య వంటి కొడుకు పుట్టాలని..సీతమ్మ వంటి బిడ్డ కావాలని..అని జానపదులు పాట కూడా పాడతారు. కాని సీత జయంతిని జరుపుకోవడం అంతగా కనబడదు. అయినా శ్రీరామనవమి అనగానే పండితులు సీతారాముల కళ్యాణం, సీతాకళ్యాణం అంటూ మాట్లాడతారే తప్ప రాముని పుట్టినరోజు గురించి ఘనంగా మాట్లాడరు. అదేమంటే సీతారాములు అవిభాజ్యులు అంటారు. కనీసం రాముడి కళ్యాణం అని కూడా అనరు. రాముడికి అత్యంత ప్రాధాన్యమున్న రోజున సీతమ్మే ముందు నిలిచి ప్రజల ఆలోచనలను ఆకట్టుకుంటోంది.

శ్రీరామనవమి అంటే అందరికీ ముందుగా గుర్తుకు వచ్చేది సీతారాముల కళ్యాణం. కానీ ఈ కళ్యాణం కన్నా ముందునుంచే ఈ నవమికి ప్రాధాన్యత ఉంది. ఏమిటా ప్రాధాన్యత? ఈ చైత్రశుద్ధనవమినాడు పునర్వసు నక్షత్రంలో రాముడు జన్మించాడు. శ్రీమన్నారాయణుడు కోరికోరి ఈ ముహూర్తాన్ని ఎంచుకుని జన్మించాడు. ఇది శుభలగ్నమని ఈ సమయంలో అవతారం తీసుకోమని బ్రహ్మదేవుడు ముహూర్తం పెడితే నారాయణుడు అందుకు అంగీకరించి భూమిపై అవతరించాడు. ఆయన రాకతో సూర్యవంశం తరించింది. ఇక్ష్వాకుడు ఆదిగాగల వంశకర్తలు, మూలపురుషులు తమ జన్మతరించిందని, తమ పూజలు, పుణ్యకార్యాలు ఫలించాయని బ్రహ్మానంద పడిపోయారు. శ్రీరాముడి పుట్టినరోజున ఇష్టమృష్టాన్న భోజనాలతో, పంచభక్ష్య పరమాన్నాలతో ఊరంతటికీ విందుచేసేవాడు దశరథ మహారాజు. ఆ రోజున లోకాలన్నీ పండగ చేసుకున్నాయి. సీతమ్మను పెళ్ళి చేసుకోకముందు వరకు శ్రీరామనవమి రాముడి పుట్టినరోజుగానే పరమ విశేషంగా ఉంది.



రాముడు విశ్వామిత్రుడి వెంట అడవికి వెళ్ళడం, తాటక, సుబాహు తదితర రాక్షసులను వధించడం చేశాక జనక మహారాజు ఆహ్వానంపై మిథిలానగరానికి వెళ్ళాడు. అది సీతమ్మ పుట్టిన ఊరు. సీతమ్మ అంటే సాక్షాత్తు శ్రీమహాలక్ష్మి అని జనకమహారాజు, ఆయన భార్య ధరణీదేవి కూడా నమ్మారు. అలాగే అపురూపంగా పెంచారు. పిల్లలే లేని వారికి సీతమ్మ అయోనిజగా దొరికింది. కన్న ప్రేమకన్నా పెంచిన ప్రేమ గొప్పదన్న సామెతను జనకమహారాజు నిజంచేశారు. ఆమె తండ్రిచాటు బిడ్డగా పెరిగింది. అందుకే ఒక్క సీతాదేవే జానకి అని పిలిపించుకోగలిగింది. ఆ తర్వాత రోజులలో ఆయనకు ఊర్మిళాదేవి జన్మించింది. ఆమెను కూడా ఎంతో గారాబంగా పెంచినా జానకి అనే ముద్దుపేరు ఆమెకు దక్కలేదు. నిజానికి కడుపుచించుకుంటే పుట్టిన బిడ్డ కాబట్టి ఊర్మిళకు ఆ పేరు దక్కాల్సి ఉంది. కానీ ఆ స్థానాన్ని ఆమెకన్నా ముందుగా జనకుని జీవితంలోకి ప్రవేశించిన సీతమ్మ సంపాదించుకుంది. బిడ్డలే లేని రోజులలో దొరికిన సీతమ్మ అపురూపంగా అనిపించినా బిడ్డపుట్టిన తర్వాత కూడా ఆ ప్రేమను తగ్గనీయకుండా ప్రదర్శించిన జనకమహారాజు ఎంతో గొప్పవాడు.

జనకుడి ఇంట్లో శివుని విల్లు ఉంది. దక్షయజ్ఞం సమయంలో వింటితో చెలరేగి అరుద్రయాగానికి వచ్చిన వారిని దండించాడు. దేవతలు శివునికి లొంగిపోయి ప్రసన్నం చేసుకున్నాక ఆయన తన వింటిని దేవతలకు ఇచ్చి వెళ్ళిపోయాడు. వారు ఆ వింటిని జనకమహారాజుకు ఇచ్చి వెళ్ళారు. ఆయన ఆ వింటిని పూజామందిరంలో ఉంచి పూజించేవాడు. అది ఒక వాహనంపై ఉండేది. ఒకసారి తన ఆటబంతి కోసం సీత ఆవాహనాన్ని పక్కకు తోసేసింది. మహావీరులైనా కదిలించలేని ఆ వింటిని ఎక్కుపెట్టే వాడే సీతకు సరైన జోడు అని నిర్ణయించుకుని చాటింపు వేయించాడు జనకుడు. యోగ్యుడైన వీరుడు దొరికే వరకు ఈ ఆహ్వానం అమలులో ఉంది. కనుక ఎందరో రాజులు అదేపనిగా వచ్చినపుడో, అటుగా వచ్చినపుడో, తమకు తోచినపుడో వచ్చారు..విల్లువెక్కుపెట్టే ప్రయత్నాలు చేశారు..విఫలమయ్యారు! తమ వల్ల కాక కొందరు డీలాపడితే, మానవమాత్రుడికి సాధ్యంకాని నియమంతో రాజలోకాన్ని అవమానపరుస్తున్నారని చాలామంది విరగబడ్డారు.. తిరగబడ్డారు..విరుచుకుపడ్డారు..కత్తులు దూశారు..కదం తొక్కారు..ఎడతెగని యుద్ధాలు చేశారు. వయసు మీద పడ్డా సీతను కాపాడేందుకు జనకుడు శక్తికి మించిన యుద్ధాలు చేశాడు..రాజమూకను తరిమి తరిమి కొట్టాడు. ఎంత మంది ఏకమై వచ్చినా వెనుదిరగకుండా.. వెనకడుగువేయకుండా..మడమతిప్పని పోరాటాలు చేశాడు. ఆయన ఆయుధాగారంలో ఆయుధాలన్నీ అయిపోయాయే తప్ప యుద్ధాలు మాత్రం ఆగలేదు. యజ్ఞాలుచేసి దేవతలను మెప్పించిన జనకుడు ఆయుధాలు సమకూర్చుకుని పోరాటాలు చేసి చేసి అలసిపోయాడు. వాలిపోతున్న వయసుతో ఇలా ఎంత కాలం పోరాటం చేయడం..? సీతమ్మను ఎలా రక్షించడం..అని బెంగపడ్డాడు. ఆ స్థితిలో రాముడు ఆయన అంతపురానికి వచ్చాడు. శివుని విల్లు విరిచి ఆయన బెంగ తీర్చాడు.

రాముని జననంలో ఆనందం, సకల దేవతావ్యూహం ఉంటే సీతమ్మ వివాహం వెనక ఒక కన్నీటి గాథ, భయం, ఆందోళన, మానసిక ఉద్రేకం ఉన్నాయి. అవన్నీ తీర్చిన రాముడు సీతకు దేవుడికన్నా ఎక్కువవాడయ్యాడు. పెళ్ళి చేసుకుని నిజంగానే ప్రాణనాథుడయ్యాడు. సామాన్య స్త్రీలంతా సామాన్య పురుషుల్ని వివాహం చేసుకుని ఆయనను దేవుడిగా భావిస్తే సీత నిజంగానే దేవున్ని వివాహం చేసుకుంది. ఈ పెళ్ళి కూడా ఆయన పుట్టిన రోజునాడే జరగడం మరో విశేషం.

చైత్రశుద్ధ నవమి ఈ విధంగా రెండు ప్రధాన సంఘటనలకు వేదిక అయింది. ఆ రెండు సంఘటనలు రాముడివే! అయినా సరే నవమినాడు ఏమిటి ప్రత్యేకత అని అడిగితే రాముడి వివాహం అని ఎవ్వరూ చెప్పరు. జానపదులు మాత్రమే రాముడిలో వివాహం అంటారు తప్ప [illegible] వారు మాత్రం సీతారాముల వివాహం అనో, సీతాకళ్యాణమనో మాత్రమే అంటారు. పండగంతా రాముడిదైనా కీర్తి పూర్తిగా సీతకు సొంతమైంది. ఈ విధంగా సీతమ్మ రాముని పుట్టినరోజునాడు ఆయన జీవితంలోకి ప్రవేశించి తన ప్రాముఖ్యతను పెంచేసుకుంది. దాంతో రాముడి పుట్టిన రోజు హడావుడి పక్కకుపోయి సీతా కళ్యాణం తెరమీదికి వచ్చింది. ఇలా రాముడి పుట్టినరోజునాడు సీతమ్మ హడావుడే కనబడుతోంది.

డా॥వంగల రామకృష్ణ

రెండు పెళ్ళిళ్ళ రాముడు

రాముడు ఏక పత్నీవ్రతుడు. ఆయన ఒకేసారి సీతమ్మను పెళ్ళి చేసుకున్నాడు. ఇది మన అందరికీ తెలిసిందే! సీతారాముల వివాహ వార్షికోత్సవాన్ని మనం యేటా రామనవమినాడు చేసుకుంటూ ఉంటాం. మొదట్లో లేకపోయినా తర్వాత రాములవారికి కూడా నిత్యకళ్యాణం ఒక సేవగా వచ్చి చేరింది. రామనవమినాడు భద్రాద్రికి రాలేని వారి సదుపాయం కోసం ఈ నిత్యకళ్యాణం తీసుకువచ్చారు. భద్రాచలంలో రాముడి కళ్యాణం చైత్రశుద్ధనవమినాడు మిట్టమధ్యాహ్నం 12 గంటలకు అభిజిత్ లగ్నంలో చేస్తారు. కాగా ఆంధ్రప్రదేశ్‌లోని ఒంటిమిట్ట రామాలయంలో చైత్రశుద్ధ చతుర్దశినాడు రాత్రివేళ వెన్నెలలు కురిసేవేళ వివాహం చేస్తారు. ఇక రంగారెడ్డిజిల్లా హయత్ నగర్ మండలం కవాత్‌పల్లి గ్రామంలో కొలువుదీరిన రాముడు శ్రీరామనవమినాడు పగలు రాత్రి సమయాలలో రెండుసార్లు వివాహం చేసుకుని విచిత్రమైన సంప్రదాయాన్ని నెలకొల్పాడు. సూర్యవంశ తిలకుడైన రాముడి వివాహాన్నిభద్రాచలంలో సూర్యుడు మాత్రమే చూడగలడు. ఒంటిమిట్ట రామచంద్రుని కళ్యాణాన్ని చంద్రుడు మాత్రమే చూడగలడు. సూర్యవంశంలో పుట్టి రామచంద్రునిగా వెలుగొందుతున్న రాముని పెళ్ళిని ఒక్క కవాతుపల్లిలోనే సూర్యచంద్రు లిద్దరూ చూడగలరు.

ఒక రాముడు ఇద్దరు కృష్ణులు

భద్రాచల రాముడికి ఇద్దరు కృష్ణులతో విడదీయరాని అనుబంధం ఉంది. ఒక కృష్ణుడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు దగ్గర్లోని ఇరవెంది గ్రామంలో ఉంటే మరో కృష్ణుడు యాదాద్రి భువనగిరి జిల్లా మక్తామాధవరం (మహదేవపూర్)గ్రామంలో ఉన్నాడు. ఇరవెంది గ్రామంలోని కృష్ణమందిరం నిర్మాణం చూసి ఎంతగానో ఆనందించిన రామదాసు అదే తరహా ఆలయాన్ని రాముడికి కట్టించాడు. ఆ విధంగా రాముడికి కృష్ణుడికి బంధమేర్పడింది. ఇక మక్తామాధవరం కృష్ణమందిరం, భద్రాచలం రామమందిరం ఒకేసారి నిర్మించడానికి పూనుకున్నారు. కారణాంతరాల వల్ల రామమందిరం ప్రారంభించడానికి కొంచెం ఆలస్యమైంది. ఈ ఆలయం మాత్రం అనుకున్న సమయానికే ప్రారంభమైంది. రామాలయాన్ని రామదాసు కడితే ఈ కృష్ణాలయాన్ని ఆయన మేనమామ అక్కన్న కట్టించాడు. ఇలా ఈ రామ, కృష్ణులకు బంధం ఏర్పడింది.

అదిగో భద్రాద్రి...!

'రామ'యన బ్రహ్మమునకు మారుపేరు" అన్నాడు త్యాగరాజు. అంటే ఆ రెండక్షరాలలో బ్రహ్మసంకేతం ఉందన్నమాట. ర+ అ+ మ = రామ అవుతుంది. 'ర' అంటే అగ్ని. 'అ' అనేది సూర్యుడు. 'మ' అనగా చంద్రుడు. 'ర'కారం అగ్ని శక్తి అధిష్టాన దేవత ఈశ్వరుడు. అ అంటే హిరణ్యగర్భ ఆదిత్యుడు వాచ్యుడు అయిన బ్రహ్మ, 'మ' అంటే సోమర స విష్ణుతత్త్వం. ఇట్లా రామ శబ్దం త్రిమూర్తి శక్త్యాత్మకంగానూ, సూర్యచంద్రాగ్నిమయ తేజంగానూ అవుతుంది.

రాముడు పితృ ఆజ్ఞను పాటించినవాడు. సంస్కారవంతుడు. మహాగుణశోభితుడు. త్యాగమూర్తి అన్నిటికీమించి ఉన్నత మానవుడు. అందుకే రామున్ని స్మరించినా , అతని గుణాల్ని అనుసరించినా ఉత్తమ సంస్కారవంతులై మానవ జీవితం అనుభవిస్తారు. ఆ కథను లోకానికందించిన వాల్మీకి మహా లోకోపకారం చేశారు. రాముడు నడయాడిన ఈ నేల పవిత్రమైంది. అట్లా పవిత్రమై ఆంధ్రులు అయోధ్యాపురిగా భావించే భద్రాచలం నాటి నుంచి నేటికీ ప్రభాభాసితమై ఒప్పారు తున్నది. పవిత్రగోదావరి చెంతన భద్రగిరిపై వెలసిన ఆ సీతారామలక్ష్మణులకు క్రీ.శ. 17వ శతాబ్ది (1674) అప్పటి స్థానిక తహసీల్దారు కంచర్ల గోపన్న సుందర మందిరాన్ని నిర్మించాడు. అనంతర కాలంలో రామభక్తుడగుటచే అతడే భక్తరామదాసు అయినాడు. సీతారామలక్ష్మణులు వనవాసకాలంనాడు ఈ దండ కారణ్య ప్రాంతంలో సంచరించారు. అనేక సంవత్సరాలుగా తపస్సు చేస్తున్న భద్రమహర్షికి శ్రీమహావిష్ణువు, శ్రీరామచంద్రుడి అవతారంగా దర్శనమిచ్చి అతడికి మోక్ష ప్రాప్తి కలిగిస్తాడు. భద్రుడి కోరిక మేరకు భద్రగిరిపై కొలువు దీరుతాడు. అందుకే రామచంద్రుడు శంఖచక్రాదులు ధరించి, వామాంకముపై సీతతో, ప్రక్కన లక్ష్మణస్వామితో కొలువులందుకొంటున్నాడు. ఆ ప్రత్యక్ష దైవానికి క్షేత్రపాలకులుగా శ్రీయోగానంద జ్వాలాలక్ష్మీ నరసింహస్వామి, అన్నపూర్ణాసమేత కాశీ విశ్వేశ్వరస్వామి ఇక్కడే నెలకొని ఉన్నారు. ఈ కొండపై గణేశుని, నవగ్రహాల ఆలయాలుకూడా ఉన్నాయి. ప్రతిరోజూ రామదాసు తూము నరసింహ దాసు కీర్తనలతో ఉదయం గం. 4.30లకు ప్రభాతోత్సావం జరుగుతుంది. ఉదయం 7.గం. నుంచి రాత్రి 8.30 గం. ల వరకు స్వామివారికి అభిషేకాలు దర్శనాలు వగైరాలుంటాయి.

ప్రతియేటా రెండుసార్లు సంప్రదాయక మహోత్సవాలు ఈ ఆలయంలో జరుగుతాయి. శ్రీరామనవమి, వైకుంఠ ఏకాదశి, శ్రీరామ నవమి చైత్ర శుద్ధనవమి పునర్వసు సుముహూర్తమున సీతారాముల కళ్యాణోత్సవం నేత్రపర్వంగా జరుగుతుంది. విశాలంగా వేసిన చలువ పందిళ్ల కింద ఆ రోజు ఉదయం 10గం. నుంచి మధ్యాహ్నం 12.30గం. ల వరకు అంగరంగవైభవంగా కళ్యాణవేడుక జరుగుతుంది. అశేష జనావళి అక్కడ చేరి తరిస్తారు. ఆ వేడుకను దివి నుంచి ముక్కోటి దేవతలు వీక్షిస్తారని భక్తుల నమ్మకం. ఆ పవిత్ర తలంబ్రాలు సీతారాములపై కురిపించే దృశ్యం చూడవలసిందేకాని వర్ణించరానిది. అపారమైన ఆభరణాలు ధరించిన ఆ అర్చామూర్తులు భక్తులను తరించుటకై దివి నుంచి భువికి దిగివచ్చినారేమో అనిపిస్తుంది. సకల వాయిద్యాలతో సంబరాలు జరుగుతాయి. పురోహితులు ఆగమశాస్త్ర ప్రకారం గా క్రతువును జరుపుతుంటారు.



వంశపారంపర్యంగా వధువు పక్షాన, వరుని పక్షాన అర్చకులు కార్యక్రమాలు హోమాదులు నిర్వహిస్తారు. మాంగల్యధారణ, పాణిగ్రహణంవంటి తంతులు జరుగుతాయి. సీతారాముల పట్టాభిషేకం, డోలోత్సవాలవంటివి ఉంటాయి.

ఉగాది (తెలుగు, కర్ణాటక రాష్ట్రాలకు) నూతన సంవత్సరం. అప్పటి నుంచి వరుసగా తొమ్మిదిరోజులు శ్రీరామనవమి ఉత్సవాలు జరుగుతాయి. ఈ ఉత్సవాలు ప్రతి గ్రామంలో, వీధిలో, కొందరు ఇండ్లల్లో కూడా జరుపుకుంటారు. సీతారాములు తమ ఇంటివారేనని భావనతో అర్చిస్తారు. క్రీ.పూ. 5010 సం.లో పుట్టాడని భావిస్తున్న ఆ శ్రీరాముడు ఇప్పటికీ నిత్యనూతనుడై, ఆ దంపతులు ప్రతి యేటా నవ వధూ వరుల వడం చరిత్రలో మరెక్కడా కానరాని విషయమే కదా!

ఈ వేడుకల్లో సంప్రదాయబద్ధంగా కొన్ని నైవేద్యాలను దేవుడికి సమర్పించడం జరుగుతున్నది. వాటి వివరాలను తెలుసుకుందాం.. పానకం: అంటే శ్రీరామ చంద్రమూర్తికి అమితాసక్తిగా భావిస్తారు. ఆ తయారీ ఇట్లా ఉంటుంది. ఉదాహరణల పరిణామంగా చెప్పుకుంటే..రెండు కప్పుల నీరు, అరచెంచా అల్లంపొడి, రెండు మూడు కప్పుల తురిమిన బెల్లం, అరచెంచా దంచిన మిరియాలు, యాలకులు సేకరించి తయారుచేస్తారు. ఈ బెల్లం వల్ల ఖనిజాలు, విటమిన్లు దొరుకుతాయి. అల్లంచేత జీర్ణక్రియ సక్రమంగా జరుగుతుంది. కడుపుబ్బడం, వాతపిత్త రోగాలు నివారింపబడి పొట్ట శుభ్రపడుతుంది. అల్లం కాలిన గాయాల్ని కూడా ఉపశమింప జేయడం మనం చూస్తూనే ఉన్నాం కదా. అట్లే అల్లం, మిరియాలు, తేనె లేదా బెల్లం (శర్కర) గొంతుపట్టడం, దగ్గు, జలుబు వంటి వ్యాధుల్ని కూడా నివారిస్తుంటాయి.

వడపప్పు: నానబెట్టిన పచ్చని పెసరపప్పు ఒక కప్పు, పొడిచేసిన రెండు కప్పుల కొబ్బరి తురుము, అవసరమైనంత దంచిన పచ్చిమిర్చి, కొంత నిమ్మ రసం, వంటి పదార్థాలతో ఉడకబెట్టకుండా వడపప్పును సిద్ధం చేస్తారు.

చలిమిడి: వేడినీటిలో దంపుడు బియ్యాన్ని రెండు మూడు గంటల వరకు నానబెట్టి, గుడ్డ పరచి ఆరబెడతారు. ఆ బియ్యాన్ని పిండిచేసి చక్కెర లేదా బియ్యం సరిపడా నీటిలో కలుపుతారు. కొబ్బరి తురుము, ఏలకులు అవసరమున్నంత కలిపి ముద్దలుగా చేస్తారు. ఈ వంటకాలు సీతారాములకు ఇష్టమని ప్రసాదాలుగా తయారుచేసి పంచుతారు. వేసవి ఆరంభ దినాలలో ఈ పెసరపప్పు వగైరా వస్తువులన్నీ దేహానికి చల్లదనాన్ని ఇస్తాయని గుర్తించవచ్చు.

భద్రాచలంలో జరిగే మరో మహా ఉత్సవం వైకుంఠ ఏకాదశి. ఇది డిసెంబరు నెలాఖరులోనో, జనవరిమొదటి వారంలోనో ధనుర్మాసంలో వస్తుంది. తెలుగులో మార్గశిర మాస శుద్ధ ఏకాదశి అవుతుంది. అప్పుడు పది రోజులుగా , దశావతార మహోత్సవాలను నిర్వహిస్తారు. ప్రతి ఉత్సవంలో భక్తరామదాసు కీర్తనలు, భజనలు, నిత్యం జరుగుతుంటాయి. కొలిచినవారికి కొండంత అండ మన భద్రాద్రి రామయ్య అంటారు భక్తులు.

డా॥ పల్లేరు వీరస్వామి

ప్రత్యామ్నాయ విధానాలతోనే తెలంగాణ ప్రగతి : ప్రొఫెసర్ కె.నాగేశ్వర్



మన తెలంగాణ/హైదరాబాద్: ప్రత్యామ్నాయ విధానాలు అమలు చేసినప్పుడే తెలంగాణ ప్రగతి సాధ్యమని మాజీ ఎంఎల్‌సి ప్రొఫెసర్ కె. నాగేశ్వర్ అన్నారు. సిపిఐ(ఎం) 22వ అఖిల భారత మహాసభల సందర్భంగా 'తెలంగాణ రాష్ట్ర ప్రత్యామ్నాయ అభివృద్ధి నమూనా' అనే అంశంపై హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆదివారం జరిగిన సదస్సులో నాగేశ్వర్ మాట్లాడుతూ అసమానతలకు, వెనుకబాటుతనానికి, చెరువుల ధ్వంసానికి, విద్యా, వైద్యం, కార్పొరేటీకరణకు ఉమ్మడి రాష్ట్రాన్ని ఒక విలన్‌గా చూపారని, అనేక ఆకాంక్షలతో ఆవిర్భవించిన తెలంగాణలో అవి నెరవేరకపోతే ప్రజల్లో అసహనం పెరుగుతుందన్నారు. అభివృద్ధి ఫలాలు రాష్ట్ర స్థాయి నుంచి క్షేత్ర స్థాయి వరకు అందరికీ అందాలని, అప్పుడే తెలంగాణ ప్రగతి చెందినట్లు అవుతుందన్నారు. నవ తెలంగాణ సంపాదకులు ఎస్.వీరయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రణాళికబద్ధమైన పారిశ్రామికీకరణ శాస్త్రీయ పద్ధతిలో జరగలేదని, నిజాం కాలం నుంచి టిఆర్‌ఎస్ ప్రభుత్వం వరకు పారిశ్రామికీకరణలో ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి లేదని, పెట్టుబడి ఉన్న చోటే పరిశ్రమలు వచ్చాయన్నారు. ఎఐకెఎస్ జాతీయ సహాయ కార్యదర్శి విజూ కృష్ణన్ మాట్లాడుతూ దేశంలో వ్యవసాయరంగం సంక్షోభం నుంచి గట్టెక్కాలన్నా, రైతు బాగుపడాలన్నా ప్రత్యామ్నాయ విధానాలే శరణ్యమని చెప్పారు.

సిపిఐ భారీ స్కూటర్ ర్యాలీ



మన తెలంగాణ / హైదరాబాద్ : హైదరాబాద్‌లో ఏప్రిల్ 1 నుంచి 4వ తేదీ వరకు జరగనున్న సిపిఐ రాష్ట్ర 2వ మహాసభల విజయాన్ని కాంక్షిస్తూ సిపిఐ నాయకులు, కార్యకర్తలు వందలాది మంది ఆదివారం నగరంలో భారీ స్కూటర్ ర్యాలీని నిర్వహించారు. స్కూటర్ ర్యాలీని మఖ్దూంభవన్ వద్ద సిపిఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి ప్రారంభించగా సిపిఐ జాతీయ కార్యవర్గసభ్యులు అజీజ్ పాషా, మహాసభల ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి ఇ.టి.నరసింహ, ప్యాట్రన్ విఎస్.బోస్, ఆర్‌టిసి ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కె.రాజిరెడ్డి, ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శులు ఎండి.యూసఫ్, ఎం.నర్సింహ, బి.వెంకటేశం తదితరులు పాల్గొన్నారు. ర్యాలీ ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్, నారాయణగూడ, వైఎంసిఎ, కాచిగూడ, బర్కత్‌పురా, బాగ్‌లింగంపల్లి చౌరస్తా, నారాయణగూడ ఫ్లైఓవర్, హిమాయత్‌నగర్ వైజంక్షన్ మీదుగా తిరిగి మంఖ్దూంభవన్‌కు చేరుకుంది. అనంతరం మఖ్దూంభవన్‌లో జరిగిన సమావేశాన్ని ఉద్దేశించి చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న, అమలు చేస్తున్న విధానాలు, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు, ఇసుక, భూమాఫియా ఆగడాలు, దళితులకు భూ పంపిణీ, డబుల్ బెడ్ రూమ్, ధర్నాచౌక్ ఎత్తివేత, ప్రజాస్వామిక హక్కులను అణచివేయడం, మతోన్మాద శక్తుల ఆగడాలు వంటి అంశాలను చర్చించి కార్యాచరణను ప్రకటిస్తామని చెప్పారు.

వేతనాలను ప్రభుత్వమే భరించాలి

మన తెలంగాణ/హైదరాబాద్: నగర పంచాయతీలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలను రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయీస్ యూనియన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. కార్మికుల వేతనాలను పెంచుతామని హామీనిచ్చిన ప్రభుత్వం, ప్రస్తుతం వేతనాలను ఆయా సంస్థల మేయర్లు, ఛైర్మన్లు పెంచుకోవచ్చని కొత్త నాటకం ఆడుతున్నారని యూనియన్ అధ్యక్షులు కమర్ అలీ, ప్రధాన కార్యదర్శి పాలడుగుభాస్కర్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మున్సిపల్ కార్మికులను ప్రభుత్వం మరోసారి మోసం చేసేందుకు ప్రయత్నిస్తోందన్నారు.

వేతనాలు త్వరలో పెంపు?

(మొదటిపేజీ తరువాయి)

సమాచారం. గతేడాది ఒకసారి వేతనాన్ని పెంచిన కెసిఆర్ బడ్జెట్ తర్వాత మరోవిడత పెంపు ఉంటుందని పేర్కొనడంతో మరో మూడు రోజుల్లో ముగిసే అసెంబ్లీ సమావేశాల సందర్భంగా అధికారికంగా ప్రకటన చేసే అవకాశం ఉందని సిఎం కార్యాలయ వర్గాలు సూచనప్రాయంగా తెలిపాయి. సుమారు 27 వేల మంది ఆశా కార్మికులు దీంతో లబ్ధి పొందనున్నారు. దీంతో పాటు తగిన విద్యార్హత ఉన్న 'ఆశా' కార్మికులను ఏఎన్‌ఎమ్‌లుగా నియమించడంలో ప్రాధాన్యత ఇచ్చే విషయమై కూడా సిఎం ప్రకటన చేయనున్నట్లు తెలిసింది. కేవలం రూ. 1500 నెలసరి వేతనంతో పనిచేస్తున్న ఆశా కార్మికులకు గతేడాది రూ. 6000కు పెంచుతూ ముఖ్యమంత్రి ప్రకటన చేశారు. గౌరవప్రదమైన జీవితం గడిపేలా చూస్తామని, వెట్టిచాకిరీ నుంచి విముక్తి చేస్తామని వ్యాఖ్యానించిన సిఎం కడుపునిండా జీతం ఇచ్చి ప్రజల ఆరోగ్య పరిరక్షణలో వారిని భాగస్వాములను చేసి 'ఆరోగ్య పరిరక్షకులు'గా మారుస్తామని వ్యాఖ్యానించారు. 'ఆరోగ్య తెలంగాణ' లక్ష్యంగా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తున్న నేపథ్యంలో ఆశా కార్మికుల సేవలను విస్తృతంగా వినియోగించుకోవాలనే లక్ష్యంతో వారి వేతనాన్ని మరోమారు పెంచే విధంగా సిఎం ప్రకటన చేయవచ్చని ఆ వర్గాలు పేర్కొన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో 'హెల్త్ ప్రొఫైల్' పేరుతో అందరికీ ఉచిత వైద్యాన్ని కల్పించే పథకంతో పాటు ఉచిత కంటి వైద్య శిబిరాలు, చికిత్స, కళ్ళజోళ్ళ పంపిణీ లాంటి కార్యక్రమాలకు కూడా ఆశా కార్మికుల సేవలను విస్తృతంగా వినియోగించుకోవాలని భావిస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో ఈ కార్మికుల సేవలు గణనీయమైనవిగా గుర్తించిన ప్రభుత్వం ఆరోగ్య పరిరక్షకులుగా, ఆరోగ్య సైనికులుగా తయారుచేయాలని భావిస్తోంది. ఆదివారం సమావేశాల్లోనే ఈ ప్రకటన చేయవచ్చని భావించినా ద్రవ్య వినిమయ బిల్లుపై దృష్టి పెట్టడంతో మంగళవారం సమావేశంలో లేదా ఆ తర్వాత రెండు రోజుల సమావేశాల్లో స్పష్టత వస్తుందని సమాచారం. చెప్పులు కుట్టే వృత్తిదార్లకు, డప్పులు తయారుచేసే వృత్తిదార్లకు కూడా ఆసరా పింఛన్లను వర్తింపజేసే అంశంపై సిఎం ప్రకటన చేయనున్నట్లు తెలిసింది. ఇప్పటికే ఈ సంఘాల ప్రతినిధులు ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరిని కలిసి ఏ వయసువారికి ఈ సౌకర్యాన్ని వర్తింపజేయాలనేదానిపై సూచనలు చేశారు.

ఎలుగెత్తిన ఉద్యోగులు

(మొదటిపేజీ తరువాయి)

అతిథిలుగా టిఎన్‌జిఓఎస్ వ్యవస్థాపక సభ్యులు,మహబూబ్‌నగర్ శాసన సభ్యులు శ్రీనివాస్‌గౌడ్, టిఇజెఎసి ఛైర్మన్ కారం రవీందర్‌రెడ్డి,ప్రధాన కార్యదర్శి మామిళ్ళ రాజేందర్,సెక్రటరీ ఆఫ్ జనరల్ మమతా విచ్చేశారు. సభా వేదికపై ఉద్యోగుల డిమాండ్‌లను తీర్మానించారు. ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యోగుల డిమాండ్‌లు న్యాయపరమైనవి. సిపిఎస్ రద్దు విషయం రాష్ట్ర ప్రభుత్వం చేతులో లేదని కేంద్రం చేతిలో కలదని తెలిపారు. ఇతర డిమాండ్‌లు సిఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు. డిమాండ్ల పట్ల సిఎం సానుకూలంగా ఉన్నారని పేర్కొన్నారు. త్వరలో అన్ని పరిష్కారమవుతాయని వివరించారు. కారం రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ సభ ఉద్యోగుల ఆత్మ సభ అని 250 అసోసియేషన్‌లు పాల్గొన్నాయని తెలిపారు. తెలంగాణ ఉద్యోగులు విధుల విషయంలో దేశానికే ఆదర్శం అన్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు అమలు చేసే విషయంలో తెలంగాణ ఉద్యోగులు చాలా కృషి చేస్తున్నారని తెలిపారు. తెలంగాణ అమర వీరుల కుటుంబాలకు ఒక రోజు వేతనం, మిషన్‌కాకతీయలకు ఒకటిన్నర వేతనం ఇవ్వడం జరిగిందన్నారు. నాలుగు సంవత్సరాల నుంచి ప్రభుత్వానికి మా సమస్యలను విన్నపించుకుంటూన్నామన్నారు. కొన్ని సమస్యలు పరిష్కారమయ్యాయి. మిగితావి కూడా ముఖ్యమంత్రి పరిష్కారించాలని కోరారు. మమతా మాట్లాడుతూ సిపిఎస్ భూతాన్ని తరిమికొట్టాలన్నారు. 27 రాష్ట్రాల్లో సిపిఎస్ అమలులో ఉంది. సిఎం కెసిఆర్ సిపిఎస్‌ను రద్దు చేసి ఓపిఎస్‌ను తీసుకువచ్చి దేశంలో మొదటి రాష్ట్రంగా నిలవాలని కోరారు. నూతన పిఆర్‌సిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా గ్రంథాలయాలు,మార్కెట్ కమిటీ, ఎయిడెడ్ సంస్థల ఉద్యోగులకు 010 ద్వారా వేతనాలు చెల్లించాలన్నారు. రాజేందర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఆలసత్వం వీడాలి. డిమాండ్‌లను వెంటనే నెరవేర్చాలి. 42 రోజులు సమ్మెలో పాల్గొంటే ప్రభుత్వం మాకు ఇచ్చింది కేవలం 43శాతం పిఆర్‌సి. ఇంత వరకూ మా న్యాయపరమైన డిమాండ్‌లను పరిష్కరించలేదు. ఆంధ్రలో పనిచేస్తున్న 1200 తెలంగాణ ఉద్యోగులను వెనక్కి తీసుకురావాలని కోరారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల సర్వీసును రెగ్యులరైజ్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలన్నారు. ప్రగతిభవన్‌లోకి రానియకుండా అధికారులు మమ్మల్ని అడ్డుకుంటున్నారు. ఇదే విధంగా వ్యవహరిస్తే శాశ్వతంగా ప్రగతిభవన్ గేట్లు మూతపడి ఉంటాయని హెచ్చరించారు. ఇకనైనా ప్రభుత్వం మా డిమాండ్‌లను పరిష్కరించాలని కోరారు. లేకుంటే వ్యతిరేకత చూడాల్సి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఇజెఎసి సభ్యులు సత్యనారాయణ,శివశంకర్,చంద్రశేఖర్, మధుసూదన్‌చారి,మనిపాల్‌రెడ్డి,రేచల్,ఉగేందర్,పద్మ, వెంకటేశ్‌లు పాల్గొన్నారు.

'ఇన్ సర్వీస్' రద్దుపై డాక్టర్ల జెఎసి ఆగ్రహం

- **రేపటి నుంచే పోరుబాటకు శ్రీకారం**
- **నేడు ప్రభుత్వానికి నోటీసు**

మన తెలంగాణ / హైదరాబాద్ : మెడికల్ పోస్టు గ్రాడ్యుయేట్ల సీట్ల విషయంలో 'ఇన్ సర్వీసు' కోటాను ప్రభుత్వం రద్దు చేయడాన్ని డాక్టర్ల సంఘాలు సీరియస్‌గా పరిగణిస్తున్నాయి. కోటా రద్దు వల్ల డాక్టర్లు తీవ్రంగా నష్టపోయ్యే అవకాశముందని డాక్టర్ సంఘాల ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ మెడికల్ జేఏసీ ఆధ్వర్యంలో ఆందోళనలను చేపట్టేందుకు సన్నద్ధమవుతున్నారు. ప్రభుత్వానికి నోటీసు అందజేసిన తర్వాత ఉద్యమ కార్యాచరణను ప్రకటిస్తామని జేఏసీ స్పష్టం చేసింది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేసే డాక్టర్లంతా ఆందోళనలో పాల్గొంటారని జేఏసీ ఛైర్మన్ డాక్టర్ బి.రమేష్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 2005వ సంవత్సరంలో చట్టాన్ని రూపొందించిందని, ఇది అమల్లో ఉండగానే ప్రభుత్వం తాజాగా జీవోల పేరుతో కొత్త విధానాన్ని తీసుకురావడం చట్ట విరుద్ధమని వ్యాఖ్యానించారు. చట్టం ప్రకారం పోస్టు గ్రాడ్యుయేట్ సీట్ల కౌన్సిలింగ్‌లో 30 శాతం క్లినికల్, 50 శాతం నాన్ క్లినికల్ కోటా గత ఏడాది వరకు అమలులో ఉండేదని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేసే డాక్టర్లకు కౌన్సిలింగ్‌లో ప్రాధాన్యతను కల్పించేదని, తాజా జీవోతో కోటా తగ్గిపోయి 'వెయిటేజి' విధానం అమల్లోకి వస్తోందని, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేసే వారికి ప్రాధాన్యత పూర్తి రద్దయిందని జెఎసి వివరించింది. దీనివల్ల ప్రభుత్వ డాక్టర్లు తీవ్రంగా నష్టపోతారని వ్యాఖ్యానించింది. అందువల్లనే తాజా జీవోకు వ్యతిరేకంగా జేఏసీ ఆందోళనలకు సిద్ధమవుతోందని జెఎసి ఛైర్మన్ రమేష్ తెలిపారు. రాష్ట్రం నేషనల్ పూల్‌లోకి వెళ్లడం వల్ల ఇన్ సర్వీసు కోటాను రద్దు చేసి వెయిటేజీకి ప్రాధాన్యతను కల్పించినట్లు ప్రభుత్వం చెప్తోందిగానీ, ఇది సమంజసం కాదని డాక్టర్లు ఆరోపిస్తున్నారు. రాష్ట్రం నేషనల్ పూల్‌లోకి వెళ్ళాల్సిన అవసరమే లేదని, రాష్ట్రపతి ఉత్తర్వుల్లోని 371 డి ఆర్టికల్ ప్రకారం పదేళ్ల పాటు నేషనల్ పూల్‌కు సంబంధం లేకుండానే పిజి అడ్మిషన్లను పొందవచ్చని వివరించింది. కానీ ఇందుకు భిన్నంగా కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కరుణాకర్ రెడ్డి ఉద్దేశపూర్వకంగానే ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టించి నిబంధనలు రూపొందించారని ఆరోపించారు. వైద్యులకు నష్టం కలిగించే నూతన విధానాన్ని రద్దు చేయడంతో పాటు చట్టవిరుద్ధంగా ప్రభుత్వం జారీ చేసిన 21, 22 ఉత్తర్వులను తక్షణమే రద్దుచేసి ఇన్ సర్వీస్ కోటాను యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేసింది.

ఇదే డిమాండ్‌తో ఉద్యమానికి శ్రీకారం చుడతామని ఛైర్మన్ రమేష్ స్పష్టం చేశారు. ప్రభుత్వం ఇన్ సర్వీసు కోటాను రద్దు చేసే వరకు తమ పోరాటం కొనసాగుతుందని, ప్రభుత్వం 'ఆరోగ్య తెలంగాణ' దిశగా అడుగులు వేస్తున్న తరుణంలో కష్టపడి పనిచేస్తున్న ప్రభుత్వ వైద్యులకు ప్రోత్సాహకాలను ఇవ్వడానికి బదులుగా అవకాశాలను హరించే విధానం మంచిది కాదని వ్యాఖ్యానించారు. ప్రభుత్వం పునరాలోచించాలని, ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోతే ఆందోళన తప్పదని డాక్టర్ రమేష్ స్పష్టం చేశారు.

తెలుగు వర్శిటీ హర్షం

మనతెలంగాణ/హైదరాబాద్ : రాష్ట్రంలో అన్ని పాఠశాలల్లో తెలుగును తప్పనిసరి చేస్తూ ప్రవేశపెట్టిన బిల్లును చట్టసభలు ఆమోదించడం పట్ల తెలుగు విశ్వవిద్యాలయం హర్షం ప్రకటించింది. తెలుగు భాషాభిమానులకు, సాహిత్యప్రియులకు ఇది గొప్ప కానుక అని వర్సిటీ వైస్ ఛాన్స్ ఎస్.వి.సత్యనారాయణ అభివర్ణించారు. ప్రాథమి క విద్య నుంచి ఉన్నత విద్య వరకు తెలుగను తప్పనిసరిగా బోధించాలనే సంకల్పంతో ప్రభు త్వం ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీకి తాను అధ్యక్షుడిగా ఉండటం అదృష్టంగా భావించానని ఆయన పేర్కొన్నారు. ఆ కమిటీ ప్రతిపాదనల మేరకు ఈ అంశంపై ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లును చట్టసభలు ఆమోదించాయన్నారు. భవిష్యత్తులో తరగతులు వారీగా తెలుగులో బోధించాల్సిన పాఠ్యప్రణాళికలను రూపొందించడంలో తమ వర్సిటీ భాగస్వామ్యం ఉంటుందని తెలిపారు.

బిసిలకు రాజ్యాధికారంలో వాటా కల్పించాం

నూతనంగా ఎన్నికైన రాజ్యసభ సభ్యుల సన్మాన కార్యక్రమంలో మంత్రి ఈటల

మన తెలంగాణ/హైదరాబాద్/ హిమాయత్‌నగర్: బిసిలకు రాజ్యాధికారంలో వాటా కూడా కల్పించామని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం ఓట్ల కోసం సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం లేదని, ఉద్యమ సమయంలో తెలంగాణ ప్రజల కష్టాలను చూసి పథకాలను ప్రవేశపెడుతున్నారన్నారు. బిసి సంఘాలు, కుల సంఘాలు, ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం బిర్లా ఆడిటోరియంలో నూతనంగా రాజ్యసభకు ఎన్నికైన బండా ప్రకాశ్ ముదిరాజ్, బడుగుల లింగయ్య యాదవ్‌లకు ఆత్మీయ సత్కార అభినందనసభ జరిగింది. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ సిఎం కెసిఆర్ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం స్పష్టమైన విజన్‌తో ముందుకు సాగుతున్నారని తెలిపారు. బిసి సంక్షేమ శాఖ మంత్రి జోగు రామన్న మాట్లాడుతూ బిసి కులాలకు మహాత్మా జ్యోతిరావు పూలే పేరుతో 100 ఎకరాల్లో భవనాలు నిర్మిస్తామని తెలిపారు. బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ బిసి ఫెడరేషన్లకు పాలక మండళ్ళను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పుట్ట మధు, బిసి నాయకులు దుర్గయ్య గౌడ్, కుల్కచర్ల శ్రీనివాస్, తెలంగాణ ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి చొప్పరి శంకర్ ముదిరాజ్, బిసి కులసంఘాల నాయకులు, ఉద్యోగ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ వైద్యులకు ఇన్ సర్వీస్ కోటాను కొనసాగించాలి

రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

మనతెలంగాణ/హైదరాబాద్ : ప్రభుత్వ వైద్యులకు పిజి వైద్య విద్యలో ఇన్‌సర్వీస్ కోటాను కొనసాగించాలని తెలంగాణ జెఎసి ఛైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం డిమాండ్ చేశారు. పనిచేయాల్సిన వ్యవస్థను బలహీనపర్చడం, అగౌరవపర్చడం మంచిది కాదని అన్నారు. తెలంగాణ మెడికల్ జెఎసి ఆధ్వర్యంలో ఆదివారం బషీర్‌బాద్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన పిజి వైద్య విద్యలో ఇన్‌సర్వీస్ కోటాపై రౌండ్‌టేబుల్ సమావేశానికి జెఎసి ఛైర్మన్ కోదండరాం, కాంగ్రెస్ నాయకులు రేవంత్‌రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ, ప్రభుత్వ వైద్యులకు విద్యార్హతలు పెరిగితే మెరుగైన వైద్యం అందిస్తారని అన్నారు. డెంగ్యూ, స్వైన్‌ఫ్లూ వంటి కొన్ని రకాల రోగాలకు కేవలం ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే చికిత్స అందుబాటులో ఉంటుందని చెప్పారు. ఇన్‌సర్వీస్ కోటా చట్టం ఉండగా, దానికి విరుద్ధంగా జిఒలు వెలువడ్డాయని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు ఎ.రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ, గతంలో ఎవరు ముఖ్యమంత్రులుగా ఉన్నా రోజూ సందర్శకులను కలిసి, వారి సమస్యలు తెలుసుకునేవారని, కానీ మన మంత్రులు, ఎంఎల్‌ఎలకే ముఖ్యమంత్రి దర్శనం దొరకడం లేదని అన్నారు. ప్రభుత్వ వైద్యులకు ఇన్‌సర్వీస్ కోటాను రద్దు చేస్తూ జారీ చేసిన జిఒ 21, 22లను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ వైద్యుల ఇన్‌సర్వీస్ కోటాపై శాసనసభలో చర్చించేలా ప్రజాప్రతినిధులను కలిసి వారికి విషయం వివరించాలని వైద్యులకు సూచించారు. తెలంగాణ మెడికల్ జెఎసి కన్వీనర్ డాక్టర్ డి.శంకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పశ్య పద్మ, రిటైర్డ్ వైద్యులు డాక్టర్ నందకుమార్‌రెడ్డి, రామస్వరూప్‌ల పలువురు ప్రభుత్వ వైద్యులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యానికి రోబోలు: కెటిఆర్

(మొదటిపేజీ తరువాయి)

సింగూరు నీటి సరఫరాలో ఏ ఇబ్బంది వచ్చి నీరు అందని పరిస్థితి ఏర్పడినా నిరాటంకంగా సరఫరా చేసేందుకు 'వాటర్ గ్రిడ్'ను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి కెటిఆర్ తెలిపారు. అన్ని నీటివనరుల నుంచి నీటిని తెప్పించి నిల్వచేస్తామన్నారు. కేశవాపూర్ దగ్గర 10 టిఎంసీల సామర్థ్యంతో ఒక రిజర్వాయర్ నిర్మాణం పనులు జరుగుతున్నాయని, రెండో దశలో చౌటుప్పల్ దగ్గర 10 టిఎంసీల సామర్థ్యంతో మరో రిజర్వాయర్‌ను నిర్మిస్తామన్నారు. అత్యవసర పరిస్థితుల్లో కృష్ణా నది నుంచి 12 టిఎంసీలు, గోదావరి నుంచి 12 టిఎంసీలు నీటిని తీసుకునేందుకు కూడా ఏర్పాట్లు చేశామని తెలిపారు. నగర తాగు నీటి అవసరాలకు సరిపడా 448 ఎంజిడిల (రోజుకు వాడే కొలమానం మిలియన్ గ్యాలన్ల) నీటిని ఇంటర్‌కనెక్టివిటీ గ్రిడ్ ద్వారా అందిస్తామన్నారు. నగరంలోని 21 లక్షల కుటుంబాలకు ఒక్కో వ్యక్తికి 150 లీటర్ల చొప్పున నీటిని అందించే ఏర్పాట్లు జరిగాయని తెలిపారు. అవసరాన్ని బట్టి అదనపు రిజర్వాయర్లు కూడా నిర్మిస్తామన్నారు. జలమండలికి 60 నుంచి 65 కోట్ల రూపాయలు త్రాగునీటి అవసరానికి వాడే విద్యుత్ వినియోగ బిల్లులకే ఖర్చవుతోందని, 40% నాన్ రెవెన్యూ వాటర్ (నీటి సరఫరా నష్టాలు) ఉన్నాయని తెలిపారు. ఇందుకోసం విద్యుత్ సబ్సిడీ ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నామన్నారు. మండలికి 2 వేల ఎకరాలు స్థలం ఉందని, సోలార్ ప్లాంట్ ఏర్పాటుచేసే విషయాన్ని ఆలోచిస్తున్నామన్నారు.

రిజర్వేషన్ల అంశం ఎన్నికల కమిషన్ దృష్టికి

మున్సిపాల్టీలు, కార్పొరేషన్లలో ఎస్‌సి, ఎస్‌టిలకు రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ల శాతం ప్రకారం సీట్ల కేటాయింపు అంశాన్ని ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకుపోతామని మంత్రి తెలిపారు. మండలిలో సభ్యులు డి.రాజేశ్వరరావు, సబావత్ రాములునాయక్ అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ సీట్ల రిజర్వేషన్ల కేటాయింపు రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో లేదన్నారు. ఎస్‌సి,ఎస్‌టిలకు చెందిన బ్యాక్‌లాగ్ పోస్టులు(గ్యాప్ నియామకాలు) నియామకాలు చేపడతామన్నారు. ఎస్‌సి,ఎస్‌టిల కోసం టెండర్ షెడ్యూల్ నిబంధనల్లో కూడా మార్పులు తెచ్చామన్నారు. నగరానికి 75 మినీ జెట్టింగ్ మిషన్లు తెచ్చామని వీటిని ఎస్‌సి, ఎస్‌టిలకే కేటాయించామన్నారు. మరో 75 మిషన్లు తేబోతున్నామని, వాటిని కూడా వారికే కేటాయిస్తామన్నారు. ఎన్‌ఎసి ద్వారా వారికి శిక్షణ ఇప్పించి ఉత్తమ పారిశ్రామికవేత్తలు తయారుచేస్తున్నామని తెలిపారు. రోడ్లపై విగ్రహాలను ఏర్పాటు చేయవద్దని సుప్రీంకోర్టు ఆదేశాలు ఉన్నాయని, కాబట్టి ఏర్పాటుకు అనుమతివ్వడం సాధ్యం కాదని స్పష్టం చేశారు.

డిసెంబర్ నాటికి ఇంటింటికి ఇంటర్‌నెట్ : రాష్ట్రంలో ఈ ఏడాది డిసెంబర్ నాటికి ఇంటింటికి ఇంటర్నెట్ సౌకర్యం కల్పిస్తామన్నారు. తాగునీరందించేందుకు (భగీరథ) కొత్తగా రాష్ట్రంలో 1.5 లక్షల కిలోమీటర్ల మేర పైప్‌లైన్ వేస్తున్నామని, దానితో పాటే ఆప్టిక్ ఫైబర్ కేబుళ్లను వేస్తున్నామని, 'టి-ఫైబర్' అనే ఈ ప్రాజెక్టు దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. దీనివల్ల రాష్ట్రంలోని దాదాపు కోటి కుటుంబాలకు ఇంటర్నెట్ సౌకర్యం కలుగుతుందని, 15 ఎంబిపిఎస్ వేగంతో ఇంటర్నెట్ సౌకర్యం లభిస్తుందన్నారు. ఆదివారం శాసనమండలిలో సభ్యులు ఎంఎస్ ప్రభాకర్‌రావు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ సాంకేతికరంగం కొత్త పుంతలు తొక్కుతున్న ఈ రోజుల్లో టీవీ ఒక మినీ కంప్యూటర్‌గా మారిపోయిందని, రాష్ట్రంలో టీవీ లేని ఇల్లు లేదన్నారు. టీవీల్లోనే ఇంటర్నెట్ కూడా ఉంటోందని, దీని ద్వారా ప్రజలు ఇంటి నుంచే వివిధ ధృవీకరణ పత్రాలు, బిల్లులు వంటి ఎన్నో పౌరసేవలను పొందే వీలు కలుగుతుందన్నారు. 'టి-సాట్' ద్వారా ప్రభుత్వం ఇప్పటికే 3 వేల పాఠశాలలకు డిజిటల్ (ఆన్‌లైన్) తరగతులు నిర్వహిస్తోందన్నారు. వివిధ ఛానళ్ల నిపుణులైన అధ్యాపకులతో ఎన్నో పాఠాలను బోధిస్తున్నాయన్నారు. డబ్బులుపెట్టి చదువుకోలేని పేదలకు ఉత్తమ బోధన అందుబాటులోకి వస్తోందని చెప్పారు. ప్రభుత్వం కూడా టీవీల ద్వారా అనుభవజ్ఞులైన ప్రొఫెసర్లతో బోధన అందించాలని నిర్ణయించిందన్నారు. ఇంటింటికీ ఇంటర్నెట్ ఉండడం వల్ల ఎలాంటి ఆరోగ్య సమస్యకైనా చక్కటి వైద్యం, నాణ్యమైన మందులు 'టెలి మెడిసిన్' విధానం ద్వారా అందుబాటులోకి వస్తుందన్నారు. ప్రభుత్వ సంస్థలకు 1 జిబి డాటా ఉచితంగా అందిస్తామన్నారు. ప్రభుత్వ సంస్థల సేవలు కూడా మెరుగుపడతాయని చెప్పారు. చాలా గ్రామాల్లో నెట్ లేనందున అక్కడ ప్రభుత్వ కార్యాలయాల్లో ఆన్‌లైన్ కార్యక్రమాలు కుంటుపడుతున్నాయని, ప్రస్తుతం నాలుగు గ్రామాల్లో రూ. 13 కోట్లతో టెక్నాలజీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం ఏర్పాటుచేశామని, పనిచేసే తీరు, ఉపయోగాలు తెలుసుకోవచ్చన్నారు. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన ఐటి కాంగ్రెస్‌కు వచ్చిన కేంద్ర ఐటిశాఖ మంత్రి వీటిని పరిశీలించారన్నారు. 'టి-ఫైబర్' ఏర్పాటుకు రూ. 5,050 కోట్లు ఖర్చవుతోందని పదేపదే తవ్వకాల పని లేకుండా ఒకే సారి పైప్‌లైన్ కోసం తవ్విన దానిలోనే కేబుల్‌ను ఏర్పాటు చేయడం వల్ల రూ. 1,225 కోట్లు ప్రభుత్వానికి ఆదా అయిందని తెలిపారు.

వలసలు వాపస్

(మొదటిపేజీ తరువాయి)

బిజెపి నేత కిషన్ రెడ్డి తట్టుకోలేక పోతున్నారన్నారు. సాగునీటి ప్రాజెక్టులను అడ్డుకునేందుకు కాంగ్రెస్ నేతలు కోర్టులు, ట్రిబ్యునళ్ళలో పిటిషన్లు వేస్తున్నారని, మహబూబ్‌నగర్ కాంగ్రెస్ నేత హర్షవర్ధన్ రెడ్డి గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేసు వేసిన విషయాన్ని గుర్తు చేశారు. అయినా తమ ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రతి ఎకరాకు నీరందిస్తుందని తెలిపారు.


అచ్చంపేటకు సాగునీటిని అందిస్తాం : అచ్చంపేట నియోజకవర్గంలోని చంద్రసాగర్ కాల్వను త్రవ్వే ప్రతిపాదన ఉందని, లిఫ్ట్ ద్వారా అమ్రాబాద్‌కు నీళ్లిస్తామని మంత్రి తెలిపారు. డిండి ఎత్తిపోతల ద్వారా నీళ్లు అందించే విషయం కూడా పరిశీలనలో ఉందని, దీనికి సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక తయారీ ప్రస్తుతం తుదిదశలో ఉందన్నారు. ఉప్పునూతల, అచ్చంపేట మండలాల్లో ని 15 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో 70 వేల ఎకరాలకు నీళ్లిచ్చామని శాసనసభ్యుడు మర్రి జనార్ధన్ రెడ్డి జల విజయయాత్ర పేరిట పాదయాత్ర చేశారని పేర్కొన్నారు నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో సాగునీటి కోసం ఆయన చేసిన కృషిని మంత్రి కొనియాడారు.

చూతము రారండి

(మొదటిపేజీ తరువాయి)

హాజరయ్యే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఆర్‌టిసి ఆధ్వర్యంలో భక్తుల కోసం 600 బస్సులను తిప్పుతున్నారు. ఎండతీవ్రతను దృష్టిలో పెట్టుకుని భక్తులకు మంచినీటి, మజ్జిక వసతి కల్పిస్తున్నారు. ముఖ్యమంత్రి రాకను దృష్టిలో పెట్టుకుని గట్టి పోలీస్ బందో బస్తు ఏర్పాటు చేశారు. సుమారు 2000 మంది పోలీసులు సీతారాముల కళ్యాణానికి విధులు నిర్వహిస్తున్నారు. జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు, ఎస్పి అంబర్ కిషోర్ ఝా, సబ్ కలెక్టర్ పమీలా సత్పథి, ఏఎస్పి సంగ్రామ్ సింగ్ పాటిల్, జాయింట్ కలెక్టర్ రామ్ కిషన్‌లు ఇప్పటికే పెళ్లి పనులను పర్యవేక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు.





మృత్యు ఆటో

(మొదటిపేజీ తరువాయి)

తెలుసుకున్న ఐదుగురు ఈతగాళ్లు నలుగురి ప్రాణాలను కాపాడారు. అందులో ముగ్గురు మహిళలు, మరో వ్యక్తితో పాటు నెలల పాప ఉన్నారు. వారిని వెంటనే ఆసుపత్రికి తరలించారు. ఈతగాళ్ళు వచ్చే వరకు ఆ నలుగురు బావిలో ఉన్న ఇనుప పైపుని గట్టిగా పట్టుకుని ఉన్నారన్నారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని బావిలోని మృతులను బయటికి తీయడానికి ముమ్మర చర్యలు చేపట్టారు. హెచ్‌సిసికి సంబంధించిన క్రేన్ సహాయంతో బావిలో పడ్డ ఆటోను బయటకు వెలికితీశారు. మరో రెండు మృతదేహాల కోసం చుట్టూ ప్రక్కల ఉన్న రైతుల పొలాల్లో బోరుపైపులను తెప్పించి నీటిని బయటకు పంపుతున్నారు. చనిపోయిన వారిలో ఆరుగురు చిన్న పిల్లలున్నారు.

సిఎం కెసిఆర్ తీవ్ర దిగ్భ్రాంతి

ఈ ఘటన సమాచారం తెలుసుకున్న సిఎం కెసిఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి బాధిత కుటుంబాలను ఆదుకోవాల్సిన అవసరాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. మృతుల కుటుంబాలకు దహన సంస్కారాల కోసం 10వేల రూపాయల చొప్పన తన సొంత డబ్బులను అందజేశారు. సంఘటన స్థలానికి హుటాహుటిన చేరుకున్న జిల్లా కలెక్టర్ రామ్మోహన్‌రావు, పోలీస్ కమీషనర్ కార్తీకేయ సహాయక చర్యలను చేపట్టారు. ప్రమాదానికి గల కారణాలను తెలుసుకుని విచారం వ్యక్తం చేశారు. ఈ ప్రమాదం ఆటోడ్రైవర్ నిర్లక్ష్యంతో జరిగినట్లుగా గుర్తించారు.

నిబంధనలు ఉల్లంఘించే వాహనదారులపై కఠిన చర్యలు : మంత్రి మహేందర్‌రెడ్డి

నిజామాబాద్ జిల్లా ముప్కాల్ వద్ద చోటు చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదం ఘటనపై రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పి.మహేందర్ రెడ్డి దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. నిర్లక్ష్యం, వేగంతో వాహనాలు నడపడం వల్లనే ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. అక్రమంగా, ఓవర్ లోడ్‌తో తిరిగే వాహనదారులపై కఠినంగా వ్యవహరించాలని మంత్రి మహేందర్ రెడ్డి రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని ఆయన అన్నారు.

ముషీరాబాద్‌లో బిజెపి, టిఆర్ఎస్‌ల ప్రోటోకాల్ రగడ



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రులు కెటిఆర్, నాయిని, ఎమ్మెల్యే లక్ష్మణ్, మేయర్ రామ్మోహన్, జిహెచ్ఎంసి కమిషనర్ జనార్ధన్‌రెడ్డి తదితరులు, చొక్కా గల్లాలను పట్టుకుని వాగ్వివాదానికి దిగిన టిఆర్ఎస్, బిజెపి నాయకులు శ్రీనివాస్, రాంరెడ్డి

- సిఎం కెటిఆర్, పిఎం కెసిఆర్ అంటూ... సిఎం లక్ష్మణ్ అంటూ ఇరుపార్టీల నేతల నినాదాలు
- ముషీరాబాద్‌లో ప్రోటోకాల్ విషయంలో తలెత్తిన వివాదం

మన తెలంగాణ /హైదరాబాద్/ముషీరాబాద్ : ముషీరాబాద్ నియోజకవర్గంలోని ఆదివారం జరిగిన పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనల్లో టిఆర్ఎస్, బిజెపి పార్టీల నేతల మధ్య వివాదం చెలరేగింది. స్వయంగా శంకుస్థాపనలకు హాజరైన మంత్రులు కెటిఆర్, నాయిని నర్సింహారెడ్డి, ఎమ్మెల్యే లక్ష్మణ్, నగర మేయర్ బొంతు రామ్మోహన్, జిహెచ్ఎంసి కమిషనర్ జనార్ధన్‌రెడ్డిల సమక్షంలో ఈ రగడ జరిగినా వారెవరూ పట్టించుకోలేదు. ఒక స్థాయిలో టిఆర్ఎస్ నాయకుడు నేత శ్రీనివాస్, బిజెపి నాయకులు రాంరెడ్డిలు దుర్భాషలాడుతూ ఇరు వర్గాల వారు దాడులకు దిగారు. పిఎం కెసిఆర్...సిఎం కెసిఆర్ అని టిఆర్ఎస్ నాయకులు, సిఎం లక్ష్మణ్ అంటూ బిజెపి నేతలు పెద్ద నినాదాలు చేయడంతో ఆంధ్ర మహిళా ఆసుపత్రి ప్రాంతమంతా గందరగోళంగా తయారైంది. అదేమి పట్టించుకోకుండా మంత్రులు శంకుస్థాపనలు నిర్వహిస్తూనే ముందుకు సాగారు. స్థానిక ఎమ్మెల్యే లక్ష్మణ్ పేరు శంకుస్థాపన శిలాఫలకంలో చివరగా పెట్టడం, ఎమ్మెల్సీ రాంచందర్ రావు పేరు లేకపోవడంతో బిజెపి నేతలు, కార్యకర్తలు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. తొలుత ఈ రగడ ముషీరాబాద్ చేపల మార్కెట్ వద్ద ప్రారంభమై రాంనగర్ చౌరస్తాలో పెరిగగా, ఆంధ్ర మహిళా ఆసుపత్రి వద్ద ఇరు వర్గాల ఆధిపత్య పోరు, విభేదాలు తీవ్ర స్థాయిలో పెరిగిపోయాయి. అక్కడ నుంచి నెహ్రూనగర్‌లో జరిగిన కమ్యూనిటీహాల్ వద్ద కూడా బిజెపి నాయకులు శివాజి, టీఆర్ఎస్ నాయకుడు ప్రకాష్‌గౌడ్‌లకు మధ్య గొడవ జరిగింది. ఒక దశలో దాడికి దిగారు.

అంతకుముందు ముషీరాబాద్ నియోజకవర్గంలో 57.63 కోట్ల రూపాయిల విలువైన అభివృద్ధి పనులను రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కె.టి.రామారావు ఆదివారం శంకుస్థాపన చేశారు. రాష్ట్ర హోమ్ శాఖ మంత్రి నాయిని నర్సింహారెడ్డి, మేయర్ బొంతు రామ్మోహన్, ఎంపీ బండారు దత్తాత్రేయ, ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మణ్, మేయర్ బొంతు రామ్మోహన్, డిప్యూటీ మేయర్ బాబా ఫసియోద్దీన్, జీహెచ్ఎంసీ కమీషనర్ జనార్ధన్ రెడ్డి, స్టాండింగ్ కమిటీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, గాంధీనగర్, కవాడిగూడ డివిజన్ల కార్పొరేటర్లు ముఠా పద్మ, లాస్యనందిత, జలమండలి ఎండీ దాన కిషోర్‌లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

తల్లిని కాపాడబోయి కూతురు మృతి

మన తెలంగాణ/ కమ్మర్‌పల్లి (నిజామాబాద్ జిల్లా) : తల్లిని కాపాడబోయి కూతురు ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందిన సంఘటన ఆదివారం కమ్మర్‌పల్లి మండలంలో జరిగింది. ఎస్ఐ మురళి తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. జగిత్యాల జిల్లా మేడిపల్లి మండ లం దమ్మన్నపేట గ్రామానికి చెందిన ఆలకుంట లింగవ్వ, మల్లయ్య దంపతులు తమ రెండో కూతురు కథలాపూర్ మండలం దూంపేట గ్రామానికి చెందిన బోదాసు లావణ్యకు గత నెల రోజుల నుంచి అనారోగ్యానికి గురైంది. భర్త వెంకటి విదేశాల్లో ఉండడంతో తమ కూతురి ఆరోగ్యం నయం చేయడానికి జిల్లాలోని కమ్మర్‌పల్లి మండలం హాసాకొత్తూర్ గ్రామానికి చెందిన ద్యావతి లింగం దగ్గరకు వెళ్లారు. లావణ్య ఆరోగ్యం కోసం క్షుద్ర పూజ చేస్తే ఆరోగ్యం బాగుపడుతుందని చెప్పగా లింగవ్వ, మల్లయ్య దంపతులిద్దరు కలిసి తమ కూతురు లావణ్యను తీసుకొని ఆదివారం ఉదయం ద్యావతి లింగం వద్దకు వెళ్లారు. ఆయన స్థానిక పాత చెరువు వద్దకు తీసుకెళ్లి పూజ చేసి తల్లీ కూతుళ్లను స్నానం చేసి రమ్మని చెప్పగా తల్లి కూతురు కలిసి చెరువు వద్దకు వెళ్లారు. తల్లి మొదట చెరువులో దిగగా ప్రమాదవశాత్తు నీళ్లలో పడగా లావణ్య వెంటనే తల్లిని బయటకు లాగింది. ఈ క్రమంలో లావణ్య కాలు జారి చెరువులో పడిపోయింది. లింగవ్వ కేకలు వేయగా కొద్ది దూరంలో ఉన్న భర్త మల్లయ్యను పిలిచింది. చెరువులో పడిన కూతురిని బయటకు తీశారు. 108 అంబులెన్సుకు సమాచారం అందించగా, పరిశీలించగా అప్పటికే చనిపోయిందని తెలిపారు. ద్యావతి లింగంపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని తల్లి లింగవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామన్నారు.

మాజీ ఎఎస్ఐ బొబ్బల మోహన్‌రెడ్డి కేసులో మరో సంచలనం

కోర్టు వద్ద హోటల్‌లో బంధువులతో ములాఖత్ ?

మన తెలంగాణ/కరీంనగర్ క్రైం : రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన మాజీ ఎ.ఎస్.ఐ బొబ్బల మోహన్‌రెడ్డి కేసులో మరో సంచలనం బయటపడింది. కోర్టుకు అతి సమీపంలోనే ఉన్న ఓ హోటల్‌లో మోహన్‌రెడ్డి తన బంధువులతో ములాఖత్ విడియో వాట్సాప్‌లో చెక్కర్లు కొడుతోంది. అంతేకాకుండా ఆయన ములాఖత్‌కు పోలీసులే ప్రత్యక్ష సాక్షులుగా ఉండటం మరో విశేషం. జిల్లా కేంద్రానికి చెందిన మాజీ ఎఎస్ఐ బొబ్బల మోహన్‌రెడ్డి అక్రమ వడ్డీ వ్యాపారం కేసులో అరెస్టయి ఏడాదిగా జైలు జీవితం అనుభవిస్తున్న విషయం తెలిసిందే. ప్రసాదరావు ఆత్మహత్యతో వెలుగుచూసిన మోహన్‌రెడ్డి అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగులోనికి రాగా ప్రస్తుతం అతని మీద 45 కేసుల వరకు నమోదయ్యాయి. వాటిలో జిల్లా జైలులో అండర్ ట్రయల్ ఖైదీగా శిక్షను అనుభవిస్తున్న అతనికి జైలు సూపరింటెండెంట్ కార్యాలయంలోనే ఆయన కుటుంబసభ్యులతో ములాఖత్ ఏర్పాటు చేయడం అప్పట్లో సంచలనం రేకెత్తించింది. విచారణ జరిపిన జైళ్ళశాఖ ఉన్నతాధికారులు స్థానిక జైలు సూపరింటెండెంట్ శివకుమార్‌పై శాఖపరమైన చర్యలు తీసుకుంటూ ఆయనను బదిలీ చేసిన విషయం తెలిసిందే. ఆ తరువాత మోహన్‌రెడ్డిని వరంగల్ సెంట్రల్ జైలుకు తరలించగా ఆయన అక్కడ ఆత్మహత్యకు ప్రయత్నించినట్లు అప్పట్లో ప్రచారం జరిగింది. ఈ క్రమంలోనే మోహన్‌రెడ్డిని కేసులకు సంబంధించి కోర్టుకు హాజరుకావలసి ఉండగా ఈనెల 21న ఆయన కరీంనగర్ కోర్టుకు హాజరయ్యారు. వెంట వచ్చిన ఎస్కార్ట్ పోలీసులే మోహన్‌రెడ్డిని అతని బంధువులు, కుటుంబసభ్యులతో కోర్టు ఎదుట ఉన్నటువంటి హోటల్‌లో ములాఖత్‌కు ఏర్పాటు చేసినట్లు హోటల్ సిసి కెమెరాల్లో రికార్డయింది. మోహన్‌రెడ్డి తన బంధువులతో 23 నిమిషాల పాటు ముచ్చటించాడు. అంతేకాదు ఆ సమయంలో మోహన్‌రెడ్డి టేబుల్‌పై నుంచి నోట్ల కట్టలో లేక ఇంకేమిటో కాని ఓ వ్యక్తి వాటిని తీసుకుని జేబులో పెట్టుకోవడం కూడా కనిపించింది. మోహన్‌రెడ్డి టేహన్‌రెడ్డి వద్ద ఉన్నటువంటి కట్ట ను జేబులో పెట్టుకున్న వ్యక్తి ఓ పాత్రికేయుడని తెలిసింది. అతనికి మోహన్‌రెడ్డికి ఉన్న సంబంధం ఏమిటనేది మాత్రం తెలియరాలేదు. ములాఖత్‌కు అనుమతించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని లోక్‌సత్తా ఉద్యమ నాయకులైన శ్రీనివాస్ డిమాండ్ చేస్తున్నారు. ఆదివారం ఈ వీడియో పుటేజ్‌లు బయటపడగా మోహన్‌రెడ్డి బాధితుల సంఘం, లోక్‌సత్తా ఉద్యమ సంస్థ నాయకులు సంయుక్త పత్రికా ప్రకటనను విడుదల చేశారు. మోహన్‌రెడ్డితో కుమ్మక్కై అతని వద్ద నుండి డబ్బులు తీసుకునే పోలీసులు ములాఖత్ ఏర్పాటు చేశారని బాధితుల సంఘం అధ్యక్షుడు ముస్కు మహేందర్‌రెడ్డి, లోక్‌సత్తా బాధ్యుడు శ్రీనివాస్‌లు పేర్కొన్నారు. వారిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

యువ రైతు ఆత్మహత్య

మన తెలంగాణ/ హాలియా : అనుముల మండలం కొట్టాల గ్రామానికి చెందిన పిట్టల ఉపేందర్ (32) యువ రైతు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. బంధువులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఉపేందర్ తనకున్న 1.10 గుంటల భూమితో పాటు మరో మూడెకరాల పొలాన్ని కౌలుకు తీసుకొని సాగు చేశాడు. వర్షాభావంతో పొలం సాగు కాకపోవడంతో రూ.5 లక్షల అప్పును ఎలా తీర్చాలో తెలియక ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తునన్నట్లు ఎస్ఐ తెలిపారు.

పాత కక్షలతో ఒకరి హత్య

మనతెలంగాణ / సిరిసిల్ల : రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం కోరుట్లపేటలో ఆదివారం రాత్రి పాతకక్షలతో కొందరు వ్యక్తులు సదిమెల కాశయ్య (55) ను గొంతుకోసి హతమార్చారు. కోరుట్లపేటకు చెందిన సదిమెల కాశయ్యను అదే గ్రామానికి చెందిన మోకెనపల్లి శ్రీనివాస్ పాతకక్షలతో ఆదివారం రాత్రి గొంతుకోసి హతమార్చి పోలీసులకు లొంగి పోయాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఫారం-ఎఫ్
జిల్లా కలెక్టర్ ద్వారా ప్రకటన
రూల్ 7 (సి)ను చూడండి

జిల్లా కలెక్టర్ నోటిఫికేషన్ నం. జ1/92/2018, తేది: 24.03.2018

ఇందుమూలముగా జారీ చేసిన నోటిఫికేషన్‌నం. జ1/92/2018, తేది: 14.01.2018, 26.02.2018 & 28.02.2018న జారీ చేసిన ప్రకటనను ఆంధ్రప్రభ, ఆంధ్రభూమి, ఆంధ్రజ్యోతి, ఈనాడు & ఈనాడు, సాక్షి మొ॥గు॥ తెలుగు దినపత్రికలలో తేది: 02.02.2018, 04.03.2018 మరియు 21.03.2018న ప్రచురించిన ప్రకారం చందన్‌వెల్లి గ్రామం షాబాద్ మండలంలోని టిఎస్ఐఐసి ప్రాజెక్టు కొరకు ప్రజాప్రయోజనార్థం భూమిని సేకరించదమైనది.

సదరు నోటిఫికేషనుకు స్పందిస్తూ ఈ క్రింద తెలిపిన ప్రభావితవ్యక్తులు (భూమి యజమానులు మరియు ఇతరులు) చర్చల ద్వారా వారి ఫిర్యాదులను నివృత్తి చేసుకొనుటకు ముందుకొచ్చెను. అట్టి ప్రభావిత వ్యక్తుల వివరములు ఈ క్రింది విధముగా

చందన్‌వెల్లి గ్రామం, షాబాద్ మండలం

క్ర. సం.	భూయజమాని పేరు & చిరునామా	సర్వే నం.	(ఎ.గుం.) విస్తీర్ణం	రిమార్కులు
1.	అల్లావాడ నర్సింహా రెడ్డి తండ్రి పాపి రెడ్డి	190	3.35	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
2.	1. కావలి మల్లమ్మ భర్త బాలయ్య		2.00	
	2. కావలి కిష్టయ్య & (3) ఇతరులు తండ్రి వెంకటయ్య		2.00	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
	3. కావలి భారతమ్మ భర్త నారాయణ	190	2.00	
	4. కావలి లక్ష్మమ్మ భర్త నర్సింహులు		2.00	
3.	1. కొత్తూరు ఎల్లయ్య తండ్రి రామయ్య		1.06	
	2. కొత్తూరు మనమ్మ భర్త పెంటయ్య	190	1.06	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
	3. కొత్తూరు చంద్రయ్య తండ్రి రామయ్య		2.00	
4.	శ్రీమతి దాకలి లక్ష్మమ్మ భర్త చెన్నయ్య	190	5.00	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
5.	ఫకీర్ పాషా తండ్రి అహ్మద్ షా	190	2.00	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
6.	1. మ్యాదరి పోచయ్య తండ్రి ఎల్లయ్య	190	3.00	
	2. మ్యాదరి రాములు తండ్రి ఎల్లయ్య		2.00	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
7.	ఎండి. ఇమాం తండ్రి అజీజ్ మియా	190	5.00	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
8.	1. మహమ్మద్ వహ్వద్ తండ్రి యుసూఫ్		1.27	
	2. ఎండి జాఫర్	190	1.27	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
	3. ఎండి. సాదిక్		1.26	
9.	1. మ్యాదరి అనుసూజ భర్త నర్సింహులు		3.00	
	2. మ్యాదరి వెంకటయ్య తండ్రి శంకరయ్య	190	3.00	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
	3. మ్యాదరి అంజమ్మ భర్త అంజయ్య		3.00	
10.	1. గాదీల అనంతమ్మ భర్త లక్ష్మయ్య	190	3.20	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
	2. గాదీల కృష్ణయ్య తండ్రి లక్ష్మయ్య			
11.	1. గాదీల జంగయ్య తండ్రి సాయన్న	190	3.10	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
	2. గాదీల నర్సింలు తండ్రి రామయ్య		3.10	
12.	గుదాల అంజమ్మ భర్త చంద్రయ్య	190	4.00	ప్రభుత్వ అసైన్డ్ భూమి
13.	మ్యాదరి సుక్కమ్మ భర్త బుగ్గయ్య	190	3.00	ప్రభుత్వ అసైన్డ్ భూమి
14.	1. గుడిసె లింగయ్య తండ్రి సాయన్న	190	2.18	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
	2. గుడిసె బాలయ్య తండ్రి వెంకయ్య		2.17	
15.	బోడ వెంకటయ్య తండ్రి పెంటయ్య	190	0.39	ప్రభుత్వ అసైన్డ్ భూమి
16.	బోడ సవర్ణ భర్త శ్రీనివాస్	190	0.37	ప్రభుత్వ అసైన్డ్ భూమి
17.	బోడ మంజుల భర్త మనయ్య	190	0.22	ప్రభుత్వ అసైన్డ్ భూమి
18.	1. బోడ పెద్ద వెంకటయ్య తండ్రి పెంటయ్య		1.00	
	2. బోడ సువర్ణ భర్త శ్రీనివాస్	190	1.00	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
	3. బోడ మంజుల భర్త మనయ్య		1.00	
19.	1. బోడ చెన్నమ్మ భర్త బాలయ్య		1.00	
	2. బోడ లావణ్య భర్త వెంకటయ్య	190	1.00	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
	3. బోడ నర్సింహులు తండ్రి బాలయ్య		1.00	
20.	బోడ లావణ్య భర్త వెంకటయ్య	190	0.38	ప్రభుత్వ అసైన్డ్ భూమి
21.	బోడ సత్తయ్య తండ్రి బాలయ్య	190	1.38	ప్రభుత్వ అసైన్డ్ భూమి
22.	1. మ్యాదరి చంద్రమ్మ భర్త చంద్రయ్య		0.39	
	2. మ్యాదరి అడివయ్య తండ్రి బాలయ్య	190	0.39	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
	3. మ్యాదరి చెన్నయ్య తండ్రి బాలయ్య		0.38	
23.	1. దాకలి సత్తయ్య తండ్రి బాలయ్య		1.00	
	2. దాకలి శంకరయ్య తండ్రి వెంకయ్య		1.00	
	3. దాకలి రమేష్ తండ్రి శ్రీశైలం		1.00	
	4. మహేశ్వరి తండ్రి శ్రీశైలం	190	1.00	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
	5. దాకలి చంద్రకళ భర్త రామస్వామి		1.00	
	6. దాకలి లలిత భర్త కృష్ణ		1.00	
	7. దాకలి అంతమ్మ భర్త లేట్ రామయ్య		1.00	
	8. దాకలి బాలమ్మ భర్త మల్లయ్య		1.00	
24.	1. గుడిసె బిక్షపతి తండ్రి పెంటయ్య	190	1.20	
	2. గుడిసె పోచమ్మ భర్త పెంటయ్య		1.20	ప్రభుత్వ అసైన్డ్ భూమి
25.	1. సకినాల నర్సింప తండ్రి విఠలయ్య		1.27	
	2. సకినాల వెంకటయ్య తండ్రి విఠలయ్య	190	1.27	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
	3. సకినాల యాదయ్య తండ్రి విఠలయ్య		1.26	
26.	సకినాల లక్ష్మమ్మ భర్త చంద్రయ్య	190	1.00	ప్రభుత్వ అసైన్డ్ భూమి
27.	సకినాల భారతమ్మ భర్త లింగయ్య	190	2.00	ప్రభుత్వ అసైన్డ్ భూమి
28.	1. బత్తిగారి బుగ్గరాములు తండ్రి నారాయణ	190	1.23	
	2. బత్తిగారి అడివయ్య తండ్రి నారాయణ		2.00	ప్రభుత్వ అసైన్డ్ భూమి
29.	నీరటి పోచయ్య తండ్రి ఎల్లయ్య	190	1.10	ప్రభుత్వ అసైన్డ్ భూమి
30.	1. పిడికిరాళ్ళ యాదమ్మ భర్త వెంకటయ్య	190	2.00	
	2. పిడికిరాళ్ళ మల్లేష్ తండ్రి రామయ్య		2.00	ప్రభుత్వ అసైన్డ్ భూమి
31.	1. మహమ్మద్ జహంగీర్ తండ్రి కరీం	190	2.00	
	2. మహమ్మద్ సలీం తండ్రి జహంగీర్		2.00	ప్రభుత్వ అసైన్డ్ భూమి
32.	1. వడ్ల పార్వతమ్మ భర్త శంకరయ్య	190	1.20	
	2. వడ్ల మల్లేష్ తండ్రి శంకరయ్య		1.20	ప్రభుత్వ అసైన్డ్ భూమి
33.	1. వడ్ల పద్మమ్మ భర్త వెంకటచారి	190	1.20	
	2. వడ్ల రాఘవా చారి తండ్రి వెంకటచారి		1.20	ప్రభుత్వ అసైన్డ్ భూమి
34.	లంబాడి దాంద్రు తండ్రి పాండు	190	5.00	ప్రభుత్వ అసైన్డ్ భూమి
35.	వడ్డె రాములమ్మ భర్త వెంకటయ్య	190	2.20	ప్రభుత్వ అసైన్డ్ భూమి
36.	బేగరి జంగయ్య తండ్రి శాంతయ్య	190	1.05	ప్రభుత్వ అసైన్డ్ భూమి
37.	బేగరి రామయ్య తండ్రి శాంతయ్య	190	0.39	ప్రభుత్వ అసైన్డ్ భూమి
38.	బేగరి లక్ష్మయ్య తండ్రి శాంతయ్య	190	1.12	ప్రభుత్వ అసైన్డ్ భూమి
39.	బేగరి అంజయ్య తండ్రి శాంతయ్య	190	1.30	ప్రభుత్వ అసైన్డ్ భూమి
40	వడ్ల యాదమ్మ భర్త మురళి	190	5.00	ప్రభుత్వ అసైన్డ్ భూమి
41	1. కొలన్ శ్రీలత భర్త ప్రభాకర్ రెడ్డి		5.00	
	2. కొలన్ ప్రభాకర్‌రెడ్డి తండ్రి నర్సింహారెడ్డి	190	3.00	ప్రభుత్వ అసైన్డ్ భూమి
42	1. మహమ్మద్ అన్వర్‌ఖాన్ తండ్రి షంషీర్‌ఖాన్	190	4.22	ప్రభుత్వ అసైన్డ్ భూమి
43	పంతులు రాంచందర్ తండ్రి పరందాములు	190	1.12	ప్రభుత్వ అసైన్డ్ భూమి
44	వడ్డె నర్సింములు తండ్రి ఎల్లయ్య	190	2.20	ప్రభుత్వ అసైన్డ్ భూమి
45	బత్తిగారి అంతయ్య తండ్రి జంగయ్య	190	1.06	ప్రభుత్వ అసైన్డ్ భూమి
46	1. మ్యాదరి మనమ్మ భర్త జంగయ్య		1.08	
	2. మ్యాదరి పెంటయ్య తండ్రి ముత్తయ్య	190	1.08	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
	3. మ్యాదరి బాలయ్య తండ్రి ముత్తయ్య		1.07	
47	బోడ సత్తయ్య తండ్రి బాలయ్య	190	1.29	
	బోడ నర్సింములు తండ్రి బాలయ్య		1.29	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
48	బోడ వెంకటయ్య తండ్రి పెంటయ్య	190	0.39	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
49	కుత్తాల పెంటమ్మ భర్త ఎల్లయ్య	190	5.07	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
50	బోడ నర్సింములు తండ్రి బాలయ్య	190	1.04	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
51	బజారు భీములు తండ్రి జంగయ్య	190	2.00	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
52	అప్పలి వసంత భర్త వెంకటయ్య (తండ్రి బజార్ రామచంద్రయ్య)	190	2.00	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
53	1. బజారు భాగ్య భర్త బాలకృష్ణయ్య		1.00	
	2. బజారు రవి తండ్రి బాలకృష్ణయ్య	190	1.00	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
	3. బజారు జంగమ్మ భర్త బాలకృష్ణయ్య		1.00	
54	తొంట జంగమ్మ భర్త నర్సింములు	190	1.20	ప్రభుత్వ అసైన్డ్ భూమి
55	కొంగర బాలమ్మ భర్త ఎల్లయ్య	190	1.20	ప్రభుత్వ అసైన్డ్ భూమి
56	తొంట సత్తయ్య తండ్రి రామయ్య	190	4.00	ప్రభుత్వ అసైన్డ్ భూమి
57	1. తొంట కృష్ణయ్య తండ్రి వెంకయ్య	190	2.00	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
	2. తొంట యాదమ్మ భర్త అంజయ్య		2.00	
58	ఎండి. సల్లాం తండ్రి జహంగీర్	190	2.00	ప్రభుత్వ అసైన్డ్ భూమి
59	దాకలి పార్వతమ్మ భర్త మొగులయ్య	190	2.36	ప్రభుత్వ అసైన్డ్ భూమి
60	దాకలి అంజమ్మ భర్త సత్తయ్య	190	1.27	ప్రభుత్వ అసైన్డ్ భూమి
61	1. లంబాడి చంద్రు తండ్రి పొత్య		1.27	
	2. లంబాడి వాలి భర్త సంజు	190	1.27	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
	3. లంబాడి దావలి భర్త హన్మంతు		1.26	
62	1. లంబాడి లక్ష్మణ్ తండ్రి గోపాల్	190	2.20	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
	2. లంబాడి కిషన్ తండ్రి గోపాల్		2.20	
63	కమ్మరి రమణయ్య తండ్రి వెంకన్న	190	4.39	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
64	1. తొంట రామచందర్ తండ్రి రామయ్య	190	3.20	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
	2. వెంకటయ్య తండ్రి రామయ్య		3.20	
65	కదిగారి యాదమ్మ తండ్రి పోచయ్య	190	3.00	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
66	అనెగల్ల జంగయ్య తండ్రి రామయ్య	190	3.00	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
67	అనెగాల మల్లేష్ తండ్రి వెంకటయ్య	190	3.00	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
68	ఎర్రగడ్డ బాలామణి భర్త సాయన్న	190	1.00	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
69	తొంట రాములమ్మ భర్త మానయ్య	190	3.00	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
70	కుతాల పెద్ద నర్సింములు తండ్రి వెంకయ్య	190	5.00	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
71	తొంట రాములు తండ్రి రామయ్య	190	2.35	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
72	1. కశిరెడ్డి రాంరెడ్డి తండ్రి రంగారెడ్డి	190	2.00	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
	2. కశిరెడ్డి మహిపాల్‌రెడ్డి తండ్రి రాంరెడ్డి		2.00	
73	కొలన్ నరసింహ రెడ్డి తండ్రి రాంరెడ్డి	190	4.08	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
74	కొలన్ ముత్తారెడ్డి తండ్రి సత్తి రెడ్డి	190	4.00	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
75	కొలన్ బల్వత్ రెడ్డి తండ్రి వెంకట్‌రెడ్డి	190	5.00	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
76	1. కొలన్ బోజిరెడ్డి తండ్రి హన్మంత్ రెడ్డి		1.10	
	2. కొలన్ కలమ్మ భర్త శ్రీనివాస్‌రెడ్డి	190	1.10	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
	3. కొలన్ బాల్‌రెడ్డి తండ్రి హన్మంత్‌రెడ్డి		1.10	
	4. కొలన్ ప్రభాకర్‌రెడ్డి తండ్రి హన్మంత్‌రెడ్డి		1.10	
77	కొలన్ రాంచంద్రారెడ్డి తండ్రి హన్మంత్‌రెడ్డి	190	4.01	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
78	1. కుత్తాల నాగయ్య తండ్రి లాలయ్య		5.00	
	2. కుత్తాల నార్సింములు తండ్రి లాలయ్య		3.20	
	3. కుత్తాల నారాయణ తండ్రి లాలయ్య	190	3.20	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
	4. కుత్తాల సత్తమ్మ భర్త లేట్ పెంటయ్య		2.00	
	5. కుత్తాల బుగ్గమ్మ భర్త లేట్ పెంటయ్య		1.20	
79	బైండ్ల రామచంద్రయ్య తండ్రి బాలయ్య	190	3.00	ప్రభుత్వ అసైన్డ్ భూమి
80	1. బైండ్ల రామయ్య తండ్రి వెంకయ్య		3.00	
	2. బైండ్ల లక్ష్మమ్మ భర్త రామచంద్రయ్య	190	3.00	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
	3. బైండ్ల వెంకటయ్య తండ్రి రామయ్య		4.31	
81	తలారి లక్ష్మమ్మ భర్త బాల్‌రాజ్	190	2.10	ప్రభుత్వ అసైన్డ్ భూమి
82	బోనాల నర్సింములు తండ్రి పుల్లయ్య	190	2.30	ప్రభుత్వ అసైన్డ్ భూమి
83	1. బోనాల సత్యమ్మ భర్త పోచయ్య		1.17	
	2. బోనాల కృష్ణయ్య తండ్రి జంగయ్య		1.16	
	3. బోనాల వెంకటేష్ తండ్రి రామయ్య	190	1.16	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
	4. బోనాల వెంకటయ్య తండ్రి పోచయ్య		1.16	
	5. బోనాల మనెమ్మ భర్త నర్సింములు		1.16	
84	పొలారం మల్లయ్య తండ్రి లేట్ మల్లయ్య	190	4.30	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
85	మహమ్మద్ వహీద్‌అలీ తండ్రి మహమ్మద్ అలీ రైట్ పర్ ఎల్ఆర్ఎస్	190	2.00	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
86	దాకలి అంజయ్య తండ్రి బాలయ్య	190	4.00	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
87	1. ముదావత్ లక్ష్మణ్ తండ్రి రాగూర్	190	1.30	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
	2. ముదావత్ కిషన్ తండ్రి రాగూర్		1.30	
88	దాకలి అనుసుజ భర్త లక్ష్మయ్య	190	0.23	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
89	పటాయ కిషన్ తండ్రి పెద్ద రాగ్య	190	1.18	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
90	పట్లావత్ లక్ష్మణ్ తండ్రి గోపాల్	190	0.22	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
91	1. పంతులు జనార్ధన్ తండ్రి యాదగిరి		1.12	
	2. పంతులు అనంతం తండ్రి యాదగిరి		1.12	
	3. పంతులు హరిచరన్ తండ్రి యాదగిరి	190	1.12	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
	4. పంతులు కృష్ణ స్వామి తండ్రి యాదగిరి		1.12	
	5. పంతులు ప్రభాకర్ తండ్రి యాదగిరి		1.12	
92	1. కొలన్ నర్సింహారెడ్డి తండ్రి వెంకట్‌రెడ్డి		5.00	
	2. కొలన్ శ్రీనివాసరెడ్డి తండ్రి రఘురాంరెడ్డి	190	5.00	వేలం
	3. కొలన్ జనార్ధన్‌రెడ్డి తండ్రి వెంకట్‌రెడ్డి		5.00	కొనుగోలుదారులు
	4. కొలన్ బల్వంత్ రెడ్డి తండ్రి వెంకట్‌రెడ్డి		5.00	
93	కందివనం సుదర్శన్ తండ్రి కృష్ణయ్య	190	2.00	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
94	1. కందివనం కృష్ణయ్య తండ్రి రామస్వామి		2.13	
	2. కందివనం మాణిక్య ప్రభు తండ్రి రామస్వామి	190	2.12	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
	3. కందివనం సత్యనారాయణ తండ్రి రామస్వామి		2.12	
95	కొండటి నర్సింములు గౌడ్ తండ్రి బాలయ్య గౌడ్	190	5.08	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
96	కందివనం హన్మయ్య తండ్రి మల్లయ్య	190	2.00	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
97	మ్యాదరి వెంకటయ్య తండ్రి బాలయ్య	190	1.23	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
98	కావలి శ్రీరాములు తండ్రి జంగయ్య	190	3.00	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
99	పిడికిరాళ్ల మల్లేష్ తండ్రి పోచయ్య	190	2.01	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
100	కొలన్ మోహన్‌రెడ్డి తండ్రి వెంకట్‌రెడ్డి	190	1.15	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
101	1. దాకలి నర్సింములు తండ్రి ఎల్లయ్య		1.31	
	2. దాకలి రామచంద్రి తండ్రి ఎల్లయ్య	190	1.31	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
	3. దాకలి లక్ష్మయ్య తండ్రి ఎల్లయ్య		1.30	
102	1. గడీల యాదయ్య తండ్రి తండ్రి ఎల్లయ్య		5.00	
	2. గడీల అమృత భర్త నర్సింములు	190	1.25	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
	3. గడీల కుమార్ తండ్రి నర్సింములు		2.20	
103	1. సబావత్ చంద్రు తండ్రి నర్సింములు		1.13	
	2. సబావత్ పాండు తండ్రి నర్సింములు	190	1.13	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
	3. సబావత్ రాందాస్ తండ్రి నర్సింములు		1.12	
104	1. దాకలి శ్రీరాములు తండ్రి బాలయ్య		1.28	
	2. దాకలి నర్సింములు తండ్రి బాలయ్య	190	1.28	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
	3. దాకలి మల్లమ్మ భర్త వెంకటయ్య		1.28	
105	1. దాకలి సైలయ్య తండ్రి పోచయ్య	190	3.00	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
	2. దాకలి మంజుల భర్త చెన్నయ్య		1.36	
106	దాకలి నర్సింములు తండ్రి పోచయ్య	190	3.00	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
107	జరీనా బేగం భర్త గౌస్ మియా	190	4.00	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
108	1. గడీల చిన్న చంద్రయ్య తండ్రి వెంకయ్య		1.14	
	2. గడీల లక్ష్మమ్మ భర్త అంతయ్య	190	1.13	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
	3. గడీల అంజయ్య తండ్రి వెంకయ్య		1.13	
109	గూడల బాలయ్య తండ్రి చంద్రయ్య	190	2.00	ప్రభుత్వ అసైన్డ్ భూమి
110	1. పంతులు రాధ కిషన్ తండ్రి పరంధాములు	190	2.00	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
	2. పంతులు నర్సింగ్‌రావ్ తండ్రి పరంధాములు		2.00	
111	1. కందివనం రామస్వామి గౌడ్ తండ్రి నర్సయ్య	190	3.24	వేలం కొనుగోలుదారులు
	2. శ్రీమతి లక్ష్మమ్మ భ్ర లేట్ అంజయ్య		3.20	
112	1. గడీల చంద్రయ్య తండ్రి జంగయ్య	190	4.35	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
	2. గడీల అడివయ్య తండ్రి జంగయ్య (రైట్ పర్ ఎల్ఆర్ఎస్)		4.35	
113	1. కావలి కమలమ్మ భర్త అడివయ్య		1.36	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
	2. కావలి నర్సింహ తండ్రి అడివయ్య	190	1.36	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
	3. కావలి మల్లేష్ తండ్రి అడివయ్య		1.36	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
	4. కావలి రామయ్య తండ్రి బాలయ్య		5.00	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
114	గుర్రాల అనుసూజ భర్త చంద్రారెడ్డి	190	3.00	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
115	గుర్రాల నర్సింహ రెడ్డి తండ్రి మల్లారెడ్డి	190	2.00	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
116	బత్తిగారి నర్సింములు తండ్రి నారాయణ	190	2.16	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
117	1. పేరి లికిత భర్త పెంటారెడ్డి	190	2.00	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
	2. పేరి మల్లారెడ్డి తండ్రి నర్సింహారెడ్డి		2.00	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
118	1. గౌండ్ల నర్సింములు తండ్రి అంజయ్య		1.00	
	2. గౌండ్ల శివరాజ్ గౌడ్ తండ్రి అంజయ్య		1.00	
	3. గౌండ్ల జంగయ్య గౌడ్ తండ్రి అంజయ్య	190	1.00	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
	4. గౌండ్ల పాండు తండ్రి అంజయ్య		1.00	
	5. గౌండ్ల శ్రీహరి గౌడ్ తండ్రి అంజయ్య		1.00	
119	1. సోమని జంగయ్య తండ్రి శంకరయ్య		3.20	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
	2. సోమని మల్లయ్య తండ్రి లచ్చయ్య	190	3.20	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
	3. సోమని మల్లమ్మ భర్త వెంకటయ్య		2.20	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
120	1. కొత్తూరు మనయ్య తండ్రి బాలయ్య		1.14	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
	2. కొత్తూరు స్వామి తండ్రి బాలయ్య	190	1.14	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
	3. కొత్తూరు పాండు తండ్రి బాలయ్య		1.14	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
121	1. మ్యాదరి లక్ష్మినారాయణ తండ్రి బాలయ్య	190	2.20	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
	2. మ్యాదరి యాదయ్య తండ్రి బాలయ్య		2.20	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
122	1. బత్తిగారి లక్ష్మమ్మ భర్త చంద్రయ్య		1.10	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
	2. బత్తిగారి జంగమ్మ భర్త శంకరయ్య		1.10	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
	3. బత్తిగారి వెంకటయ్య తండ్రి జంగయ్య	190	1.10	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
	4. బత్తిగారి అంతయ్య తండ్రి జంగయ్య		1.10	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
123	బత్తిగారి కృష్ణమ్మ భర్త బుగ్గయ్య	190	4.34	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
124	బత్తిగారి యాదగిరి తండ్రి బాలయ్య	190	5.00	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
125	1. చిప్పపల్లి యాదగిరి తండ్రి కిష్టయ్య	190	2.00	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
	2. చిప్పపల్లి మల్లయ్య తండ్రి యాదగిరి		2.00	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
126	1. మహమ్మద్ జహారుద్దీన్ తండ్రి కమ్మద్దీన్	190	1.20	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
	2. మహమ్మద్ జహద్ తండ్రి జహారుద్దీన్		1.20	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
127	సోమని యాదమ్మ భర్త నర్సింములు	190	3.00	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
128	1. మీరంపల్లి నర్సయ్య తండ్రి మల్లయ్య	190	2.20	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
	2. మీరంపల్లి ప్రభాకర్ తండ్రి సత్యం		2.20	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
129	1. కంకంటి నర్సింములు తండ్రి వెంకయ్య		0.36	
	2. కంకంటి కిష్టయ్య తండ్రి వెంకయ్య	190	0.36	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
	3. కంకంటి చంద్రయ్య తండ్రి వెంకయ్య		0.36	
	4. కంకంటి రవి తండ్రి వెంకయ్య		0.36	
130	1. షాబాద్ అనుసూజ భర్త యాదయ్య		1.20	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
	2. షాబాద్ వెంకటయ్య తండ్రి చంద్రయ్య	190	1.20	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
	3. షాబాద్ నర్సింములు తండ్రి చంద్రయ్య		1.20	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
131	పిడికిరాళ్ల సక్కుబాయి తండ్రి పోచయ్య	190	1.00	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
132	పిడికిరాళ్ల పోచయ్య తండ్రి రామయ్య	190	4.30	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
133	పిడికిరాళ్ల కవిత తండ్రి నారాయణ	190	5.00	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
134	కొందూరు బాలామణి భర్త సాయన్న	190	5.01	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
135	1. కందివనం బాలయ్య తండ్రి కిష్టయ్య		2.00	
	2. కందివనం బిక్షపతి తండ్రి బాలయ్య	190	2.00	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
	3. కందివనం వెంకటయ్య తండ్రి బాలయ్య		2.00	
136	1. మంగలి రత్నమ్మ భర్త జంగయ్య	190	2.00	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
	2. మంగలి పుష్పమ్మ భర్త శ్రీనివాస్		2.00	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
137	1. అప్పలి జంగమ్మ భర్త అప్పలయ్య		2.12	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
	2. అప్పలి వెంకటయ్య తండ్రి అప్పలయ్య	190	2.12	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
	3. అప్పలి నర్సింములు తండ్రి అప్పలయ్య		2.13	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
	4. అప్పలి అంతయ్య తండ్రి అప్పలయ్య		2.00	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
138	బోనాల అంతయ్య తండ్రి చంద్రయ్య	190	3.00	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
139	1. బుర్ర రామయ్య తండ్రి మల్లయ్య		2.00	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
	2. బుర్ర నర్సింములు తండ్రి మల్లయ్య	190	2.00	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
	3. బుర్ర అంజయ్య తండ్రి మల్లయ్య		2.00	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
140	1. బుర్ర అనుసూజ భర్త లేట్ వెంకటయ్య		1.00	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
	2. బుర్ర లక్ష్మమ్మ భర్త నర్సింములు	190	1.00	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
	3. బుర్ర యాదయ్య తండ్రి కిష్టయ్య		2.00	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
	4. బుర్ర బాలయ్య తండ్రి నారాయణ		2.00	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
141	1. కంకంటి నర్సింములు తండ్రి వీరయ్య	190	2.20	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
	2. కంకంటి కమలమ్మ భర్త యాదగిరి		2.20	
142	1. గుర్రం గిరిబాబు తండ్రి నర్సింములు	190	2.20	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
	2. గుర్రం శివకుమార్ తండ్రి సుదర్శన్		1.20	
143	అవుల భారతమ్మ భర్త యాదయ్య	190	3.00	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
144	వడ్ల నర్సింహాచారి తండ్రి మురళి	190	2.20	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
145	1. కశిరెడ్డి శంకరమ్మ భర్త విఠల్ రెడ్డి	190	5.00	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
	2. కశిరెడ్డి విఠల్ రెడ్డి తండ్రి పెంటారెడ్డి		2.20	
146	కశిరెడ్డి ఇందిరమ్మ భర్త నర్సింహ రెడ్డి	190	4.00	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
147	1. దాకలి వీరమ్మ భర్త యాదయ్య		2.00	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
	2. దాకలి అంజమ్మ భర్త సత్తయ్య	190	2.00	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
	3. దాకలి లక్ష్మినారాయణ తండ్రి రామయ్య		2.00	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
148	దాకలి యాదయ్య తండ్రి మల్లయ్య	190	1.00	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
149	1. కందివనం రామస్వామి తండ్రి నర్సయ్య	190	3.00	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
	2. కందివనం మల్లేష్ తండ్రి లేట్ అంజయ్య		3.00	
150	దాకలి చిన్నయ్య తండ్రి మల్లయ్య	190	1.20	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
151	ఎండి. యూసఫ్ తండ్రి అహ్మద్ షా	190	2.00	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
152	ఎండి. మొయిన్ తండ్రి యూసఫ్	190	2.00	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
153	1. వడ్ల అమృత భర్త బ్రహ్మయ్య		1.00	
	2. వడ్ల వెంకటేష్ తండ్రి బ్రహ్మయ్య	190	1.00	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
	3. వడ్ల జగదాంబ భర్త బ్రహ్మయ్య		1.00	
154	కందివనం నరేష్ తండ్రి రాములు	190	2.00	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
155	దాకలి యాదయ్య తండ్రి రామయ్య	190	2.20	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
156	1. కంకటి పోచయ్య తండ్రి రామయ్య	190	1.20	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
	2. కంకటి యాదయ్య తండ్రి రామయ్య		0.20	
157	1. దాకలి వెంకటయ్య తండ్రి జంగయ్య	190	1.00	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
	2. దాకలి చెన్నయ్య తండ్రి జంగయ్య		1.00	
158	సోమని నాగేష్ తండ్రి జంగయ్య	190	2.00	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
159	లంబాడి లక్ష్మణ్ తండ్రి లంబాడి పెద్దరాగ్య	190	2.00	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
160	మ్యాదరి సరిత భర్త పాండయ్య	190	2.00	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
161	పిడికిరాల లక్ష్మమ్మ భర్త లేట్ నర్సింములు	190	0.20	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
162	కొలన్ సరిత భర్త సుధాకర్ రెడ్డి	190	3.00	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
163	కొలన్ సౌజన్య భర్త మహేష్ రెడ్డి	190	2.00	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
164	కొలన్ సుధాకర్ రెడ్డి తండ్రి నర్సింహారెడ్డి	190	2.01	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
165	కందివనం వెంకటస్వామి తండ్రి రామస్వామి	190	2.00	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
166	పొన్న నర్సింహారెడ్డి తండ్రి లజ్జా రెడ్డి	190	5.00	కొనుగోలుదారుడు
167	కర్రెనోళ్ల సత్తమ్మ భర్త ఎల్లయ్య	190	5.00	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
168	(బండెరి అంజయ్య) సాయి శ్రీనివాస్ బాటిల్స్ ప్రైవేట్ లిమిటెడ్	190	4.20	కొనుగోలుదారుడు
169	రైజోం డిస్టిలరీస్ ప్రైవేట్ లిమిటెడ్	190	10.20	కొనుగోలుదారుడు
170	1. సుప్పాల కిష్టయ్య తండ్రి వెంకయ్య	190	2.20	ప్రభుత్వ అసైన్డ్‌భూమి
	2. పిడికిరాల రాములు తండ్రి పోచయ్య		1.00	
		మొత్తం	668.39	

1) యజమాని కాకుండా

ఆసక్తి గల వ్యక్తుల పేరు మరియు చిరునామా	సర్వే నం.	విస్తీర్ణం	ఆసక్తి స్వభావం
ఏమిలేవు	ఏమిలేవు	ఏమిలేవు	ఏమిలేవు

ఇందుమూలముగా నోటిపై వేయబడిన ఫిర్యాదులు మరియు అభ్యంతరములేమైనా ఉన్నట్లయితే, జిల్లా కలెక్టర్/కలెక్టర్ సమక్షమునకు ఈ ప్రకటన ప్రచురించిన తేది నుండి ఏడు రోజులలోగా దాఖలు చేయవలెను.

సం/- రెవెన్యూ డివిజన ఆఫీసర్ చెవెళ్ల   సం/- జాయింట్ కలెక్టర్ రంగారెడ్డి జిల్లా   సం/- జిల్లా కలెక్టర్ రంగారెడ్డి జిల్లా

అదొక అనిర్వచనీయమైన అనుభూతి



కెరీర్‌లో పర్‌ఫార్మెన్స్‌కు ప్రాముఖ్యమున్న ఎన్నో సినిమాల్లో నటించి విలక్షణ నటుడిగా పేరుతెచ్చుకున్నాడు విశాల్. తమిళ్‌తో పాటు తెలుగులోనూ ఈ హీరోకు మంచి క్రేజ్ ఉంది. ఈ స్టార్ హీరో తరచుగా సేవా కార్యక్రమాలను కూడా నిర్వహిస్తుంటాడు. "సమాజానికి చేతనైనంత సేవ చేయాలని ఉంది. రియల్ లైఫ్‌లోనే హీరోయిజం ఉందని నమ్ముతాను. నా అభిమానులను హీరోలుగా చూడాలన్నది నా అసలు కల. అమ్మ పేరుతో ప్రారంభించిన ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నాను. యువతలో స్ఫూర్తిని నింపేందుకు మరికొన్ని కార్యక్రమాలను చేపట్టబోతున్నాను. జీవితంలో ఎత్తుపల్లాలు సహజం. వాటిని తట్టుకొని నిలబడగలిగే అమ్మాయిలంటే నాకు చాలా ఇష్టం. నా హోదాను బట్టి కాకుండా నన్నుగా స్వీకరించే అమ్మాయి కావాలి. ఇక ప్రేమంటారా? అదొక అనిర్వచనీయమైన అనుభూతి. ఎన్నో విషయాల్ని ప్రేమ ద్వారా తెలుసుకోవచ్చు. ప్రేమలేని జీవితం వ్యర్థం. అసలు జీవితమంటే ఏమిటో నేర్పేదే ప్రేమ. అందుకే పెళ్లికి ఇంకా చాలా సమయముంది కానీ... చేసుకుంటే ప్రేమ పెళ్లే చేసుకుంటాను. నా ఆలోచనా విధానం, నా వ్యక్తిత్వంతో పాటు నా గురించి పూర్తిగా తెలిసిన అమ్మాయినే పెళ్లాడతాను"అని విశాల్ తెలిపాడు.



విరచిస్తా నేడే నవశకం..

సూపర్‌స్టార్ మహేష్, టాప్ డైరెక్టర్ కొరటాల శివ కాంబినేషన్‌లో శ్రీమతి డి.పార్వతి సమర్పణలో డి.వి.వి. ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై దానయ్య డి.వి.వి. నిర్మిస్తున్న భారీ చిత్రం 'భరత్ అనే నేను'. ఈ చిత్రాన్ని ఏప్రిల్ 20న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నారు. కాగా ఈ చిత్రంలోని మొదటి పాటను ఆదివారం ఉదయం 10 గంటలకు విడుదల చేశారు. 'విరచిస్తా నేడే నవశకం... నినదిస్తా నిత్యం జనహితం... నలుపెరుగని నీవే అభిమతం... కష్టం ఏదైనా సమ్మతం... భరత్ అనే నేను... హామీ ఇస్తున్నాను... భాధ్యుడినై ఉంటాను... ఆఫ్ ద పీపుల్, బై ద పీపుల్, ఫర్ ద పీపుల్ ప్రతినిధిగా.. దిస్ ఈజ్ మి' అంటూ రామజోగయ్య శాస్త్రి రాసిన అద్భుతమైన సాహిత్యానికి దేవిశ్రీ ప్రసాద్ వీనులవిందైన సంగీతం తోడైంది. సంగీతం, సాహిత్యం సమపాళ్లలో కుదిరిన ఈ పాటను డేవిడ్ సైమన్ అంతే అద్భుతంగా ఆలపించారు. ఇప్పటికే ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్‌లుక్, విజన్ ఆఫ్ భరత్ టీజర్‌లకు అద్భుతమైన స్పందన వస్తోంది. విడుదలైన మొదటి పాటతో సినిమాపై ప్రేక్షకులు, అభిమానుల్లో ఉన్న అంచనాలు రెట్టింపు అయ్యాయి. మహేష్, కైరా అద్వానీ, ప్రకాష్‌రాజ్, శరత్‌కుమార్‌లతో పాటు ప్రముఖ తారాగణం నటిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీః రవి కె.చంద్రన్, ఎస్.తిరునవుక్కరసు, ఎడిటింగ్ః శ్రీకర్ ప్రసాద్.



కుటుంబ కథా చిత్రంగా 'ఎఫ్ 2'

విభిన్నమైన సినిమాలు, పాత్రలు చేస్తూ కొత్తదనానికి పెద్దపీట వేసే వెంకటేశ్... ఫిదా, తొలిప్రేమ చిత్రాలతో వరుస విజయాలను సాధించిన యంగ్ హీరో వరుణ్‌తేజ్ కాంబినేషన్‌లో ఓ మల్టీస్టారర్ రూపొందనుంది. ఎన్నో విజయవంతమైన చిత్రాలను తెలుగు ప్రేక్షకులకు అందించిన ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్‌రాజు నిర్మాణ సారథ్యంలో రూపొందనున్న ఈ సినిమాను అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కించనున్నారు. ఈ చిత్రానికి 'ఎఫ్ 2' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. మంచి సందేశంతో పాటు ఔట్ అండ్ ఔట్ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌లను రూపొందించడంలో మంచి పట్టు ఉన్న అనిల్ రావిపూడి ఈ చిత్రాన్ని పూర్తిస్థాయి కుటుంబ కథా చిత్రంగా తెరకెక్కించనున్నారు. జూలై నుండి ఈ సినిమా ప్రారంభమవుతుంది. త్వరలోనే ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను తెలియజేస్తామని ఫిల్మ్‌మేకర్స్ తెలిపారు.

మే 24న 'నేల టిక్కెట్టు'



ఎస్‌ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై కళ్యాణ్‌కృష్ణ దర్శకత్వంలో రవితేజ హీరోగా తెరకెక్కుతున్న చిత్రం 'నేల టిక్కెట్టు'. రామ్ తాళ్లూరి నిర్మిస్తున్న ఈ చిత్రం షూటింగ్ చివరి దశలో ఉంది. సకుటుంబ సమేతంగా చూసే విధంగా ఈ చిత్రం రూపుదిద్దుకుంటోంది. చిత్ర నిర్మాత రామ్ తాళ్లూరి మాట్లాడుతూ "సినిమా షూటింగ్ దాదాపు 80 శాతం పూర్తయింది. మరో మూడు పాటలు చిత్రీకరించాల్సి ఉంది. ఈ చిత్రాన్ని మే 24న విడుదల చేయనున్నాము" అని తెలిపారు. రవితేజ సరసన మాళవిక శర్మ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రంలో జగపతిబాబు, బ్రహ్మానందం, జయప్రకాశ్, రఘుబాబు, సుబ్బరాజు, ఆలీ, పోసాని కృష్ణమురళి, అన్నపూర్ణమ్మ, ప్రియదర్శి, ప్రభాస్ శ్రీను, పృథ్వీ, సురేఖా వాణి తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీః ముఖేష్, సంగీతంః శక్తికాంత్ కార్తీక్, ఎడిటింగ్ః ఛోటా కె.ప్రసాద్, ఆర్ట్ః బ్రహ్మ కడలి.

కథని కథలాగా తీశారు

'అప్పట్లో ఒకడుండేవాడు' వంటి డిఫరెంట్ చిత్రాన్ని నిర్మించిన ఆరాన్ మీడియా వర్క్స్ సంస్థ తాజాగా 'నీది నాది ఒకే కథ' వంటి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను ప్రేక్షకులకు అందించారు. ఈ చిత్రానికి ప్రేక్షకులు బ్రహ్మరథం పడుతున్నారు. రోహిత్ సమర్పణలో వేణు ఊడుగులని దర్శకుడిగా పరిచయం చేస్తూ ప్రశాంతి, కృష్ణ విజయ్ నిర్మించిన ఈ చిత్రం హిట్ టాక్‌తో దూసుకుపోతోంది. ఈ సందర్భంగా హైదరాబాద్ రామానాయుడు స్టూడియోలో సినిమా సక్సెస్‌మీట్‌ను ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో తమ్మారెడ్డి భరద్వాజ, వి.ఎన్.ఆదిత్య, జి.నాగేశ్వర్ రెడ్డి, మదన్, పవన్ సాదినేని, విరించి వర్మ, సాగర్ చంద్ర, కిషోర్ తిరుమల, దేవిప్రసాద్, రాజ్ కందుకూరి, బెక్కం వేణుగోపాల్, నారా రోహిత్, శ్రీవిష్ణు, వేణు ఊడుగుల, నారాయణరావు అట్లూరి, సురేష్‌బొబ్బిలి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తమ్మారెడ్డి భరద్వాజ మాట్లాడుతూ "ఈ సినిమా చూశాక నా మైండ్‌బ్లాక్ అయ్యింది. ఇంత మంచి సినిమా నిర్మించిన నిర్మాతలకు దండం పెట్టాలనిపించింది. దర్శకుడికి స్వేచ్ఛనిచ్చి కథని కథలాగా చాలా అద్భుతంగా ఈ సినిమా తీశారు. సురేష్ బొబ్బిలి ఎక్స్‌ట్రార్డినరీ మ్యూజిక్‌నిచ్చారు"అని అన్నారు. నారా రోహిత్ మాట్లాడుతూ "సినిమాను ఆదరిస్తున్న ప్రేక్షకులకు, ప్రోత్సహిస్తున్న ప్రతి ఒక్కరికీ థాంక్స్. సినిమాకు మంచి స్పందన రావడంతో 40 థియేటర్లు పెరిగాయి. మా ఆరాన్ మీడియా వర్క్స్ బ్యానర్‌లో ఇంత మంచి సినిమాను ఇచ్చిన ప్రశాంతి, కృష్ణ విజయ్, శ్రీవిష్ణు, వేణులకు స్పెషల్ థాంక్స్. కొత్తదనం ఉన్న కథలతో మా బ్యానర్‌లో మరిన్ని సినిమాలు వస్తాయి"అని చెప్పారు. హీరో శ్రీవిష్ణు మాట్లాడుతూ "ప్రశాంతి, కృష్ణ విజయ్ ఈ సినిమా కథ విని సినిమా చేద్దామని నిర్ణయించుకున్నారు. రోహిత్ మమ్మల్ని ఎంతో ప్రోత్సహించారు. ప్రతి ఒక్కరూ ఇది నా కథ, మా ఇంట్లో జరిగిన కథ అని అంటున్నారు"అని తెలిపారు. దర్శకుడు వేణు ఊడుగుల మాట్లాడుతూ "నాకు ఈ సినిమా చేసే అవకాశాన్నిచ్చిన రోహిత్, శ్రీవిష్ణు, ప్రశాంతి, కృష్ణ విజయ్‌లకు జీవితాంతం రుణపడి ఉంటాను. కొన్ని విమర్శలు కూడా ఉన్నాయి. అవన్నీ సరిదిద్దుకొని నెక్స్ట్ మంచి సినిమా తీయడానికి కృషిచేస్తాను"అని అన్నారు.



"నీది నాది ఒకే కథ' సక్సెస్‌మీట్‌లో తమ్మారెడ్డి భరద్వాజ, వి.ఎన్.ఆదిత్య, జి.నాగేశ్వర్ రెడ్డి, కిషోర్ తిరుమల, దేవిప్రసాద్, రాజ్ కందుకూరి, బెక్కం వేణుగోపాల్, నారా రోహిత్, శ్రీవిష్ణు, వేణు ఊడుగుల, నారాయణరావు అట్లూరి తదితరులు



అదే నా గ్లామర్ రహస్యం

హృతిక్ సరసన 'కహోనా ప్యార్ హై' చిత్రంలో కరీనాకపూర్ నటించాల్సింది. కానీ అభిషేక్ బచ్చన్ సరసన 'రెఫ్యూజీ'లో నటించి సినీ రంగ ప్రవేశం చేసింది కరీన. హృతిక్ సినిమా బ్లాక్‌బస్టర్ హిట్ కొడితే అభిషేక్ సినిమా అట్టర్ ఫ్లాపైంది. అయితే ఈ ఫలితం బెబో సినీ కెరీర్‌ను తలకిందులు చేయలేదు. దాదాపు 17 ఏళ్లుగా కెరీర్‌ను కొనసాగిస్తూనే ఉంది. కెరీర్‌లో పీక్స్‌కు వెళ్లింది. టాప్ హీరోయిన్‌గా ప్రేక్షకుల నీరాజనాలు అందుకుంది. ఇప్పటికీ కెరీర్‌పరంగా ఢోకాలేని హీరోయిన్‌గా కొనసాగుతోంది. కెరీర్‌లో ఇద్దరు హీరోలతో కరీనా ఎఫైర్ సాగించిందని వార్తలొచ్చాయి. ఒకరు హృతిక్ రోషన్‌కాగా మరొకరు షాహిద్ కపూర్. చివరికి సీనియర్ హీరో సైఫ్ అలీఖాన్‌తో ప్రేమాయణం కొనసాగించి అతన్నే పెళ్లి చేసుకుంది. ఇప్పుడు తన వయసు 37. పెళ్లి తర్వాత కొంత గ్యాప్ ఇచ్చిన ఆమెకు తైమూర్ అలీఖాన్ పటౌడి అనే బాబు పుట్టాడు. అనంతరం మళ్లీ సినిమాలు చేయడం మొదలుపెట్టింది. యంగ్ హీరోయిన్లకు ధీటుగా తిరిగి ఫిట్‌నెస్ సంపాదించి సినిమాలు చేస్తోంది. రెఫ్యూజీ సినిమాలో ఎలా కనిపించిందో ఇప్పుడు కూడా అలాగే ఉంది. అయితే తన గ్లామర్ సీక్రెట్ చెప్పింది బెబో. నిత్యం సూర్య నమస్కారాలు చేయడం ఆ రహస్యమని పేర్కొంది. 50 సూర్య నమస్కారాలు ఏకధాటిగా చేసేస్తుందట ఈ భామ. దీంతో పాటు డైటింగ్ కూడా చేస్తూ మెరుపుతీగలా మారింది కరీనాకపూర్.





తెలివిగా కెరీర్ ప్లానింగ్

తక్కువ సమయంలో టాప్ హీరోయిన్‌గా ఎదిగిన హాట్ బ్యూటీ రకుల్‌ప్రీత్‌సింగ్. స్టార్ హీరోలతో వరుసగా సినిమాలు చేస్తూ తిరుగులేని క్రేజ్‌ను సంపాదించుకుంది ఈ అమ్మడు. టాలీవుడ్‌లో టాప్ రేంజ్‌కు చేరుకోవడమంటే మాటలు కాదు. ఇందుకోసం అందం, అభినయమేకాదు అదృష్టం కూడా కలిసి రావాలి. టాలెంట్‌తో పాటు లౌక్యం కూడా ఉండాలి. ఈ భామ సినిమాల్లో అద్భుతంగా నటించడమే కాదు కెరీర్ ప్లానింగ్‌లోనూ చాలా తెలివిగా వ్యవహరించడం వల్లే ఇది సాధ్యపడుతోంది. హిట్టు తర్వాత హిట్టు కొడుతూ లక్కీగర్ల్‌గా రాణిస్తున్న ఈ అమ్మడు తెలుగులోని టాప్ హీరోలు అందరితో సినిమాలు చేసింది. సినిమాలో గ్లామరస్‌గా నటించడానికి రకుల్ ఎప్పుడూ ముందుంటోంది. సన్నివేశానికి అనుగుణంగా అందాలొలకబోయడానికి సిద్ధమంటోంది. దర్శకుడు, పాత్ర ప్రాధాన్యత, సినిమా కథాంశం ఇవన్నింటినీ చూసుకొని సినిమాలు చేయడం వల్లే నేడు టాప్ హీరోయిన్‌గా టాలీవుడ్‌లో రాణించగల్గుతున్నానని చెబుతోంది రకుల్‌ప్రీత్‌సింగ్.

డేటింగ్‌కు సమయం లేదు

బాలీవుడ్‌లో తక్కువ కాలంలో టాప్ హీరోయిన్‌గా దూసుకెళ్లిన హాట్ బ్యూటీ కంగనారనౌత్. క్వీన్, తను వెడ్స్ మను రిటర్న్స్ వంటి బ్లాక్‌బస్టర్ హిట్స్‌తో ఈ భామకు బాలీవుడ్‌లో తిరుగులేని క్రేజ్ ఏర్పడింది. ఈ అమ్మడు తరచుగా వార్తల్లో నిలుస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ గ్లామరస్ తార వ్యక్తిగత జీవితం, ఎవరితో డేటింగ్ చేస్తుంది అన్న విషయాల పట్ల అభిమానులకు ఆసక్తి కలగడం సహజమే. ఈ విషయాలపై కంగనారనౌత్ మాట్లాడుతూ "ప్రస్తుతానికి నేను సింగిల్‌నే. నేను ఎవరితోనూ డేటింగ్ చేయాలనుకోవడం లేదు. నా వర్క్‌కు పూర్తిగా కమిట్ అయి ఉన్నాను. నా జీవితంలోకి ఇంతవరకు ఎవరూ రాలేదు. రాబోయే రోజుల్లోనూ ఎవరితో అనుబంధాన్ని ఏర్పరచుకోవాలనుకోవడం లేదు. ఒంటరిగానే ఉంటున్న నాకు ప్రస్తుతం సినిమాలు, పాత్రలే జీవితం. ఒకవేళ ఎవరితోనైనా డేటింగ్ చేస్తే అతనితో కొంత సమయం గడపాల్సి వస్తుంది. ప్రస్తుతానికి నేను సినిమాలతో బిజీగా ఉన్నాను. డేటింగ్‌కు నాకు సమయం లేదు. రిలేషన్‌షిప్ అనేది ఓ బేబిలాంటిది. దాన్ని చాలా జాగ్రత్తగా చూసుకోవాల్సి ఉంటుంది. సినిమాలతో తీరిక లేకుండా ఉన్న నాకు ఎవరితోనైనా అనుబంధాన్ని ఏర్పరచుకుంటే అతనితో సమయాన్ని గడపలేకపోతే ఆ బంధం విచ్ఛిన్నమవుతుంది"అని పేర్కొంది.



నటీమణులకు స్వేచ్ఛ పెరిగింది

'డర్టీ పిక్చర్'తో ఒక్కసారిగా స్టార్ హీరోగా దూసుకుపోయిన హాట్ బ్యూటీ విద్యాబాలన్. ఈ సినిమాలో ఈ భామ హాట్‌హాట్‌గా దర్శనమిచ్చి మతులుపోగొట్టింది. ఆతర్వాత 'కహాని' వంటి లేడీ ఓరియెంటెడ్ సినిమాలో నటించి స్టార్ హీరోగా రాణించింది. ఈమధ్య ఒకటి, రెండు విజయవంతమైన సినిమాలు చేసి కథానాయికగా తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకుంది. విద్యాబాలన్ ఈమధ్య మహిళల హక్కుల గురించి మాట్లాడుతోంది. తనకు తానే ఉమెన్స్ రైట్స్ స్పోక్స్‌పర్సన్‌గా చెప్పుకుంటోంది. ఇటీవల కాలంలో బాలీవుడ్ సినిమాల్లో నటీమణులకు స్వేచ్ఛ పెరిగిందనీ, ఇది మంచి పరిణామమని పేర్కొంది. విద్యాబాలన్ మాట్లాడుతూ "దేశంలోని మహిళల్లో అక్షరాస్యత పెరగాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రతి మహిళ తన కాళ్లపై తాను నిలబడే స్థాయికి ఎదగాలి. మహిళా సాధికారికత విషయంలో ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకున్నప్పుడే మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందగల్గుతారు"అని పేర్కొంది. "బాలీవుడ్‌లో మైలురాళ్లుగా నిలిచే కొన్ని బెస్ట్ మూవీస్‌లో నటించినందుకు నాకెంతో ఆనందంగా ఉంది. కెరీర్‌లో స్టార్ హీరోయిన్‌గా కొన్ని మరచిపోలేని అనుభవాలున్నాయి. ఇక పెళ్లయిన తర్వాత నా జీవన విధానంలో కొన్ని మార్పులు వచ్చాయి. వివాహం తర్వాత చేసిన సినిమాలు కూడా నాకు నటిగా మంచి పేరును తీసుకువచ్చాయి. స్టోరీ విని సినిమాలను జాగ్రత్తగా ఎంపికచేసుకుంటున్నాను. నటిగా నాకు మంచి పేరును తెచ్చే సినిమాలనే చేస్తున్నా"అని జాతీయ అవార్డు గ్రహీత అయిన విద్యాబాలన్ పేర్కొంది.



ఎస్‌బిఐ మినహా ప్రభుత్వరంగ బ్యాంకులను ప్రైవేటీకరించాలి

న్యూఢిల్లీ: నీతి ఆయోగ్ మాజీ వైస్ చైర్మన్ అరవింద్ పనగారియా పిఎస్‌యు బ్యాంకుల ప్రైవేటీకరణపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఒక్క స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్‌బిఐ) మినహా మిగతా ప్రభుత్వ రంగ బ్యాంకులన్నింటిని ప్రైవేటీకరించాలని అన్నారు. 2019లో ప్రభుత్వ ఏర్పాటు చేయాల నుకునే రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టోలే ఈ ప్రతిపాదన చేర్చాలని సూచించారు. పంజాబ్ నేషనల్ బ్యాంక్‌లో రూ.13 వేల కోట్ల కుంభకోణంతో పాటు ఇటీవల బ్యాంకింగ్ మోసాలకు సంబంధించి ప్రశ్నించగా పనగారియా ఈ విధంగా సమాధానమిచ్చారు. పనగారియా ప్రస్తుతం కొలంబియా యూనివర్సిటీలో ఎకానమిక్ ప్రొఫెసర్‌గా చేస్తున్నారు. ప్రభుత్వరంగ బ్యాంకుల్లో ఎన్‌పిఎ(నిరర్థక ఆస్తులు) పెరిగిపోవడం, పంజాబ్ నేషనల్ బ్యాంక్ వంటి కుంభకోణాలు పిఎస్‌బి ల ప్రైవేటీకరణకు కారణమని అన్నారు. '2019లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలకుంటున్న రాజకీయ పార్టీలు వారి ఎన్నికల మేనిఫెస్టోలో ఎస్‌బిఐ మినహా అన్ని ప్రభుత్వరంగ బ్యాంకుల ప్రైవేటీకరణ అంశం చేర్చాలి' అని తాను కోరుకుంటున్నానని అన్నారు. ప్రభుత్వరంగ బ్యాంకుల కంటే ప్రైవేటురంగ బ్యాంకులు మెరుగ్గా ఉన్నాయని ఆయన అన్నారు.

అంతర్జాతీయ అంశాలే కీలకం

- దేశీయ అంశాలు, డెరివేటివ్స్ గడువుపైనా దృష్టిపెట్టాలి
- ఇన్వెస్టర్లు అప్రమత్తంగా ఉండాలి: నిపుణులు



ముంబై: ఈ వారం స్టాక్‌మార్కెట్లు లాభాల బాట పట్టేనా?.. లేకపోతే మళ్లీ నేలచూపులు చూస్తాయా? అనే ఆందోళనలు ఇన్వెస్టర్లలో మొదరయ్యారు. అంతర్జాతీయ, దేశీయ పరిణామాలు, డెరివేటివ్స్ మార్కెట్లను నిర్దేశిస్తాయని నిపుణులు పేర్కొంటున్నారు. దేశీయంగా కొనసాగుతున్న రాజకీయ ఒత్తిళ్లు, మార్చి ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ గడువు నేపథ్యంలో ఇన్వెస్టర్లు జాగ్రత్త వహించాలని వారు సూచిస్తున్నారు. మరోవైపు వాణిజ్య యుద్ధం టెనన్ మొదలైంది. అమెరికా–చైనాలు పోటాపోటీగా దిగుమతి సుంకం పెంచాలనే నిర్ణయాలు తీసుకోవడంతో శుక్రవారం(23న) ప్రపంచ స్టాక్ మార్కెట్లు భారీగా పతనమైన సంగతి తెలిసిందే. ఇప్పటికే అమెరికా అధ్యక్షుడు డొనాల్ ట్రంప్ స్టీల్, అల్యూమినియం దిగుమతులపై 25, 10 శాతం చొప్పున సుంకాలను పెంచారు. తాజాగా చైనా దిగుమతులపైనా భారీ సుంకాలను విధించేందుకు ట్రంప్ ఆదేశాలు జారీ చేశారు. దీనికి ప్రతిగా చైనా కూడా స్టీల్ పైపులు, రీసైకిల్ అల్యూమినియం, పంది మాంసం, వైన్ తదితర పలు అమెరికా ఉత్పత్తులపై టారిఫ్‌లు వేసేందుకు సిద్ధమైంది. ఈ పరిణామాలు అంతర్జాతీయంగా వాణిజ్య యుద్ధానికి దారితీయవచ్చనే ఆందోళనలు నెలకొన్నాయి. దీంతో ప్రపంచ స్టాక్‌మార్కెట్లలో గత వారాంతాన అమ్మకాలు ఊపందుకున్నాయి.

గత వారం భారీగా పతనమైన సూచీలు

గత వారం వాణిజ్య యుద్ధ భయాల కారణంగా ప్రపంచ వ్యాప్తంగా స్టాక్‌మార్కెట్లు భారీ నష్టాలను చవిచూశాయి. అటు అమెరికా సహా ఇటు ఆసియా వరకూ అమ్మకాలు ఊపందుకున్నాయి. వారంతం శుక్రవారం నాటికి సెన్సెక్స్ 579 పాయింట్లు(1.75 శాతం) పతనమై 32,596 వద్ద ముగిసింది. ఇక నిఫ్టీ కూడా 197 పాయింట్లు(1.9 శాతం) తిరోగమించి 9,998 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 10,000 పాయింట్ల మార్క్ దిగువకు పడిపోయి 5 నెలల కనిష్టానికి చేరింది. చిన్న షేర్లు కుప్పకూలాయి. మిడ్ క్యాప్ సూచీ 3.25 శాతం పతనమైంది. స్మాల్ క్యాప్ భారీగా 4.4 శాతం డీలాపడింది. బ్యాంక్ షేర్లు యస్ బ్యాంక్, ఐసిఐసిఐ, ఎస్‌బిఐ 8.57 శాతం మధ్య కుప్పకూలాయి. టాటా స్టీల్, యాక్సిస్, బజాజ్ ఆటో, హీరోమో టో, విప్రో, కోల్ ఇండియా, కొటక్ బ్యాంక్ నష్టపోయాయి.

రెండో రోజులు మార్కెట్లకు సెలవు

ఈ వారం మార్కెట్లకు రెండు రోజులు వరుసగా సెలవులు వచ్చాయి. గురువారం(29న) మహావీర్ జయంతి, శుక్రవారం(30న) గుడ్ ఫ్రైడేలతో వరుసగా రెండు రోజులు సెలవులు రావడంతో ఈవారం మార్కెట్లు మూడు రోజుల మాత్రమే పనిచేయనున్నాయి. మార్చి డెరివెటివ్ సిరీస్ గడువు కూడా 28న ముగియనుంది. దీంతో ట్రేడర్లు పొజిషన్లను రోలోవర్ చేసుకునే బాటలో మార్కెట్లు ఒత్తిడిని ఎదు ర్కొనే వీలున్నదని విశ్లేషకులు చెబుతున్నారు. ఈ కారణంగా ఇన్వెస్టర్లు జాగ్రత్తగా వ్యవహరించాలని హెచ్చరిస్తున్నారు.

బిఎస్‌ఎన్‌ఎల్ విస్తరణకు రూ.4300 కోట్ల పెట్టుబడులు



ముంబై: ప్రభుత్వరంగ భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్(బిఎస్‌ఎన్‌ఎల్) నెట్‌వర్క్‌ను విస్తరించేందుకు రూ.4300 కోట్లు పెట్టుబడులు పెట్టాలని నిర్ణయించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2018–19)లో ఈ ఇన్వెస్ట్‌మెంట్ చేయనున్నట్టు వెల్లడించింది. టెలికాం ప్రాజెక్టుల కోసం మరో రూ. 5,000 కోట్ల నుంచి రూ.6,000 కోట్లు పెట్టుబడి పెట్టనున్నట్లు సంస్థ ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. ఈ రూ. 4,300 కోట్లు పూర్తిగా మొబైల్ నెట్‌వర్క్ విస్తరణ, బ్రాడ్‌బ్యాండ్ అప్‌గ్రేడ్, మౌలిక సదుపాయాల కల్పనకు వినియోగించనున్నట్లు బిఎస్‌ఎన్‌ఎల్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టరు అనుపమ్ శ్రీవాస్తవ తెలిపారు. భారత్ నెట్, స్పెక్ట్రం విస్తరణ, అండమాన్ దీవులను కలుపుతూ ఏర్పాటు చేసే ఆప్టికల్ ఫైబర్ కేబుల్ నెట్‌వర్క్, ఈశాన్య రాష్ట్రాల్లో చేపట్టబోయే ప్రభుత్వ టెలికాం ప్రాజెక్టుల కోసం రూ. 5,000 కోట్ల నుంచి రూ.6,000 కోట్లు ఉపయోగించనున్నట్లు ఆయన తెలిపారు. అలాగే లక్షద్వీప్, అరుణాచల్ ప్రదేశ్‌లోని మారుమూల గ్రామాలను కలుపుతూ కూడా బిఎస్‌ఎన్‌ఎల్ కొత్త ప్రాజెక్టులు చేపట్టనుంది. ప్రైవేటు ఆపరేటర్లకు దీటుగా ప్రభుత్వం పెద్ద ఎత్తున కనెక్టివిటీ ప్రాజెక్టులను చేపడుతోందని, ఈ ప్రాజెక్టుల నిర్వహణలో ప్రభుత్వం తరపున బిఎస్‌ఎన్‌ఎల్ ఒక సాధనంగా వ్యవహరిస్తోందని ఆయన అన్నారు. మరోవైపు 3జీ సేవలు అందించేందుకు గాను 12వేల టవర్లు, 4జి సేవల కల్పనకు 10 వేల టవర్లను ఏర్పాటు చేయన్నట్టు ఆయన వివరించారు.

సెబీ కొత్త బైబ్యాక్ నిబంధనలు!



ముంబై: షేర్ బైబ్యాక్‌లో కొత్త నిబంధనలను తీసుకురావాలని మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ యోచిస్తోంది. వాటా పునర్‌కొనుగోలు కోసం గరిష్ఠ పరిమితి కంపెనీల మూలధనం, ఇతర నిల్వలు 25 శాతం ఉంటాయి. కంపెనీలు షేర్ల బైబ్యాక్ చేపట్టవచ్చు. టెండర్ ఆఫర్, ఓపెన్ మార్కెట్ ద్వారా ప్రపోర్షనేట్ ఆధారంగా సెక్యూరిటీ హోల్డర్స్ నుంచి ఈ ప్రక్రియ ఉంటుందని అధికారులు తెలిపారు. సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా(సెబీ) ఈ వారంలో నిర్వహించే సమావేశంలో ప్రతిపాదనలపై చర్చించనుందని వారు తెలిపారు.

ఒడిదుడుకులు వుంటాయ్..

స్వల్పకాలానికి మార్కెట్లకు సానుకూల సంకేతాలు లేవు : ఆర్థిక నిపుణులు



ముంబై: ఈ ఏడాది ఆరంభంలో దూసుకెళ్లిన మార్కెట్ సూచీలు పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల తర్వాత మెల్లిగా పతనం బాటపట్టాయి. ఇప్పుడు దిద్దుబాటు దిశగా సూచీలు సాగుతున్నాయి. డెరివేటివ్స్ గడువు ముగిసిన తర్వాత ఈ నెలాఖరు నాటికి దిద్దుబాటు ఆగేనా? మరెన్ని రోజులు ఈ పతనం కొనసాగవచ్చనే సందేహాలు ఇన్వెస్టర్లలో కదలాడుతున్నాయి. అయితే మార్కెట్లు గరిష్ఠస్థాయిల నుంచి 10 శాతం పతనం సంభవిస్తే కరెక్షన్‌లోకి ప్రవేశించినట్లు భావిస్తారు. మార్కెట్లను పరిశీలిస్తే జనవరి గరిష్ఠస్థాయిల నుంచి ఇప్పటివరకు సెన్సెక్స్ 3,686 పాయింట్లు (10.2 శాతం), నిఫ్టీ 1,131.95 పాయింట్లు (10.2 శాతం) మేర పడిపోయాయి. అంతర్జాతీయ కారణాలు, దేశీయంగా ఎల్‌టిసిజి పన్ను విధింపు లాంటి నిర్ణయాలు, బ్యాంకుల కుంభకోణాలు, మదుపరులను అమ్మకాలవైపు మొగ్గు చూపేలా చేస్తున్నాయి. ఫిబ్రవరి నుంచి దేశీయ మార్కెట్లు నేల చూపులు చూస్తూనే ఉన్నాయి. దీంతో జనవరి ఆఖరుకు జీవితకాల గరిష్ఠానికి చేరిన సూచీలు ఆ తర్వాత నుంచి పడిపోతూ వచ్చాయి. తాజా కరెక్షన్ జోన్‌లోకి ప్రవేశించాయి. చమురు ధరల పెంపు, ఉప ఎన్నికల్లో బిజెపికి ఓటమి వంటి అంశాలు మార్కెట్లపై ప్రతికూల ప్రభావం చూపాయి. 2016 నవంబర్‌లో పెద్దనోట్ల రద్దు ప్రకటించిన అనంతరం డిసెంబర్‌నాటికి సూచీలు 10 శాతం పడిపోయాయి. అప్పటినుంచి ఇప్పటివరకు ఇంతమేర క్షీణించడం ఇదే తొలిసారి. ఆ సమయంలో పతనానంతరం వేగంగా పుంజుకున్నాయి. అయితే ఈ సారి అలాంటి బౌన్స్ చూడలేమని ఎక్కువమంది నిపుణులు అభిప్రాయపడుతున్నారు. దేశీయ సూచీలు తక్షణం వేగవంతమైన రికవరీ చూపకపోవచ్చని జియోస్ఫియర్ కాపిటల్ ప్రతినిధి అరవింద్ సంగర్ అంచనా వేశారు. గతంలో వచ్చినట్లు వి ఆకారపు రికవరీ ఈ సారి కష్టమేనని, స్వల్పకాలానికి మార్కెట్లకు ఉత్సాహాన్నిచ్చే సానుకూల సంకేతాలు ఏమీ లేవని అన్నారు.

2017-18లో ఐపిఓల జోరు

- లిస్టింగ్ నుంచి రెట్టింపైన ఐదు స్టాక్స్
- 38 కంపెనీల ఐపిఓలు రూ.77 వేల కోట్లు సమీకరణ : సెంట్రమ్ బ్రోకింగ్



న్యూఢిల్లీ: ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో(2017–18) బిఎస్‌ఇ సెన్సెక్స్ కేవలం 11 శాతమే పెరిగింది. 2016–17తో పోలిస్తే పోలిస్తే ఇది చాలా తక్కువ.. అయితే ప్రైమరీ మార్కెట్‌లో మాత్రం పెద్దమొత్తంలో సమీకరణలు చేపట్టాయి. మార్చి ముగింపునాటి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఐపిఒ మార్కెట్ ఇన్వెస్టర్లకు సానుకూలంగా ఉంది. 38 కంపెనీలు ఐపిఒల ద్వారా దాదాపు రూ.77,000 కోట్లు సమీకరించాయని సెంట్రమ్ బ్రోకింగ్ తన నివేదికలో వెల్లడించింది. ఐపిఒ మార్కెట్ విలువ పరంగా 2017–18 ఆర్థిక సంవత్సరం అత్యంత ఎక్కువగా ఉందని సెంట్రమ్ బ్రోకింగ్ పేర్కొంది. ఈ నెలాఖరు నాటికి మరి కొన్ని కంపెనీలు కూడా ఐపిఒలకు రానున్నాయి. ఐసిఐసిఐ సెక్యూరిటీస్, మిశ్రధాతు నిగమ్, లెమన్‌ట్రీ హోటల్స్ ఈ మూడు రూ.5,000 కోట్ల మేర నిధులను సమీకరించేందుకు సిద్ధమయ్యాయి. వీటి సమీకరణల లక్ష్యాల మొత్తం కూడా కలిపితే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఐపిఒ మార్కెట్‌లో నిధుల సమీకరణ మొత్తం రూ.82,000 కోట్లకు చేరుతుంది. కాగా ఈ ఆర్థిక సంవత్సరంలో పలు ఐపిఒ లాభాల పంట పండించాయి. వీటిలో ప్రధానంగా ఐదు ఐపిఒలు రెట్టింపునకు పైగా లాభపడ్డాయి. వీటిలో శంకర బిల్డింగ్ ప్రొడక్ట్స్ అగ్రస్థానంలో నిలిచింది.

ఇష్యూ ధర రూ.460 అయితే, ప్రస్తుతం రూ.1,703 వద్ద ట్రేడవుతోంది. అంటే 271.1 శాతం లాభాన్ని ఇచ్చింది. ఆ తర్వాత ఫ్రోజన్ ఫుడ్స్ ఇష్యూ ధరతో పోలిస్తే ప్రస్తుత ధర ఆధారంగా చూస్తే 269 శాతం రాబడులను అందించింది. సలాసర్ టెక్నో ఇంజనీరింగ్ 200 శాతం, ఆస్ట్రాన్ పేపర్ 134 శాతం, పిఎస్‌పి ప్రాజెక్ట్స్ 126 శాతం, సీడీఎస్‌ఎల్ 97 శాతం, డిక్సన్ టెక్నాలజీస్ 95 శాతం, ఎయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు 62 శాతం, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ 49 శాతం, గోద్రేజ్ ఆగ్రోవెట్ 43 శాతం చొప్పున ఐపీవో ధరతో పోలిస్తే లాభపడ్డాయి. 38 ఐపిఒలు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు లిస్ట్ కాగా, వీటిలో 26 ఐపిఒలు సానుకూల రాబడులను అందించాయి. 12 ఐపిఒల రాబడులు ప్రతికూలంగా ఉన్నాయి. ఎస్ చాంద్ అండ్ కంపెనీ ఇష్యూ ధరతో పోలిస్తే 37 శాతం నష్టపోయింది.

27న బంధన్ బ్యాంక్ లిస్టింగ్



న్యూఢిల్లీ: అనూహ్య స్పందన వచ్చిన ప్రైవేటురంగ బ్యాంక్ బంధన్ బ్యాంక్ మంగళవారం(రేపు) స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో లిస్ట్ కానుంది. ఈ నెల 19న పబ్లిక్ ఇష్యూ ముగించుకున్న ఈ బ్యాంక్ 15 రెట్లు అధికంగా సబ్‌స్క్రయిబ్ అయ్యింది. షేరుకి రూ. 375 ధరలో చేపట్టిన ఇష్యూ ద్వారా బ్యాంకు రూ. 4,413 కోట్లు సమీకరించింది. ఇష్యూలో భాగంగా బ్యాంకు 8.35 కోట్ల షేర్లను అమ్మకానికి ఉంచగా, దాదాపు 122 కోట్ల షేర్ల కోసం బిడ్స్ దాఖలయ్యాయి. అర్హతగల సంస్థాగత ఇన్వెస్టర్ల(క్విబ్) కోటాలో దాదాపు 39 రెట్లు అధికంగా బిడ్స్ వచ్చాయి. సంపన్న వర్గాల నుంచి 14 రెట్లు అధికంగా బిడ్ వేయగా, రిటైల్ ఇన్వెస్టర్లు మాత్రం 1.13 రెట్లు ఎక్కువగా దరఖాస్తు చేశారు. యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి బంధన్ బ్యాంకు రూ. 1342 కోట్లను సమీకరించింది. షేరుకి రూ. 375 ధరలో 65 యాంకర్ సంస్థలకు దాదాపు 3.58 కోట్ల షేర్లను విక్రయించింది. బంధన్ బ్యాంకు ప్రధానంగా పశ్చిమ బెంగాల్, అస్సాం, బీహార్, తూర్పు, ఈశాన్య రాలలో సేవలు అందిస్తోంది. బ్యాంకుకున్న 864 బ్రాంచీలలో 58 శాతం శాఖలను, మొత్తం 386 ఎటిఎంలను ఈ ప్రాంతాలలోనే ఏర్పాటు చేసింది.

నష్టాలతో లిస్టయిన భారత్ డైనమిక్స్

ప్రభుత్వరంగ సంస్థ ఇష్యూ భారత్ డైనమిక్స్ స్టాక్ ఎక్స్ఛేంజీలలో నష్టాలతో లిస్టయ్యింది. ఈనెల 15న ఈ సంస్థ పబ్లిక్ ఇష్యూ ముగించుకుంది. ఈ సంస్థ ఇష్యూ ధర రూ. 428 బిఎస్‌ఇలో రూ. 65 తక్కువగా రూ. 363 వద్ద లిస్ట్ అయింది. ఓ దశలో రూ. 403 వద్ద గరిష్టాన్నీ, రూ. 360 వద్ద కనిష్టాన్ని చేరుకుంది. ఆఖరికి 8.5 శాతం (రూ. 37) నష్టంతో రూ. 391 సమీపంలో ముగిసింది. ఐపిఒ ద్వారా భారత్ డైనమిక్స్‌లో 12 శాతం వాటా(2.21 కోట్ల షేర్ల)ను విక్రయించింది. దీని ద్వారా రూ. 961 కోట్లను సమీకరించింది. ఇష్యూ ధరలో కంపెనీ ఉద్యోగులు, రిటైల్ ఇన్వెస్టర్లకు ప్రభుత్వం రూ. 10 ధరను డిస్కౌంట్ ఇచ్చిన విషయం తెలిసిందే.

నేడు ఐసిఐసిఐ సెక్యూరిటీస్ ఐపిఒకు ఆఖరి రోజు

రెండు రోజుల స్పందన అంతంతే..

ICICI Securities

న్యూఢిల్లీ: రూ.4,017 కోట్ల సమీకరణ లక్ష్యంగా వచ్చిన ఐసిఐసిఐ సెక్యూరిటీస్ ఐపిఒ(ఇనిషియల్ పబ్లిక్ ఆఫర్) నేడు(సోమవారం) ముగియనుంది. గురువారం(22న) ప్రారంభించిన ఐపిఒ రెండు రోజులు పూర్తి చేసుకుంది. ఆఖరి రెండు రోజుల్లో మాత్రం ఈ ఐపిఒకు స్పందన అంతంత మాత్రంగానే ఉంది. రెండో రోజు నాటికి ఇష్యూకి 36 శాతమే సబ్‌స్క్రిప్షన్ లభించింది. కంపెనీ 4.42 కోట్ల షేర్లను విక్రయానికి ఉంచగా, దీనిలో 1.59 కోట్ల షేర్ల కోసం బిడ్స్ వచ్చాయి. ఇష్యూకి ధరల శ్రేణి రూ. 519 – 520గా నిర్ణయించారు. ఈ ఐపిఒ ద్వారా కంపెనీ రూ. 4017 కోట్లను సమీకరించనుంది. ఈ నెల 22న ప్రారంభమైన ఇష్యూ 26న ముగియనుంది. ఐసిఐసిఐ బ్యాంక్‌కు చెందిన బ్రోకింగ్ సంస్థ ఐసిఐసిఐ సెక్యూరిటీస్ ఐపిఒకు సంస్థాగత ఇన్వెస్టర్ల విభాగంలో 54 శాతం బిడ్స్ లభించాయి. ఇక సంపన్న వర్గాల కోటాలో నామ మాత్రంగా 5 శాతమే స్పందన వచ్చింది. ఇక రిటైల్ ఇన్వెస్టర్ల నుంచి 39 శాతం దరఖాస్తులు వచ్చాయి. యాంకర్ ఇన్వెస్టర్ల విభాగంలో 3.3 కోట్ల షేర్లను 28 సంస్థలకు కేటాయించింది. షేరుకి రూ. 520 ధరలో వీటిని జారీ చేయడం ద్వారా రూ. 1717 కోట్లను సమీకరించింది. యాంకర్ సంస్థలలో ఆదిత్య బిర్లా ఎంఎఫ్, బజాజ్ అలయెంజ్ లైఫ్, ఎడిల్‌వీజ్ ఎంఎఫ్ వంటి సంస్థలు ఉన్నాయి.

నేడు లెమన్ ట్రీ హోటల్స్ ఇష్యూ



న్యూఢిల్లీ: లెమన్ ట్రీ హోటల్స్ లిమిటెడ్ ఐపిఒ నేడు ప్రారంభం కానుంది. ఈనెల 28న ముగిస్తుంది. ఈ ఇష్యూ ద్వారా కంపెనీ రూ.1039 కోట్లను సమీకరించాలని యోచిస్తోంది. ఇష్యూ ధరల శ్రేణిని ఒక్కో షేరుకు రూ.54–56గా కంపెనీ నిర్ణయించింది. మొత్తం 18,54,79,400 ఈక్విటీ షేర్లను జారీ చేసి 23.59 శాతం వాటాను విక్రయించనున్నట్టు కంపెనీ వెల్లడించింది. ఐపిఒ కోసం గత సెప్టెంబర్‌లో సెబీకి ముసాయిదా పత్రాలను దాఖలు చేయగా ఈ ఏడాది ప్రారంభంలో సెబీ అనుమతులిచ్చింది. ఈనెల 23న యాంకర్ ఇన్వెస్టర్లకు బిడ్డింగ్ ప్రారంభించగా, ఈనెల 26 నుంచి ఇష్యూ ప్రారంభం కానుంది. ఈ ఇష్యూకు కోటక్ మహీంద్రా క్యాపిటల్ కంపెనీ లిమిటెడ్, సిఎల్‌ఎస్‌ఎ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, జెపి మోర్గాన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, యెస్ సెక్యూరిటీస్(ఇండియా) లిమిటెడ్‌లు బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి. 2002లో ఢిల్లీ కేంద్రంగా ప్రారంభమైన లెమన్ ట్రీ హోటల్స్‌కి ప్రస్తుతం 28 పట్టణాల్లో 45 హోటళ్ళు ఉన్నాయి. ఐపిఒ సైజు రూ.1039 కోట్లు, ముఖ విలువ ఒక్కో ఈక్విటీ షేరు రూ.10గా నిర్ణయించారు. లాట్ సైజ్ 265 షేర్లు (రూ.14,840), షేర్ల కేటాయింపు 2018 ఏప్రిల్ 4, రీఫండ్ ఏప్రిల్ 5న, ఇక ఐపిఒ లిస్టింగ్ విషయానికొస్తే ఏప్రిల్ 9 ఉంటుంది.

కరెన్సీ మారక రేట్లు

అమెరికన్ డాలర్	63.28
యూరో	76.12
బ్రిటిష్ పౌండ్	85.87
ఆస్ట్రేలియన్ డాలర్	49.75
కెనెడియన్ డాలర్	50.98
ఎమిరైట్ దిర్హామ్	17.23
స్విస్ ఫ్రాంక్	64.89
చైనీస్ యువాన్	9.75
మలేషియన్ రింగిట్	15.83
న్యూజిలాండ్ డాలర్	45.36
హాంగ్‌కాంగ్ డాలర్	8.09
జపనీస్ యెన్	0.56
కువైట్ దినార్	209.96
సౌతాఫ్రికన్ రాండ్	5.14

బులియన్






బంగారం ధర

నగరం	ధర (రూ / 10 గ్రాములు)		
	22 క్యారట్	24 క్యారట్	మార్పు(%)
చెన్నై	29570	31625.67	0.61%
ముంబై	29990	32074.87	0.03%
ఢిల్లీ	30200	32299.47	0.83%
కోల్‌కతా	30460	32577.54	0.33%
కేరళ	28550	30534.76	0.88%
బెంగళూరు	28570	30556.15	0.42%
హైదరాబాద్	29570	31625.67	0%
గల్ఫ్	1430.78	1530.25	1.31%

వెండి ధర (రూ./ కిలో)


నగరం	శుక్రవారం	గురువారం	మార్పు (%)
చెన్నై	41100.00	41300.00	–0.48
ముంబై	41100.00	41300.00	–0.48
ఢిల్లీ	41100.00	41300.00	–0.48
కోల్‌కతా	41100.00	41300.00	–0.48
హైదరాబాద్	41100.00	41300.00	–0.48



కోడిగుడ్లు (100కు) నెక్ రేటు

హైదరాబాద్	300	విశాఖపట్నం	325
వరంగల్	317	చిత్తూరు	363
విజయవాడ	310	చెన్నై	370
గోదావరి	310	బెంగళూరు	350

వాళ్ల ముందు నగ్నంగా ఉండడానికి మాత్రం ఇబ్బందిపడరు : ఆల్ఫోన్స్



న్యూఢిల్లీ: 'ఆధార్'ను అన్నింటికీ అనుసంధానించాలనుకుంటున్న ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ మానవ హక్కుల కార్యకర్త సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్‌పై కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కె.జె.ఆల్ఫోన్స్ తీవ్రంగా స్పందించారు. 'తెల్ల జాతీయుల ముందు నగ్నంగా నిలబడడానికి ఇబ్బందిపడని మనం ప్రభుత్వం అడిగే ప్రశ్నలను మాత్రం గోప్యత సమస్యగా పేర్కొంటున్నాం' అన్నారు. 'ఆధార్'పై వచ్చిన అనేక పిటిషన్లను సుప్రీంకోర్టు విచారిస్తోంది. ఆధార్‌ను తప్పనిసరి చేయడం గోప్యత హక్కు ఉల్లంఘనగా పిటిషనర్లు పేర్కొన్నారు. గోప్యత ప్రాథమిక హక్కు అంటూ సుప్రీంకోర్టు గత ఏడాది తీర్పు చెప్పింది. పింఛన్లు, ఆదాయపు పన్నుకు, బ్యాంకు ఖాతాలకు, మొబయిళ్లకు, రాయితీలు సహా అనేక ప్రభుత్వ సేవలకు ఆధార్‌ను ప్రభుత్వం తప్పనిసరి చేసింది. ఆధార్ డేటా దుర్వినియోగం ఆరోపణలపై మంత్రి అల్ఫోన్స్ మీడియాతో మాట్లాడుతూ 'విదేశాలకు వెళ్తే తనిఖీలలో భాగంగా అక్కడి అధికారుల ముందు నగ్నంగా ఉండేందుకు ఏ మాత్రం ఇబ్బంది లేదు, కానీ స్వదేశంలో అధికారులు వేలిముద్రలు, వివరాలు అడిగితే మాత్రం మీకు అభ్యంతరాలు వస్తాయి' అంటూ వ్యాఖ్యానించారు. తాను అమెరికా వీసా కోసం 10 పేజీల దరఖాస్తు ఫామ్‌ను నింపానని, వేలిముద్రలు, ఇతర వివరాలు కూడా అధికారులకు ఇచ్చానని చెప్పారు.

రోడ్డు ప్రమాదాల్లో 10 మంది మృతి

లక్నో: ఉత్తర్‌ప్రదేశ్‌లోని సంభల్, చిత్రకూట్ జిల్లాల్లో జరిగిన రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు మైనర్లు సహా కనీసం 10 మంది మరణించగా, మరి నలుగురు గాయపడ్డారని పోలీసులు తెలిపారు. సంభల్‌లోని బహ్‌జోల్ ప్రాంతంలో లారీ, కారును ఢీకొనగా.. కారులో ప్రయాణిస్తున్న ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు చనిపోయారు. యోగేశ్ శర్మ (40), వికాస్(25), రాహుల్(14), సోని(8) సాక్షి(7) ప్రమాద స్థలిలో అక్కడికక్కడే చనిపోయారు. ఇక చిత్రకూట్‌లో జరిగిన మరో రోడ్డు ప్రమాదంలో ఐదుగురు చనిపోగా, నలుగురు గాయపడ్డారు. బార్‌గఢ్ ప్రాంతంలో లారీ, వ్యానును ఢీకొనగా ఈ ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ఇద్దరు మహిళలు కూడా ఉన్నారని చిత్రకూట్ పోలీస్ సూపరింటెండెంట్ మనోజ్ కుమార్ ఝా చెప్పారు. గాయపడినవారిని వెంటనే ఆసుపత్రికి తరలించారు. వారి పరిస్థితి ఇప్పుడు నిలకడగా ఉందని సమాచారం.

ప్రధాని ప్రయాణ వివరాలు ఇవ్వలేం

న్యూఢిల్లీ : ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ విదేశీ పర్యటనల కోసం వినియోగించిన చార్టర్డ్ విమానాల వివరాలను ప్రధాని కార్యాలయ సూచనల మేరకు భద్రతా కారణాల రీత్యా వెల్లడించలేమని ఎయిరిండియా పేర్కొంది. ఈ వివరాలను అందించాలని కోరుతూ సమాచార హక్కు చట్టం (ఆర్‌టిఐ) కింద ఓ దరఖాస్తుదారు విజ్ఞప్తికి స్పందించిన ఎయిరిండియా ఈ మేరకు తెలియజేసింది. లోకేష్ బాత్రా 2018, ఫిబ్రవరి 2న తనకు మోడీ 2016 నవంబరు నుంచి నేటి వరకు విదేశీ పర్యటనల కోసం వినియోగించిన చార్టర్డ్ విమానాల వివరాలను అందించాలని కోరుతూ దరఖాస్తు పెట్టుకున్నారు. విమాన ప్రయాణ తేదీలు, పౌర విమానయాన మంత్రిత్వ శాఖ, విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలకు పంపించిన బిల్లుల వివరాలను కూడా తెలియజేయాలని కోరారు. దీనికి స్పందించిన సెంట్రల్ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారి (సిపిఐఓ) మోడీ విదేశీ పర్యటనల కోసం వినియోగించిన చార్టర్డ్ విమానాల వివరాలను అందించలేమని తెలియజేశారు. భద్రతా కారణాల రీత్యా ఈ వివరాలను అందించలేమని, చట్టంలోని సెక్షన్ 8(1) కింద ఇందుకు మినహాయింపు ఉందని పేర్కొన్నారు.

ఎస్‌పి–బిఎస్‌పిల మధ్య ఐక్యతను పెంచిన బిజెపి గెలుపు

లక్నో : ఉత్తరప్రదేశ్‌లోని రాజ్యసభ ఎన్నికల్లో బిజెపి గెలుపు ఎస్‌పి–బిఎస్‌పిల మధ్య ఐక్యతను మరింత బలపర్చిందని ఆ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్ అన్నారు. ఆదివారం పిటిఐకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయ న మాట్లాడుతూ తన భార్య డింపుల్ యాదవ్ వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయడం లేదని చెప్పారు. ప్రస్తుతం ఆమె కన్నౌజ్ లోక్‌సభ నియోజకవర్గానికి ఎంపిగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. రాజకీయ వైరుధ్యాలతో, వైషమ్యాలతో రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి పూర్తిగా అదుపు తప్పిందని ఆయన అన్నారు. దీనికి కారణమైన ఖచ్చితంగా ఇప్పుడు లేదా ఆ తరువాత అయినా విచారణను ఎదుర్కొని తీరుతారని హెచ్చరించారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో దళితులకు వ్యతిరేకంగా బిజెపి పన్నే కుట్రను ఎస్‌పి తిప్పికొడుతుందని అన్నారు. రాజ్యసభ ఎన్నికల్లో బిజెపి ధనబలంతోనే గెలిచిందని విమర్శించారు.

డోక్లాంలో ఎలాంటి స్థితికైనా రెడీ



న్యూఢిల్లీ: డోక్లాంలో ఎలాంటి అనూహ్య పరిస్థితినైనా ఎదుర్కోడానికి భారత్ సిద్ధంగా ఉందని రక్షణ మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పారు.'మేము సన్నద్ధంగాఉన్నాం. మన బలగాల ఆధునీకరణకు నిరంతరం కృషిచేస్తున్నాం.మన భూభాగ సమగ్రతను ఎట్టి పరిస్థితిలోనూ రక్షించి తీరుతాం'అనిఆమె అన్నారు. డోక్లాం ప్రాంతంలో యథాతథ స్థితిని చైనా సైన్యం మార్చేందుకు పూనుకున్నందునే డోక్లాం సంక్షోభం తలెత్తిందని చైనాలోని భారతీయ రాయబారి గౌతం బంబావాలే చెప్పిన మరునాడే నిర్మలా సీతారామన్ ఈ విషయం చెప్పారు. జూన్ 9, 10 తేదీల్లో జరిగే షాంఘై సహకార సంస్థ సదస్సుకు చైనాలోని ఖ్వింగ్‌దావోకు ప్రధాని నరేంద్ర మోడీ సందర్శించనున్నారని కూడా బంబావాలే ధ్రువీకరించారు. మోడీ చైనాలో పర్యటించే తేదీలను తొలిసారిగా అధికారికంగా వెల్లడించారు. విదేశాంగో కార్యదర్శి విజయ్ గోఖలే ఫిబ్రవరి 23న బీజింగ్ సందర్శించాక ప్రధాని చైనా పర్యటన తేదీలను ప్రధాని కార్యాలయం ఖరారు చేసిందని సమాచారం.

24 గంటల్లో ఆరు ఎన్‌కౌంటర్లు

ఉత్తరప్రదేశ్‌లో కాల్పుల మోత



లక్నో : ఉత్తరప్రదేశ్‌లో కాల్పుల మోత మోగింది. రాష్ట్ర రాజధాని సమీపంలో ఉన్న జిల్లాల్లో 24 గంటల్లో ఆరు ఎన్‌కౌంటర్లు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు వ్యక్తులు మృతి చెందా రు. ఒక ఎకె 47 రైఫిల్‌ను యుపి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నోయిడాలో ఆదివారం తెల్లవారుజామున జరిగిన ఎదురు కాల్పుల్లో ఓ హత్య కేసులో నిందితుడిగా ఉండి తన తలపై రూ.50 వేల రివార్డు ఉన్న శ్రవణ్ చౌదరిని పోలీసులు హతమార్చారు. అతని వద్ద నుంచి ఒక ఎకె 47, మరో తుపాకీని స్వాధీనం చేసుకున్నట్లు పోలీసు అధికార ప్రతినిధి రాహుల్ శ్రీవాస్తవ తెలిపారు. సహరన్‌పూర్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో తన తలపై రూ.25వేల రివార్డు కలిగిన షామిలి నివాసి అషన్‌ను మట్టుబెట్టారు. చిల్కాన్ రోడ్ సమీపంలో తన బైక్‌ను తనిఖీ చేసిన పోలీసులు బృందం, అనంతరం అతన్ని కాల్చివేసినట్లు పోలీసులు పేర్కొన్నారు. శనివారం అర్ధరాత్రి హుసెయిన్‌పూర్ పోలీస్‌స్టేషన్ సమీపంలో ఇద్దరు దుండగులు బైక్‌పై వెళ్తున్న నవాబ్ సింగ్ అనే వ్యక్తిని దోచుకొని ఆ తరువాత అతని బైక్‌ను లాక్కున్నట్లు తమకు సమాచారం అందిందని వారు చెప్పారు. ఈ నేపథ్యంలో నిందితులను పట్టుకునేందుకు వారిని వెంబడించగా మండి సమీపంలో పోలీసు బృందంపై కాల్పులు జరిపారన్నారు. పోలీసు బృందం కూడా ఎదురు కాల్పులు జరపగా అషన్‌కు బుల్లెట్ గాయాలైనట్లు శ్రీవాస్తవ చెప్పారు. అతన్ని ఆసుపత్రికి తరలించగా ఇప్పటికే అషన్ ప్రాణాలా కోల్పోయాడన్నారు. ఈ ఘటనలో బైక్ రైడర్ నవాబ్ సింగ్‌కు, సబ్ ఇన్‌స్పెక్టర్ సచిన్‌కు కూడా గాయాలైనట్లు ఆయన వెల్లడించారు. నిందితుల నుంచి బైక్‌ను, డబ్బులను, 9 ఎంఎం పిస్టోల్‌ను స్వాధీన పర్చుకున్నట్లు పోలీసులు చెప్పారు. గజియాబాద్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో రాహుల్ అనే వ్యక్తికి బుల్లెట్ గాయాలయ్యాయి. అతని వద్ద నుంచి ఓ మోటార్‌బైక్, అక్రమ ఆయుధం, కార్ట్రిడ్జ్‌స‌ను పోలీసులు స్వాధీనపర్చుకున్నారు. ఇదే జిల్లాలో మరో ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఘటనలో ఓ హత్య కేసులో నిందితుడు, తలపై రూ. 25 వేల రివార్డు ఉన్న సోనును విజయనగర్ ప్రాంతంలో అరెస్టు చేశారు. అయితే కాల్పుల్లో సోనుకు, విజయనగర్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఒకు గాయాలైనట్లు పోలీసులు పేర్కొన్నారు. అదే విధంగా ముజఫర్‌నగర్‌లో శనివారం రాత్రి జరిగిన ఎదురుకాల్పుల్లో ఇద్దరు నిందితులకు, ఓ ఎస్ఐకి బుల్లెట్ గాయాలయ్యాయి.



తుపాకీకి తుప్పు పట్టిద్దాం



● అమెరికాలో గన్‌కల్చర్‌కు వ్యతిరేకంగా భారీ ప్రదర్శనలు ● వీధుల్లోకి లక్షలాదిగా ప్రజలు

వాషింగ్టన్ : అమెరికాలో తుపాకీ సంస్కృతిని నిరసిస్తూ భారీ స్థాయిలో ప్రదర్శనలు జరిగాయి. పలు నగరాలు, పట్టణాలలో ఆదివారం పది లక్షలకు పైగా జనం వీధులలోకి వచ్చి, గన్‌కల్చర్‌ను నిరసిస్తూ నినదించారు. రాజకీయ నాయకులూ ఇప్పటికైనా స్పందించండి లేదా వైదొలగండి (గెటౌట్) అంటూ ఫ్లోరిడాలో 17 ఏళ్ల విద్యార్థి కెమెరాన్ కాస్కీ ఎలుగెత్తి చాటారు. గత నెలలో ఫ్లోరిడాలో జరిగిన కాల్పుల్లో 17 మంది విద్యార్థులు మృతి చెందారు. పలువురు ఈ చర్యలో గాయపడ్డారు. తరచూ స్కూళ్లలో తుపాకులు నినదిస్తూ ఉన్నా, విద్యార్థులు బలి అవుతూ ఉన్నా గన్ వ్యాపారం సజావుగా సాగడం, తుపాకుల వాడకం నిబంధనల్లో మార్పులు రాకపోవడంపై దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. ప్రత్యేకించి స్కూల్ విద్యార్థుల ఆధ్వర్యంలోనే ఉద్య మం మొదలైంది. ఫ్లోరిడా, న్యూయార్క్, డల్లాస్, బోస్టన్, చికాగో, మినియాపోలిస్, అట్లాంటా, డెన్వెర్, మియామీ వంటి పలు చోట్ల భారీ స్థాయిలో ప్రదర్శనలు సాగాయి. తమ ప్రాణాల రక్షణ కోసం ఈ ప్రదర్శన అని పేర్కొంటూ భారీ సంఖ్యలో విద్యార్థులు నినదించారు. విద్యార్థుల పౌరుల రక్షణకు ముందుకు రావాలని లేకపోతే ఓటర్లు వస్తారని తగు విధంగా బుద్ధి చెపుతారని ప్రదర్శనకారులుతెలిపారు. దేశంలో గన్ వ్యాపారుల లాబీతో అధికార రాజకీయ వర్గాలకు సంబంధాలు ఉన్నాయని, దీని వల్లనే గన్‌కల్చర్‌కు కళ్లెం పడటం లేదనే విమర్శలు తలెత్తుతున్నాయి. న్యూయార్క్‌లో 1,75,00 మందితో ప్రదర్శన సాగింది. ఈ విద్యార్థుల నిరసన ర్యాలీ అమెరికా చరిత్రను మార్చివేస్తుందని న్యూయార్క్ నగర మేయర్ బిల్ డే బ్లాసియో స్పందించారు. అయితే దాదాపు 8 లక్షల మందితో వాషింగ్టన్‌లో ర్యాలీ జరిగిందని ఎన్‌బిసి న్యూస్ తెలిపింది. మారణాయుధాల అమ్మకాలపై నిషేధ నిర్ణయం తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారని, ఆయుధాల వాడకందార్ల పూర్వాపరాలను పర్యవేక్షించడంతో ఎప్పటికప్పుడు తగు చర్యలు తీసుకోవడం కీలకం అని, లేకపోతే దారుణాలు జరుగుతాయని ఆవేదన వ్యక్తం చేశారు.

అవిశ్వాసానికి జంకుతున్నారు : రాహుల్



మైసూర్: మోడీ ప్రభుత్వంపై పెట్టిన అవిశ్వాస తీర్మానాన్ని చేపట్టడానికి కేంద్రం భయపడుతోందని కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ అన్నారు. పార్లమెంటు రెండు వారాలుగా సజావుగా సాగడమేలేదు. ' మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెట్టిన అవిశ్వాసాన్ని చేపట్టడానికి భయపడే 10 రోజులుగా పార్లమెంటును నిర్వహించడంలేదు' అని రాహుల్ చెప్పారు. అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టిన మూడో పార్టీ కాంగ్రెస్. దీనికి ముందు వైఎస్‌ఆర్‌సిపి, టిడిపి అవిశ్వాస తీర్మానాలను ప్రవేశపెట్టాయి. లోక్‌సభ సజావుగా కొనసాగనందునే ఈ అవిశ్వాస తీర్మానాలను సభ చేపట్టడంలేదు. మరో ప్రక్క ప్రభుత్వం తాము అవిశ్వాసంపై చర్చకు సిద్ధమేనంటోంది. అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న కర్నాటకలో నాలుగో విడత ప్రచారాన్ని కొనసాగిస్తున్న రాహుల్ గాంధీ మైసూర్‌లో పర్యటిస్తూ మోడీ ప్రభుత్వంపై విమర్శనాస్త్రాలు సంధించారు. కర్నాటక అసెంబ్లీ ఎన్నికలు ఏప్రిల్– మే నెలల మధ్య జరిగే అవకాశం ఉంది. కర్నాటకలో సిద్ధరామయ్య ప్రభుత్వం పేదల కోసం,అణగారిన వర్గాలవారి కోసం పనిచేస్తోందన్నారు. ఆయన స్వచ్ఛమైన ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారని ప్రశంసించారు. 'వజ్రాలవ్యాపారి నీరవ్ మోడీ రూ. 22000 కోట్లు స్వాహా చేసి పారిపోతే ప్రధాన మోడీ ఎందుకు మౌనంగా ఉన్నారు, ఆయన ఎలాంటి కాపాలాదారు?' అని రాహుల్ ప్రశ్నించారు.

మోడీ నమోయాప్ యూజర్ల సమాచారం అమెరికాకు

ప్రధాని నరేంద్ర మోడీ చివరికి ప్రజల వ్యక్తిగత సమాచారంపై కూడా దాడికి దిగుతున్నారని రాహుల్ గాంధీ విమర్శించారు. ప్రధాని మోడీ అధికారిక నమో యాప్ నుంచి వినియోగదారుల (యుజర్లు)) సమాచారం అంతా అమెరికా కంపెనీలకు చేరుతోందని ఆరోపించారు. నమోయాప్‌లోకి ఏకంగా హాకర్లు చొరబడుతున్నారని, విచ్చలవిడిగా యాప్ యుజర్ల సమాచారం తస్కరణకు గురి అవుతోందని రాహుల్ ఆందోళన వ్యక్తం చేశారు. ఓ వైపు ఫేస్‌బుక్ డేటా లీక్ అవుతోందని, దీనితో వ్యక్తిగత గోప్యతకు భంగం వాటిల్లిదని ఆరోపణలు వెలువడ్డాయి. ఈ దశలోనే ఈ సమాచార లీక్ అంశం ఏకంగా ప్రధాని మోడీ యాప్‌ను అంటుకుంది. నమోయాప్‌కు అనుసంధానం అయ్యే ప్రజల సమాచారం అంతా అమెరికా కంపెనీలకు చేరుతోందని, ఈ విధంగా ఎందుకు జరుగుతోంది? ఎవరు దీనిని చేరవేస్తున్నారు? వంటి కీలకమైన జాతీయ గోప్యతా అంశాలపై జాతీయ మీడియా స్పందించకపోవడం విడ్డూరంగా ఉందని రాహుల్ విమర్శించారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీపై వ్యంగ్యంగా చురకలు పెట్టారు. '' బాగున్నారా... నేను నరేంద్ర మోడీని, భారత ప్రధానిని, మీరు నా అధికార యాప్‌తో అనుసంధానం అయి సైన్ చేస్తే చాలు , మీ వివరాలన్నింటినీ అమెరికా కంపెనీలకు చెందిన నా స్నేహితులకు చేరవేస్తాను' అని రాహుల్ పేర్కొనడం తీవ్రస్థాయి చర్చకు దారితీసింది. నమోయాప్ నుంచి యుజర్ల సమాచారం లీక్ అవుతున్నదనే విషయం ఫ్రాన్స్‌కు చెందిన హ్యాకర్ ఎలియట్ అల్డర్సన్ దర్జాగా వెల్లడించారని రాహుల్ తెలిపారు. నమోయాప్‌లోని యుజర్ల ఇ మొయిల్ ఐడిలు, పేర్లు, ఫోటోలు, వారి జెండర్ వంటి పూర్తి వివరాలు వారికి తెలియకుండానే ఇతర డాట్‌కామ్‌లకు యాప్‌లకు చేరుతున్నాయని రాహుల్ విమర్శించారు.

నిలిచి గెలిచింది అంబేడ్కరిజమే

'మన్ కీ బాత్'లో ప్రధాని మోడీ ● పేదవర్గాలూ పాలకులు కాగలరు



న్యూఢిల్లీ : సంపన్న కుటుంబాల వారసులు, లబ్ధ ప్రతిష్ఠ వంశస్తులే దేశాన్ని ఏలగలరనే వైఖరి నిజం కాదని ప్రధాని నరేంద్ర మోడీ చెప్పారు. జీవితంలో విజయం సాధించాలంటే వారికి ఘనమైన చరిత్ర ఉండాలనే వాదన సరికాదని డాక్టర్ బీమ్‌రావు అంబేద్కర్ నిరూపించారని ప్రధాని తెలిపారు. నెలనెలా ఆకాశవాణి ద్వారా వెలువడుతోన్న మన్‌కీ బాత్ కార్యక్రమంలో ఆదివారం ప్రధాని ప్రసంగిం చారు. తొలుత ఆయన ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. విజయానికి అంతస్తుల తారతమ్యం లేదని, విజయం ఎవరినైనా వరిస్తుందని అంబేద్కర్ రుజువు చేశారని తెలిపారు. నవ భారతంలో ఇది గణనీయమైన అంబేద్కరిజం లేదా అంబేద్కర్ సిద్ధాంతం అని మోడీ తెలిపారు. అంబేద్కర్‌ను ఎందరో గేలి చేశారని, దేశంలో పేదింటి కొడుకు గొప్పవాడు కాలేడని, దేనికైనా వారసత్వ సంపద కీలకం అని దెప్పిపొడిచారని అవి నిజం కాదని ఆ మహనీయుడు నిరూపించారని మోడీ గుర్తుచేశారు. నవ భారతం పేదలు, వెనుకబడిన వర్గాలకుచెందినదని నిరూపితం అయిందని దీనితో అంబేద్కరిజాన్ని విమర్శించిన వారు ఇప్పుడు కంగుతిన్నారని తెలిపారు. మహాత్మాగాంధీ, లాల్ బహద్దూర్ శాస్త్రి, లోహియా, చరణ్‌సింగ్, దేవీలాల్ వంటి నేతలు వ్యవసాయం కీలకం అని గుర్తించారని, రైతులు దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అని చాటారని చెప్పారు. పేద కుటుంబాల నుంచి వచ్చిన వారు కూడా రేపటిపై బంగారు కలలు కనవచ్చునని, వాటిని సాకారం చేసుకోవచ్చునని, విజయం అనేది తరతమబేధం లేనిదని అంబేద్కర్ జీవితం చాటిచెప్పిందని కితాబు ఇచ్చారు.సామాన్యుడిని అయిన తాను కూడా ప్రధానిని అయ్యానని ఈ విధంగా అంబేద్కర్ సిద్ధాంతానికి తాను కూడా ఒక ఉదాహరణగా నిలుస్తానని ప్రధాని తెలిపారు. సామాన్యుడు కూడా విజయం సాధించగలడనే తపనతో సాగిన అంబేద్కర్‌ను పలువురు అవమానించారని,ఆయనను వెనకకు నెట్టే యత్నాలు చేశారని, పేదింటి వాడు జీవితంలో ఏమీ చేయలేడని, ఇక దేశానికి పాలకుడు కావడం కల్ల అని చెప్పిన శక్తులకు అంబేద్కర్ తగు జవాబు ఇచ్చారని అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 14 నుంచి మే 5 వరకూ దేశవ్యాప్తంగా గ్రామ స్వరాజ్ అభియాన్ చేపడుతారని ప్రధాని వెల్లడించారు. ఈ పథకంలో భాగంగా గ్రామాల అభివృద్ధి, పేదరిక నిర్మూలన, సామాజిక న్యాయం వంటి కార్యక్రమాలను ముమ్మరం చేస్తారని ప్రధాని తెలిపారు. ప్రజలంతా ఈ పథకం అమలులో భాగస్వాములు కావాలని కోరారు.

అంబానీ ఇంట పెళ్లికళ

ఆకాశ్,శ్లోకా వివాహ పరిచయ వేడుక



న్యూఢిల్లీ : భారతీయ సంపన్నుడు ముఖేశ్ అంబానీ ఇంట పెళ్లి బాజాల ముందు పరిచయ వేడుక ఘనంగా జరిగింది. రిలయన్స్ దిగ్గజం ముఖేశ్ పెద్ద కుమారుడు ఆకాశ్ స్కూల్ ప్రాయపు స్నేహితురాలు శ్లోకా మెహతాను డిసెంబర్‌లో పెళ్లాడనున్నారు. ప్రముఖ వజ్రాల వ్యాపారి రస్సెల్ మెహతా చిన్నకూతురు అయిన శ్లోకాతో ఆకాశ్ పెళ్లి ఖరారు అయింది. ఇందులో భాగంగా ఇరు కుటుంబాల వారు, వారి స్నేహితులు గోవాలోని ఒక ఫైవ్‌స్టార్ హోటల్‌లో ఆదివారం సందడిసందడిగా కలుసుకున్నారని, ఇరుపక్షాల పరస్పర పరిచయాలు, సరదా ముచ్చట్లుగా గోవాలో సాగిందని కుటుంబ వర్గాలు తెలిపాయి. నిశ్చితార్థం వేడుక ముందు ఈ పరిచయ వేడుక జరిగిందని తెలిసింది. ఆకాశ్ శ్లోకాల మధ్య చాలా కాలంగా ప్రేమ ఉందని, దీనిని గుర్తించిన కుటుంబ పెద్దలు వీరిని ఒకటి చేసే దిశలో ఆలోచిస్తూ వచ్చారని వార్తలు వెలువడ్డాయి. ఇప్పుడు గోవాలో జరిగిన వేడుకలో ఈ పెళ్లి నిర్ధారణ అయింది. గోవాలోని హోటల్ ఆవరణలో ముఖేశ్ ఎంతో ఆనందంగా కాబోయే కోడలికి స్వీట్ తినిపిస్తున్న దృశ్యం , కాబోయే దంపతులు పచ్చికబయళ్లలో సరదాగా తిరుగుతూ ఉండటం కన్పించింది. డిసెంబర్ తొలివారంలో పెళ్లి జరగవచ్చునని సన్నిహితులు తెలిపారు. ఈ పెళ్లి దేశంలోనే అతి భారీ వేడుకగా ఉంటుందని, 4, 5 రోజులు ఆడంబరంగా సాగుతుందని వెల్లడించారు. ముంబైలోని ఒబెరాయ్ హోటల్ పెళ్లివేదిక అవుతుందని అనుకుంటున్నారు. పరిచయ వేడుకకు ముఖేశ్, నీతా అంబానీతో పాటు నానమ్మ కోకిలాబెన్ కూడా హాజరు కావడంతో నిండుదనం సంతరించుకుంది. ఇప్పుడు జరిగింది కేవలం పరస్పర పరిచయం అని,

నిశ్చితార్థ తేదీ

కానీ పెళ్లి తేదీలు కానీ ఇంకా ఖరారు కాలేదని సన్నిహితులు తెలిపారు. తొలుత ఈ నెల 24న నిశ్చితార్థం ఉందని వార్తలు వెలువడ్డాయి. అయితే అదేమీ లేదని చెప్పినా రెండు కుటుంబాల వారూ గోవాలో ఆనందంగా కలియతిరగడంతో పెళ్లి తేదీల ఖరారే తరువాయి అని అనుకుంటున్నారు. ముఖేష్ పెద్ద కుమారుడు అయిన ఆకాశ్ రిలయన్స్ జియో బోర్డు సభ్యులుగా ఉన్నారు. ముఖేష్‌కు వారసుడిగా నిలుస్తున్నారు. ఇక కాబోయే పెళ్లి కూతురు శ్లోకా రస్సెల్ మోనా మెహతాల చిన్న కూతురు. శ్లోకా దీరూభాయి అంబానీ ఇంటర్నేషనల్ స్కూల్‌లో 2009లో చదివారు. తరువాత ప్రిన్స్‌టన్ వర్సిటీలో ఆంత్రాపాలజీలో డిగ్రీ చేశారు. స్కూల్ చదువుల రోజుల్లోనే జూనియర్ అంబానీ...శ్లోకాల స్నేహం గాఢంగా ఉందని తరువాత అది ప్రేమగా చిగురించిందని ఇప్పుడు దేశంలోని రెండు సంపన్న కుటుంబాల ఇంట పెళ్లి వేడుకకు దారితీసిందని బాంబే బిజినెస్ వర్గాలలో ప్రస్తుత బాతాఖానీగా మారింది.



బాలికలూ బాయ్‌ఫ్రెండ్స్ వద్దు

గునా (మధ్యప్రదేశ్) : మగస్నేహితుల (బాయ్‌ఫ్రెండ్స్) పరిచయాలకు పోవద్దని బాలికలకు స్థానిక బిజెపి ఎమ్మెల్యే పన్నాలాల్ షాక్యా సలహా ఇచ్చారు. బాయ్‌ఫ్రెండ్స్ జోలికిపోకుండా ఉంటే వేధింపుల బాదరబందీ ఉండదని స్పష్టం చేశారు. అసలు అమ్మాయిలు ఈ మగ స్నేహితుల వెంపర్లాటలో ఎందుకు పోతున్నారో అర్థం కావడం లేదని అన్నారు. బాలికలు మగవారి దోస్తానా లేకుండా ఉంటే వారిపై అత్యాచారాలు వంటివి జరగనే జరగవని తెలిపారు. గునా ప్రభుత్వ కాలేజీలో జరిగిన ఒక కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడారు. తన వద్దకు ఈ మధ్యనే టివీ ఛానల్స్ వచ్చారని, మధ్యప్రదేశ్‌లో మహిళలపై అత్యాచారాల గురించి ప్రశ్నించారని, అప్పుడు తాను ఇదే విషయం చెప్పానని, బాయ్‌ఫ్రెండ్స్ వద్దన్నానని ఇదే ఇప్పుడు చెపుతున్నానని సెలవిచ్చారు. ఇక యువకులు కూడా ఫ్యాషన్ పేరిట వెర్రి వేషాలు వేయవద్దని, బాలికలతో స్నేహాలు వద్దని , గర్ల్‌ఫ్రెండ్స్ పరిచయాలు పెంచుకోవడం, వారిని తీసుకుని వెళ్లడం తగదని సూచించారు. భారతీయ సంస్కృతిని అలవర్చుకోవాలని, పాశ్చాత్య పద్ధతిని పాటిస్తే దెబ్బతింటారని హెచ్చరించారు. ఇక మహిళా దినోత్సవం భారతీయ సంస్కృతి కాదని, ఇది విదేశీ సాంప్రదాయం అని తెలిపారు. భారతీయ తత్వంలో మహిళలకు అత్యున్నత గౌరవం ఇస్తారని, వివిధ పద్ధతుల మేరకు భారతదేశంలో ఏటా నాలుగుసార్లు మహిళా దినోత్సవం ఉంటుందన్నారు.

వ్యవసాయంను లాభసాటిగా మార్చాలి

ఐక్యరాజ్యసమితి: భారత్‌దేశంలో పెట్టుబడులన్నీ సాగునీటిపై మళ్లించి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాల్సిన అవసరం ఉందని ప్రముఖ ఆధ్యాత్మిక గురువు జగ్గీ వాసుదేవ్ పిలునిచ్చారు. ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన 'ప్రపంచ నీటి దినోత్సవం', అంతర్జాతీయ కార్యాచరణ దశాబ్దం'సుస్థిర అభివృద్ధికి నీరు' కార్యక్రమాల్లో ఆయన ప్రసంగించారు. దేశ రైతుల్లో కేవలం 10 శాతం లోపు మాత్రమే తమ పిల్లలు వ్యవసాయ రంగంలో ఉండాలని కోరుకుంటున్నారన్నారు. రాబోయే 1520 ఏళ్లలో వారి భూములను రియల్ ఎస్టేట్‌కు విక్రయిస్తారన్నారు. అప్పుడు అధిక జనాభాకు ఆహారోత్పత్తి కష్టమవుతుందని ఆయన పేర్కొన్నారు. రైతులు గ్రామాల్లో ఉండేందుకు వారికి తగిన ప్రోత్సహకాలు ఇవ్వలన్నారు. పట్టణాలలో ఉండే హేతుబద్ధమైన మౌలిక సౌకర్యాలు గ్రామాల్లో కల్పించి, రైతులు అక్కడే ఉండేలా చూడాలన్నారు. పట్టణాల్లో ఉండే బిలియన్ ప్రజల కన్నా గ్రామాలను పట్టణీకరణపై దృష్టి సారించడం ముఖ్యమన్నారు.

సిరియా శరణార్థుల సంక్షోభ పరిష్కారంలో భారత్ ప్రధాన పాత్ర పోషించాలి

అమ్మాన్: సిరియా శరణార్థుల సంక్షోభాన్ని పరిష్కరించడంలో భారత్ ప్రధాన పాత్ర పోషించాలని జోర్డాన్ రాజు అలీ బిన్ అల్ హుస్సేన్ పేర్కొన్నారు. శరణార్థులకు మానవతా సాయం అందించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. మార్చి 26, 27 తేదీల్లో జరగనున్న 'బాలల అంతర్జాతీయ శిఖరాగ్ర సదస్సు2018' కు ముందుగా నోబెల్ బహుమతి గ్రహీతలనుద్దేశించి అలీ శనివారం ప్రసంగించారు. భారత్ వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ, శక్తివంతమైన దేశమని పేర్కొన్నారు. సిరియా శరణార్థుల సంక్షోభం, అలాంటి ఇతర సమస్యల పరిష్కారానికి భారత్ కీలక పాత్ర పోషించాలనే ఆశా భావాన్ని ఆయన వ్యక్తం చేశారు. భారత్, జోర్డాన్‌లు చాలా మంచి దౌత్య సంబంధాలు ఉన్నాయన్నారు. గత నెలలో ప్రధాని మోడీ జోర్డాన్ పర్యటన సందర్భంగా ఇరు దేశాలు అనేక రంగాలలో పరస్పర సహకారానికి సంకల్పించాయన్నారు.భారత్‌కు చెందిన నోబెల్ బహుమతి గ్రహీత సత్యార్థి ప్రకాశ్ తదితరులు ప్రసంగించారు.

పత్రికల్లో జుకర్ 'సారీ' ప్రకటనలు



లండన్ : డేటా కుంభకోణానికి సంబంధించి ఫేస్‌బుక్ అధినేత మార్క్ జుకర్ బెర్గ్ క్షమాపణలు కోరాడు. బ్రిటన్ జాతీయ దినపత్రికలన్నింటిలో ఈ మేరకు క్షమాపణలు కోరుతూ ఫుల్‌పేజీ ప్రకటనలు ఇచ్చాడు. 'మీ సమాచారాన్ని పరిరక్షించే బాధ్యత మాకు ఉంది. ఇది చేయలేకపోతే మాకు అర్హత లేనట్టే' అని ఆయా పత్రికల్లోని వెనుక పేజీల్లో ప్రచురించిన ప్రకటనల్లో జుకర్ బెర్గ్ పేర్కొన్నారు. ఓ యూనివర్శిటీ స్కాలర్ చేసిన క్విజ్ కారణంగా 2014లో మిలియన్ల మంది ప్రజల ఫేస్‌బుక్ డేటా లీకయిందని వివరించారు. 'దీంతో మేం మీ విశ్వాసాన్ని దెబ్బతీశాం. ఇకపై ఇలాంటి పొరపాట్లు ఎన్నడూ జరగవు. ఇందుకు గాను ఇప్పటి నుండే మేం తగిన కఠిన చర్యలు తీసుకుంటున్నాం' అని పేర్కొన్నాడు. ఫేస్‌బుక్ ఇప్పుడు తన విధానాన్ని మార్చుకుందని, ఇలాంటి డేటా లీకేజీలు ఇక జరిగే అవకాశం లేదని, ప్రతి యాప్‌పై సమగ్రంగా విచారణ జరుపుతున్నామని చెప్పారు. లీకేజీకి పాల్పడిన వారు ఎవరనేది తెలుసుకుని, అందరికీ ఆ విషయాన్ని చెబుతామని అన్నారు. అయితే, ఈ కుంభకోణానికి సంబంధించి నిందితులుగా ఎవరినీ పేర్కొనకపోవడం గమనార్హం.

తమిళ బాహుబలి జైనా? మురుగనా?

కరూర్ : ఇప్పుడంటే రాజమౌళి బాహుబలి వెలుగులోకి వచ్చాడు కానీ తమిళనాడులో ఒక బాహుబలి వేయేళ్లుగా పూజలు అందుకుంటున్నాడు. అయితే ఈ బాహుబలి మురుగనా? లేక తీర్థంకర జైన బాహుబలినా? అనే వివాదం ఇప్పుడు నెలకొంది. వేల ఏళ్ల క్రితం కరూర్‌కు సమీపంలో అత్యంత శక్తివంతుడైన బాహుబలి ఉండేవాడని స్థానికుల నమ్మకం. పశ్చిమ తమిళనాడులోని కరూర్‌కు 30 కిలోమీటర్ల దూరంలో కొండలు గుట్టల మధ్య ఉన్న కనక్కువెలన్‌పట్టిగ్రామం ఇప్పుడు ప్రాచీన బాహుబలి వేదికగా పేరొందింది. ఇటీవలే పురాతత్వవేత్త ఎస్ రామచంద్రన్ ఈ ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కొండను తొలిచి 30 అడుగుల ఎత్తులో విగ్రహం ఉండటం చూశామని రామచంద్రన్ తెలిపారు. బాహుబలి అనేది కేవలం కల్పిత పాత్ర కాదని, 24 తీర్థంకరుల తెగలో ఆద్యుడైన రిషబ కుమారుడే ఈ బాహుబలి అని జైనమతం గ్రంధాలు చెపుతున్నాయని వివరించారు. కొండపై ఉన్న ఈ ఎనిమిది అడుగుల ఎత్తుతో ఉందని, తరాలుగా ఈ విగ్రహానికి స్థానికులు సుబ్రహ్మణ్యేశ్వర స్వామిగా భావించుకుని మురుగన్ పూజలు నిర్వహిస్తున్నారని వెల్లడైంది. ఈ బాహుబలి పదవ శతాబ్ధపు జైన తీర్థంకరుడు అని గుర్తించినట్లు రామచంద్రన్ తెలిపారు. ఈ విగ్రహం ఇరువైపులా యక్షుల విగ్రహాలు ఉన్నాయి. మురుగన్‌కు ప్రియశిష్యులు అయిన వాలీ, దేవసేనల విగ్రహాలు ఇరువైపులా ఉన్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. అయితే ఈ విగ్రహం మురుగన్‌ది కాదని , అప్పటి జైన తీర్థంకరుడిదని పురాతత్వవేత్తలు నిర్ధారించారు. ఎవరేమీ చెప్పినా తమకు సంబంధించినంత వరకూ ఈ విగ్రహం మురుగన్‌ది అని, ఇక్కడ తరాలుగా పూజలు జరుగుతున్నాయని, పండుగల సమయాలలో భక్తులు వేలాదిగా తరలివస్తారని స్థానిక గ్రామ పెద్ద ముత్తు రామయ్య వలాలు తెలిపారు.


ఎల్ఇటి తీవ్రవాది హతం



శ్రీనగర్ : కశ్మీర్‌లో తీవ్రవాదులకు, భద్రతా సిబ్బందికి మధ్య మరోసారి ఎదురుకాల్పులు జరిగాయి. బుద్గామ్ జిల్లాలో ఆదివారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో లష్కరే తొయిబాకు (ఎల్ఇటి) చెందిన తీవ్రవాది హతమైనట్లు పోలీసులు చెప్పారు. శనివారం దక్షిణ కశ్మీర్ అనంతనాగ్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో జైషే మహ్మద్ ఉగ్రసంస్థకు చెందిన ఇద్దరు పాకిస్థాన్ దేశస్థులను మట్టుబెట్టిన విషయం తెలిసిందే. కాగా, తీవ్రవాదులు సంచరిస్తున్నారన్న పక్కా సమాచారం మేరకు శ్రీనగర్ అరిజల్ ప్రాంతంలోని ఖాన్ మొహల్లాలో భద్రతా దళాలు కార్డన్, గాలింపు చర్యలు చేట్టాయని ఓ పోలీసు అధికారి తెలిపారు. దళాలు కూంబింగ్ నిర్వహిస్తుండగా ఓ ఇంట్లో దాక్కున్న తీవ్రవాది పారిపోయేందుకు ప్రయత్నిస్తూనే దళాలపై విచక్షణారహితంగా కాల్పులు జరిపినట్లు ఆయన చెప్పారు. అయితే కాల్పులను సమర్థవంతంగా తిప్పికొట్టి ఆ తీవ్రవాదిని మట్టుబెట్టారన్నారు. మృతుడిని ఉత్తర కశ్మీర్ బారాముల్లా జిల్లాలోని వగూరా ప్రాంత నివాసి షఫత్ హుస్సేన్ వనిగా గుర్తించినట్లు ఆయన తెలిపారు. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రదేశంలో ఆయుధాలు, పేలుడు పదార్థాలు, మొబైల్ ఫోన్లు, రూ.30 వేల నగదును స్వాధీన పర్చుకున్నట్లు ఆ అధికారి పేర్కొన్నారు. ఈ ఎన్‌కౌంటర్‌లో ఓ మహిళకు కూడా గాయాలయ్యాయి. ఆమెను తరలించామని, ప్రస్తుతం ఆమె పరిస్థితి నిలకడగానే ఉందని పోలీసులు వివరించారు.

ఐఐటిల్లో పెరుగుతున్న ఖాళీలు

ఐఐటి–బిహెచ్‌యులో గరిష్ట స్థాయి



న్యూఢిల్లీ : 2013 నుంచి ఐదేళ్ల కాలంలో పెద్ద సంఖ్యలో ఐఐటి సీట్ల ఖాళీలు పెరిగిపోయాయి. ఐఐటి– బిహెచ్‌యులో అయితే ఈ ఖాళీల సంఖ్య గరిష్ట స్థాయిలో ఉంది. మానవ వనరుల మంత్రిత్వ శాఖ అందజేసిన వివరాలతో ఈ విషయం వెల్లడైంది. 2014 సంవత్సరాన్ని మినహాయిస్తే...మిగతా సంవత్సరాల్లో ప్రముఖ సంస్థల్లో ఖాళీగా సంఖ్య పెరుగుతూ వచ్చింది. ఈ సమస్యను పరిష్కరించేందుకు మానవ వనరుల మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన ప్యానెల్ పలు సిఫార్సులను చేసింది. గత ఏడాది ఏర్పాటు చేసిన ఈ కమిటీ తన నివేదికను ఈ ఏడాది ప్రారంభంలో అందజేసింది. మానవ వనరుల మంత్రిత్వ శాఖ అందజేసిన వివరాల మేరకు మొత్తం ఐఐటిల్లో దాదాపు 11 వేల సీట్లకు గాను మొత్తం 274 సీట్లు 2013 నుంచి ఖాళీగా ఉన్నాయి. 2013లో 15, 2014లో 5, 2015లో 39, 2016లో 96, 2017లో 121 సీట్లు ఖాళీగా ఉన్నాయి. ఐఐటి–బిహెచ్‌యు పరిధిలోని మొత్తం 23 ఐఐటిల్లో 2013 నుంచి గరిష్ట స్థాయిలో ఖాళీలు ఏర్పడుతున్నాయి. 2017లో 32, 2016లో 38, 2015లో 28, 2014లో 3, 2013లో 4 సీట్ల ఖాళీలు ఏర్పడ్డాయి.ఇండియన్ స్కూల్ ఆఫ్ మైన్స్ (ఇది 2016లో ఐఐటి హోదాను పొందింది)లో 2016, 2017 సంవత్సరాల్లో 23 సీట్ల చొప్పున ఖాళీలు ఉన్నాయి. ఐఐటి –కాన్పూర్, ఐఐటి–హైదరాబాద్‌లలో 2013,2017 మధ్య కాలంలో అన్ని సీట్లు భర్తీ అయ్యాయి. అదేవిధంగా ఐఐటి–ఢిల్లీలో 2013–2015లో ఒక్క సీటు కూడా ఖాళీగా లేదు. అయితే, 2016, 2017లలో ఐఐటి–ఢిల్లీలో రెండు సీట్లు చొప్పున ఖాళీలేర్పడ్డాయి. ఐఐటి–బాంబేలో 203, 2014, 2015 సంవత్సరాల్లో అన్ని సీట్లూ భర్తీ కాగా, 2016లో రెండు సీట్లు, 2017లో ఒక సీటు ఖాళీగా ఉన్నాయి. 'ఐఐటి, ఎన్ఐటిలతో పాటు ఇతర కేంద్ర నిధులతో నడుస్తున్న టెక్నికల్ ఇనిస్టిట్యూషన్స్ (సిఎఫ్‌టిఐ)లలో ఖాళీలను సాధ్యమైనంతగా తగ్గించేందుకు గాను తగిన సిఫార్సులు, సూచనలు చేసేందుకు మానవ వనరుల మంత్రిత్వ శాఖ కమిటీని ఏర్పాటు చేసింది' అని మంత్రిత్వశాఖకు చెందిన ఓ సీనియర్ అధికారి తెలిపారు. ఉపాధి అవకాశాలు, జాతీయ అవసరాలు, అందుబాటులోవున్నమౌలిక వసతులు, భవిష్యత్ వంటి అంశాల్లో సీట్లను ఆయా సంస్థలు సమీక్షించుకోవాలని కమిటీ సిఫార్సు చేసిందని ఆయన వెల్లడించారు. అవసరమైతే కొన్నింటిలో సీట్లను ముగించేయడం లేదా అభయన్స్‌లో పెట్టడం వంటి చర్యలు తీసుకోవాలని, మార్కెట్ అవకాశాల విశ్లేషణల అనంతరం కొన్ని విభాగాల్లో కొత్తగా సీట్లు చేర్చడం వంటి చర్యలు తీసుకోవాలని కమిటీ సూచించినట్టు ఆయన చెప్పారు. పలు దశల్లో కౌన్సెలింగ్‌ను స్ట్రీమ్‌లైనింగ్ చేయాలని, దీంతో విద్యార్థులకు అవకాశాలను కల్పించేందుకు హెల్ప్‌లైన్‌లను ఏర్పాటు చేయడం వంటి ముందస్తు చర్యలు తీసుకోవాలని కూడా కమిటీ సూచించినటు అధికారులు తెలిపారు.

ఆన్‌లైన్‌లో కుమార్తె విక్రయానికి యత్నం

తండ్రికి 60 ఏళ్ల జైలు శిక్ష

వాషింగ్టన్ : తన నాలుగేళ్ల కుమార్తెను ఆన్‌లైన్ విక్రయానికి యత్నించిన తండ్రికి టెక్సాస్ కోర్టు ఆదివారం నాడు 60 ఏళ్ల జైలు శిక్షను విధించింది. 2015లో జరిగిన ఈ ఘటనకు సంబంధించి ఆండ్రూ టర్లీ (30)ను మానవ అక్రమ రవాణా, 18 ఏళ్ల కంటే తక్కువ వయస్సు న్న వారిచే బలవంతంగా వ్యభిచారానికి యత్నించడం వంటి నేరాల కింద దోషిగా కోర్టు నిర్ధారించినట్టు హోస్టన్ క్రానికల్ పేర్కొంది. 2015లో క్రెగ్స్‌లిస్ట్ క్లాసిఫైడ్స్ వెబ్‌సైట్‌లో 'ఓ తండ్రి చిట్టి కుమార్తెతో ఆడుకోండి' అనే అర్థం వచ్చేట్టుగా టర్లీ ప్రకటనను పోస్ట్ చేశాడు. ఈ విషయాన్ని కనుగొన్న హోస్టన్ పోలీసు శాఖ టర్లీపై కేసు నమోదు చేసి విచారణ జరిపింది. అనేక ఈ మెయిల్స్‌లో టర్లీ తన కుమార్తెను పదేళ్ల కంటే ఎక్కువ వయస్సున్నట్టుగా పేర్కొన్న విషయాన్ని పోలీసులు కనుగొన్నారు. క్లయింట్ల మాదిరిగా ఆయన వద్దకు వెళ్లిన పోలీసులతో టర్లీ ఈ విషయాన్నే చెప్పాడు. పైగా రెండు గంటలకు వెయ్యి డాలర్లు (సుమారు రూ.65 వేలు) తీసుకుంటానని కూడా వారితో చెప్పాడు. టర్లీని 2015లో పోలీసులు అరెస్టు చేయగా, విచారణ అనంతరం కోర్టు 60 సంవత్సరాల జైలు శిక్షను విధించింది. అతనికి 75 ఏళ్ల వయస్సు వచ్చే వరకు పెరోల్ ఇవ్వరాదని కూడా ఆదేశించింది.

దైవ దర్శనానికి వెళ్లి మృత్యుఒడిలోకి

గుల్బర్గా వద్ద రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి

మన తెలంగాణ/కల్హేర్ : దైవ దర్శనానికి వెళ్లిన నలుగురు మృత్యువాత పడిన ఘటన కర్నాటకలోని గుల్బర్గా వద్ద శనివారం సాయంత్రం చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. సంగారెడ్డి జిల్లా నాగల్‌గిద్ద మండలం వల్లూరు గ్రామానికి చెందిన పలువురు కర్నాటకలోని మొగుల్‌కోట్‌కు దైవ దర్శనానికి శనివారం ఉదయం బస్సులో బయలుదేరి వెళ్లారు. శనివారం సాయంత్రం గుల్బర్గా వద్ద బస్సు దిగి టీ తాగడానికి వెళ్తుండగా టిప్పర్ ఢీకొన్నది. ఈ ప్రమాదంలో మేత్రి లక్ష్మి(40), గొల్ల పద్మ (35),గొల్ల సునీత(6), సాయి(2)లు అక్కడికక్కడే మృతి చెందగా మేత్రి ముత్తమ్మ(26) స్వల్ప గాయాలతో బయట పడింది. మేత్రి లక్ష్మి కూతురు మేత్రి ముత్తమ్మ, ముత్తమ్మ కొడుకు సాయి పుట్టు వెంట్రుకలు తీయడానికి మొగుల్‌కోట్‌కు వెళ్లారు. రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి చెందడం పట్ల వారి స్వగ్రామమైన వల్లూరులో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ విషయం తెలుసుకున్న నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అసెంబ్లీ సమావేశాల్లో వున్న కారణంగా వల్లూరు సర్పంచ్‌తో ఫోన్‌లో మాట్లాడారు. మృతుల కుటుంబ సభ్యులకు సంతాపం ప్రకటించారు.

'వైర్‌లెస్' నగరంగా వారణాసి



వారణాసి: ప్రపంచంలో అత్యంత ప్రాచీన నగరంగా పేరుగాంచిన వారణాసి నగరంలో 16 కిమీ. వరకు భూగర్భ కేబుల్ పనులు పూర్తి చేశారు. దాదాపు 50 వేల మంది వినియోగదారులకు సరిపడేవిధంగా ఈ భూగర్భ కేబుళ్లు వేశారు. దీంతో విద్యుత్తును పొందిన 86 ఏళ్ల తర్వాత ఇప్పుడీ నగరం వైర్‌లెస్ విద్యుత్ నగరం అయిం ది. భూగర్భ కేబుళ్లు వేయడానికి ముందు ఓవర్‌హెడ్ పవర్ కేబుళ్లను ధ్వంసం చేశారు. వంకరటింకరగా వీధులు, రద్దీ మార్కెట్లు ఉండే వారణాసి నగరంలో భూగర్భ కేబుళ్లు వేయడం పవర్ గ్రిడ్ కంపెనీకి సవాలుగానే మారింది. ఈ కంపెనీ సమీకృత విద్యుత్ అభివృద్ధి పథకం(ఐపిడిఎస్) ప్రాజెక్ట్‌ను నిర్వహిస్తోంది. 'నది ఒడ్డున ఉండే సియోల్, కొన్ని టర్కీ నగరాల్లో భూగర్భ కేబుళ్లు వేయడం సంక్లిష్టంగా భావిస్తున్నారు. కాగా గంగా నది ఒడ్డున ఉన్న వారణాసి నగరంలో ఐపిడిఎస్‌ను అమలు పరుస్తున్నప్పుడు, మౌలిక వసతుల కల్పనలో భాగంగా భూగర్భ కేబుళ్లు వేయడం ఎంత కష్టమో గుర్తించాం' అని పవర్‌గ్రిడ్‌కు చెందిన వారణాసి ఐపిడిఎస్ ప్రాజెక్ట్ మేనేజర్ సుధాకర్ గుప్తా చెప్పారు.భూగర్భ కేబుళ్లు వేయడానికి కంపెనీకి రెండేళ్ల సమయంపట్టిందని,2017 డిసెంబర్ నాటికి పూర్తయిందని ఆయన తెలిపారు. ఈ ప్రాజెక్టుకు కేంద్ర విద్యుత్తు, బొగ్గు శాఖ సహాయ మంత్రి పియూష గోయల్ 2015 జూన్‌లో రూ. 432 కోట్లు ప్రకటించారు. రూ. 45 వేల కోట్ల వ్యయంతో దేశంలో చేపట్టిన ఐపిడిఎస్‌ను 2015 సెప్టెంబర్‌లో వారణాసిలో ప్రధాని నరేం ద్ర మోడీ ప్రారంభించారు. ఈ ప్రయోగాత్మక పథకం(పైలెట్ ప్రాజెక్ట్)ను కబీర్ నగర్, అన్‌సరబాద్‌లకు అమలుచేశారు. 2015 లో ప్రారంభమైన ఈ ప్రాజెక్టు పనిని పియూష్ గోయల్ నిరంతరం పర్యవేక్షించారు.అంతేకాక రెండేళ్లలో ప్రాజెక్టు పూర్తయ్యేలా చూశారు.11 పాత సబ్‌స్టేషన్లను ఆధునీకరించారు. చౌక్, కజ్జక్‌పురా ప్రాంతాల్లో రెండు కొత్త సబ్‌స్టేషన్లు నిర్మించారు.ఇప్పటికే భూగర్భంలో ఉన్న మురుగునీటి కాలువలు, నీటి సరఫరా పైపులు,బిఎస్ఎన్ఎల్ తదితరాలు ఈ ప్రాజెక్టును పూర్తిచేయడంలో సవాలుగానిలిచాయి.పైవాటికి సంబంధించిన మ్యాప్‌లు కూడా లేవు. పవర్‌గ్రిడ్ పనులు తరచూ వాటిని నష్టపరిచాయి కూడా. సంబంధిత సంస్థలకు నష్టపరిహారం చెల్లించే వర కు పనులు ఆపేయడం కూడా జరిగింది. ఐపిడిఎస్ వల్ల తీగల నష్టం 42.7శా తం నుంచి 9.9శాతానికి తగ్గిందని పూ ర్వాంచల్ విద్యుత్ వితరణ్ నిగమ్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ అతుల్ నిగమ్ తెలిపారు.దీంతో పా టు వినియోగదారుల నుంచి ఫిర్యాదులు కూగా తగ్గాయన్నారు.

తమిళనాడులో 'ఉడాన్' విమాన పథకం ఆరంభం

ఏడేళ్ల తర్వాత సేలం–చెన్నయ్‌కి విమానాల సేవ పునరుద్ధరణ

సేలం: దాదాపు ఏడేళ్ల విరామం తర్వాత సేలం, చెన్నైల మధ్య విమాన సేవలు పునరుద్ధరణకు నోచుకున్నాయి. కేంద్ర ప్రభుత్వం ప్రాంతీయ అనుసంధాన పథకం 'ఉడాన్' కింద ఈ విమాన సేవలను మళ్లీ ఆరంభించారు. సేలం నుంచి చెన్నైకు బయలుదేరిన తొలి ట్రూజెట్ ప్రైవేట్ సంస్థ విమాన సేవలను తమిళనాడు ముఖ్య మంత్రి కె.పళనిస్వామి, కేంద్ర మంత్రి పొన్ రాధాకృష్ణన్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ విమానంలో 72 మంది కూర్చుని ప్రయాణించే సామర్థ్యం ఉంది. సేలంలో ఉదయం 11.00 గంటలకు బయలుదేరి చెన్నైకి 11.50కి చేరుకుంటుంది. అలాగే చెన్నై నుంచి బయలుదేరే విమానం ఉదయం 9.50 గంటలకు బయలుదేరి సేలంకు 10.40 గంటలకు చేరుకుంటుంది. విమాన టికెట్ చార్జీ రూ. 1499గా ఉంది. ఈ విమాన సేవలు ఈరోడ్, నమక్కల్, కరూర్, ధర్మపురి, కృష్ణగిరి జిల్లాలోని వాసులకు ఉపయోగకరంగా ఉండనుందని భావిస్తున్నారు. 'ఉడాన్' పథకం కింద తిరిగే విమానాలకు ప్రభుత్వం ఇదివరకే వ్యాట్, ఎటిఎఫ్ రేట్లు తగ్గించింది. తమిళనాడులో 'ఉడాన్' పథకం కింద తదుపరి సేవలను వేలూరు, తంజావుర్‌లకు విస్తరించనున్నారు. సేలం శివార్లలో ఉన్న కమలాపురం విమానాశ్రయాన్ని విస్తరించేందుకు ప్రభుత్వ చర్యలు చేపడుతున్నట్లు పళనిస్వామి తెలిపారు. చెన్నై, మదురై, కొయంబత్తూరు,టుటికోరిన్, తిరుచురాపల్లిల్లో విమానాశ్రయాలను విస్తరించడంలో పురోగతిసాధించామన్నారు.

నిమ్స్ హాస్టల్‌లో పిజి విద్యార్థి ఆత్మహత్య




మన తెలంగాణ/హైదరాబాద్ / పంజగుట్ట: నిమ్స్‌లో పిజి ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం ఉదయం చోటు చేసుకుంది. ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం పశ్చిమ గోదావరి జిల్లా ,తణుకుకు చెందిన అప్పిరెడ్డి ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాలో పదవీ విరమణ పొందిన అప్పిరెడ్డికి ఒక కుమారుడు, కూతురు ఉన్నారు. అప్పిరెడ్డి కుమారుడు శివ తేజ(31) నిమ్స్ కాలేజీలో విద్యను అభ్యసిస్తు న్యూరో సర్జన్ విభాగంలో ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. కాగా పిజి బ్లాక్‌లోని హాస్టల్ రూమ్‌లో ఉదయం 9 గంటల సమయంలో రూమ్‌లో ఎవ్వరూ లేని సమయంలో బెడ్ షీట్‌తో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని చనిపోయాడు. దీంతో విషయం గమనించిన తోటి సహచరులు సమాచారాన్ని పంజాగుట్ట పోలీసులకు తెలియజేశారు. హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసుకొని కేసు దర్యాప్తు చేస్తున్నారు. శివ తేజకు ఎటువంటి ఆనారోగ్య సమస్యలు లేవని ,చదువులో కూడా ముందుండే మృతుడు ఎందుకు చనిపోయాడో తెలియ రావడం లేదని తోటి సహచరులు తెలిపారని ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. త్వరలోనే మృతికి గల కారణాలు తెలుస్తాయని ఆయన తెలిపారు. మృతుని తల్లిదండ్రులు ప్రస్తుతం అమెరికాలోని తమ కూతురు ప్రసవం కోసం వెళ్ళినందున , వారికి ఫోన్ ద్వారా సమాచారం అందించినట్లు ఎస్ఐ తెలిపారు. మృతుని కుటుంబసభ్యులు ఎవ్వరూ అందుబాటులో లేనందున మృతదేహాన్ని నిమ్స్‌లోని మార్చురీలో భద్రపరిచినట్లు ఎస్ఐ తెలిపారు. నేడు మృతదేహాన్ని వైద్య పరీక్షలు నిర్వహించి మృతుడి తల్లిదండ్రులకు అప్పగిస్తామని శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.

రాశి ఫలాలు




కార్యక్రమాలు ముందుకు సాగవు. ఆదాయం అంతంత మాత్రమే. ఆకస్మిక ప్రయాణాలు. దేవాలయ దర్శనాలు. వ్యాపారులకు ఒత్తిళ్లు. ఉద్యోగులకు బాధ్యతలు తప్పవు. పారిశ్రామికవేత్తలకు చిక్కులు.



కొత్త కార్యక్రమాలకు శ్రీకారం. శుభవర్తమానాలు. అదనపు ఆదాయం సమకూరుతుంది. విందులువినోదాలు. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు సంతోషకరమైన విషయాలు తెలుస్తాయి. రాజకీయవేత్తలకు కొత్త ఆశలు.



కార్యక్రమాలు నత్తన డనక సాగుతాయి. వృథా ఖర్చులు. ప్రయాణాలు మధ్యలో విరమిస్తారు. కష్టమే తప్ప ఫలితం ఉండదు. వ్యాపారులకు చిక్కులు. ఉద్యోగులకు శ్రమాధిక్యం.



శుభకార్యాలకు హాజరవుతారు. దేవాలయ దర్శనాలు. కుటుంబంలో సమస్యలు. బంధువులను కలుసుకుంటారు. వస్తులాభాలు. వ్యాపారులకు లాభాలు దక్కుతాయి. ఉద్యోగులకు అనుకూల మార్పులు. కళాకారులకు అవార్డులు.



కార్యక్రమాలు ముందుకు సాగవు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. కుటుంబ, ఆరోగ్యసమస్యలు.స్నేహితులతో విభేదాలు. వ్యాపారులకు స్వల్ప లాభాలు. ఉద్యోగులకు పనిఒత్తిడులు. పారిశ్రామికవేత్తలకు నిరుత్సాహం.



పరిస్థితులు అనుకూలిస్తాయి. సేవాకార్యక్రమాలు నిర్వహిస్తారు. విలువైన వస్తువులు కొంటారు. భూలాభాలు. వ్యాపారులకు కొత్త ఆశలు చిగురిస్తాయి. ఉద్యోగులకు మంచి గుర్తింపు. రాజకీయవేత్తలకు విదేశీయానం.



నిరుద్యోగులకు ఉద్యోగయోగం. ముఖ్య నిర్ణయాలు తీసుకుంటారు. ఆస్తి విషయంలో అగ్రిమెంట్లు. అదనపు ఆదాయం దక్కుతుంది. వేడుకలకు హాజరవుతారు. వ్యాపారులకు లాభాలు తథ్యం. ఉద్యోగులకు పనిభారం తగ్గుతుంది.




ఆదాయం అంతగా కనిపించదు. దూరప్రయాణాలు. కార్యక్రమాలు వాయిదా వేస్తారు. దేవాలయ దర్శనాలు. శారీరక రుగ్మతలు. వ్యాపారులకు సమస్యలు. ఉద్యోగులకు విధుల్లో మార్పులు. రాజకీయవేత్తలకు విదేశీ పర్యటనలు వాయిదా.



వృథా ఖర్చులు. అనుకోని ప్రయాణాలు. అనారోగ్యం. ముఖ్య కార్యక్రమాలు నిదానంగా సాగుతాయి. వ్యాపారులకు లాభాలు స్వల్పమే. ఉద్యోగులకు మార్పులు జరుగుతాయి. రాజకీయవేత్తలకు చిక్కులు.



నూతన వ్యక్తుల పరిచయం. శుభవార్తా శ్రవణం. ఆదాయం సంతృప్తికరంగా ఉంటుంది. వాహన యోగం. చర్చలు సఫలం. వ్యాపారులకు కొత్త పెట్టుబడులు అందుతాయి. ఉద్యోగులకు హోదాలు. పారిశ్రామికవేత్తలకు నూతనోత్సాహం.



యత్నకార్యసిద్ధి. ప్రముఖుల నుంచి పిలుపు. వేడుకలకు హాజరవుతారు. భూలాభాలు. విందువినోదాలు. వ్యాపారులకు లాభాలు ఉత్సాహాన్నిస్తాయి. ఉద్యోగులకు ప్రమోషన్లు. కళాకారులకు పురస్కారాలు.



కొన్ని కార్యక్రమాలు నిదానంగా సాగుతాయి. ఆదాయం కొంత తగ్గి అప్పులు చేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబసమస్యలు. అనారోగ్యం. వ్యాపారులకు లాభాలు అంతగా కనిపించవు. ఉద్యోగులకు శ్రమ. పారిశ్రామికవేత్తలకు కొంత నిరాశ.

షమికి తప్పిన పెను ప్రమాదం



న్యూఢిల్లీ: భారత స్టార్ ఫాస్ట్ బౌలర్ మహ్మద్ షమికి తృటిలో పెద్ద ప్రమాదం తప్పింది. ఆదివారం అతను ప్రయాణిస్తున్న కారు అదుపు తప్పడంతో షమికి స్వల్ప గాయాలయ్యాయి. అతను ఆదివారం ఉదయం డెహ్రాడూన్ నుంచి ఢిల్లీకి కారులో వెళుతుండగా రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. అతను ప్రయాణిస్తున్న కారు అదుపు తప్పడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదం నుంచి షమి స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. అతన్ని చికిత్స నిమిత్తం దగ్గర్లోని ఆసుపత్రికి తరలించారు. అతని తలకు గాయమైనట్టు మీడియా వర్గాలు తెలిపాయి. షమి తలకు కుట్టు పడినట్టు తెలిసింది. ప్రస్తుతం అతను డెహ్రాడూన్‌లో విశ్రాంతి తీసుకుంటున్న సమాచారం. ఇటీవల షమి పెను వివాదంలో చిక్కుకున్న విషయం తెలిసిందే. షమి భార్య హసిన్ జహాన్ అతనిపై తీవ్ర స్థాయిలో ఆరోపణలు గుప్పించింది. షమి మ్యాచ్ ఫిక్సింగ్‌కు పాల్పడ్డాడని, అతనికి చాలా మంది మహిళలతో అక్రమ సంబంధం ఉందని హసిన్ ఆరోపించిన విషయం విదితమే. అంతేగాక షమి సోదరుడు తనపై అత్యాచార యత్నానికి పాల్పడ్డాడని, దీనిక షమి సహకరించాడని హసిన్ సంచలన ఆరోపణ చేసింది. కాగా, షమిపై వచ్చిన ఆరోపణలపై విచారణ జరిపిన బిసిసిఐ అతను నిర్దోషి అని క్లీన్ చీట్ ఇచ్చింది. దీంతో షమిపై వచ్చిన ఆరోపణలన్ని తొలగి పోయాయి.

కెప్టెన్సీకి స్మిత్ గుడ్‌బై

తప్పకున్న వార్నర్, కొత్త కెప్టెన్‌గా పైన్

కాన్‌బెర్రా: బాల్ టాంపరింగ్ వివాదంలో చిక్కుకున్న ఆస్ట్రేలియా కెప్టెన్ స్టీవ్ స్మిత్ కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పుకున్నాడు. అంతేగాక వైస్ కెప్టెన్ డేవిడ్ వార్నర్ కూడా తన పదవి నుంచి వైదొలిగాడు. మూడో టెస్టు మధ్యలోనే వీరిద్దరూ తమ బాధ్యతల నుంచి తప్పుకున్నారు. దీంతో మూడో టెస్టులో మిగిలిన రోజులకు వికెట్ కీపర్ టీమ్ పైన్ కెప్టెన్‌గా వ్యవహరిస్తాడు. బాల్ టాంపరింగ్‌కు పాల్పడి దేశ పరువు తీశారని, దీనికి బాధ్యులైన క్రికెటర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆస్ట్రేలియా ప్రధాని మాల్కమ్ టర్న్‌బుల్ క్రికెట్ ఆస్ట్రేలియాను ఆదేశించారు. కాగా, తమపై వేటు పడక ముందే స్మిత్, వార్నర్‌లు ముందుగానే కెప్టెన్సీకి గుడ్‌బై చెప్పారు. కాగా, టాంపరింగ్ ఉదంతాన్ని క్రికెట్ ఆస్ట్రేలియా తీవ్రంగా పరిగణించింది. ఈ సంఘటన పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని నిర్ణయించింది. మరోవైపు ఆస్ట్రేలియా ప్రధాని టర్న్‌బుల్ సైతం ఈ ఉదంతంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ క్రికెటర్లు క్రీడా స్ఫూర్తిగా వ్యవహరించడం క్షమించరాని అంశమన్నారు. దీనికి పాల్పడిన క్రికెటర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రధాని ఆదేశించారు. మరోవైపు క్రికెట్ ఆస్ట్రేలియా కూడా కఠిన చర్యలకు ఉపక్రమించింది. కెప్టెన్సీ నుంచి తప్పుకోవాలని స్మిత్‌ను కోరింది. అంతేగాక వైస్ కెప్టెన్సీకి దూరం ఉండాలని వార్నర్‌ను కూడా ఆదేశించింది. ఇదిలావుండగా ఈ ఉదంతం ఆస్ట్రేలియా క్రికెట్‌ను కుదిపేసింది. దీనికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇదే జరిగితే స్మిత్, బెన్‌క్రాఫ్ట్ క్రికెట్ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారడం ఖాయం. మరోవైపు బాల్ టాంపరింగ్ ఉదంతంపై ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. టాంపరింగ్‌కు పాల్పడడం ద్వారా దేశ పరువును తీశారని పలువురు మాజీ క్రికెటర్లు స్మిత్, బెన్‌క్రాఫ్ట్‌లపై దుమ్మెత్తి పోస్తున్నారు.







స్మిత్‌పై ఒక మ్యాచ్ నిషేధం

- బెన్‌క్రాఫ్ట్‌కు మూడు డీమెరిట్ పాయింట్లు
- బాల్ టాంపరింగ్ వివాదం
- తీవ్ర చర్యలు తీసుకున్న ఐసిసి

కేప్‌టౌన్: దక్షిణాఫ్రికాతో జరుగుతున్న మూడో టెస్టులో బాల్ టాంపరింగ్‌కు పాల్పడిన ఆస్ట్రేలియా క్రికెటర్లపై అంతర్జాతీయ క్రికెట్ మండలి ఐసిసి చర్యలు తీసుకుంది. ప్రపంచ వ్యాప్తంగా పెను సంచలనం సృష్టించిన ఈ వివాదంపై ఐసిసి చీఫ్ ఎగ్జిక్యూటీవ్ అధికారి డేవిడ్ రిచర్డ్‌సన్ ఆదివారం విచారణ జరిపారు. కాగా, బాల్ టాంపరింగ్‌కు పాల్పడింది నిజమేనని ఆస్ట్రేలియా సారథి స్టీవ్ స్మిత్ మూడో రోజు ఆట ముగిసిన తర్వాత స్వయంగా ఒప్పుకున్న విషయం తెలిసిందే. ఈ ఉదంతంపై విచారణ జరిపిన ఐసిసి ఆస్ట్రేలియా కెప్టెన్ స్మిత్‌పై ఒక టెస్టు మ్యాచ్ నిషేధాన్ని విధించింది. అంతేగాక అతని ఫీజులో వంద శాతం కోత కూడా విధించింది. భవిష్యత్తులో ఇటువంటి చర్యలు తలెత్తకుండా చూడాలనే లేకుంటే మరింత కఠిన చర్యలు తప్పవని ఐసిసి హెచ్చరించింది. మరోవైపు ఈ సంఘటనకు కేంద్ర బిందువు అయిన ఆస్ట్రేలియా క్రికెటర్ కామెరూన్ బెన్‌క్రాఫ్ట్‌పై కూడా ఐసిసి క్రమశిక్షణ చర్యలు తీసుకుంది. అతని ఫీజులో 75 శాతం కోతను విధించింది. అంతేగాక ఐసిసి నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించినందుకు అతనికి మూడు డీమెరిట్ పాయింట్లను కేటాయించింది. భవిష్యత్తులో ఇటువంటి పరిణామలు జరుగకుండా చూడాలని లేకుంటే భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని ఐసిసి తీవ్రంగా హెచ్చరించింది. కాగా, స్మిత్‌తో పాటు బెన్‌క్రాఫ్ట్ సైతం తమ చర్యపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఇటువంటి చర్యలకు పాల్పడి ఉండాల్సి కాదని పేర్కొన్నారు. క్రమశిక్షణ ఉల్లంఘనకు పాల్పడిన తాము ఎటువంటి శిక్షనైన ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అభిమానులకు, క్రికెట్ ఆస్ట్రేలియా అధికారులకు, ఐసిసి ప్రతినిధులకు, దక్షిణాఫ్రికా క్రికెటర్లకు క్షమాపణలు తెలిపారు.

భారత్‌కు మరో ఓటమి

ముంబయి: స్వదేశంలో జరుగుతున్న ముక్కోణపు ట్వంటీ–20 టోర్నమెంట్‌లో భారత మహిళా క్రికెట్ జట్టు వరుసగా రెండో ఓటమిని చవిచూసింది. తొలి మ్యాచ్‌లో ఆస్ట్రేలియా చేతిలో చిత్తుగా ఓడిన భారత్ ఇంగ్లాండ్ చేతిలోనూ పరాజయం చవిచూసింది. ముందుగా బ్యాటింగ్ చేసిన టీమిండియా 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 198 పరుగుల రికార్డు స్కోరును సాధించింది. తర్వాత బ్యా టింగ్‌కు దిగిన ఇంగ్లాండ్ 18.4 ఓవర్లలోనే కేవ లం మూడు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని అందుకుంది. డానియెల్లి వాట్ విధ్వంసక సెంచరీతో ఇం గ్లాండ్‌కు అద్భుత విజయాన్ని అందించింది. చెలరేగి ఆడిన వాట్ 64 బంతుల్లోనే 15 ఫోర్లు, మరో ఐదు సిక్సర్లతో 124 పరుగులు చేసింది. బియామౌంట్ 23 బంతుల్లోనే 35 పరుగుల చేసి తనవంతు పాత్ర పోషించింది. భారత జట్టులో స్మృతి మందన 40 బంతుల్లోనే 12 ఫోర్లు, రెండు సిక్సర్లతో 76 పరుగులు చేసింది. మిథాలీ (53), హర్మన్‌ప్రీత్ (30), పూజా వస్త్రాకర్ (20) తమవంతు పాత్ర పోషించడంతో భారత్ భారీ స్కోరును సాధించింది.

సఫారీ రికార్డు విజయం

మూడో టెస్టులో ఆసీస్ చిత్తు

కేప్‌టౌన్: ఆస్ట్రేలియాతో జరిగిన మూడో టెస్టులో ఆతిథ్య దక్షిణాఫ్రికా జట్టు 322 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ విజయంతో నాలుగు మ్యాచ్‌ల సిరీస్‌లో 2–1 ఆధిక్యాన్ని అందుకుంది. 430 పరుగుల క్లిష్టమైన లక్ష్యంతో ఆదివారం నాలుగో రోజు బ్యాటింగ్ చేపట్టిన ఆస్ట్రేలియా 107 పరుగులకే ఆలౌటై ఘోర పరాజయం చవిచూసింది. బాల్ టాంపరింగ్ వివాదంలో చిక్కుకున్న కంగారూలు ఈ మ్యాచ్‌లో ఒత్తిడిలో కనిపించారు. దీని ప్రభావం వీరి ఆటలో స్పష్టంగా కనిపించింది. భారీ లక్ష్యంతో బ్యాటింగ్ చేపట్టిన ఆసీస్‌కు ఓపెనర్లు కామెరూన్ బెన్‌క్రాఫ్ట్, డేవిడ్ వార్నర్‌లు మెరుగైన ఆరంభాన్ని ఇచ్చారు. ఇద్దరు సమన్వయంతో బ్యాటింగ్ చేస్తూ ముందుకు సాగారు. భారీ షాట్ల జోలికి వెళ్లకుండా కుదురుగా ఆడారు. అయితే బెన్‌క్రాఫ్ట్ (26)అనవసర పరుగు కోసం



ప్రయత్నించి రనౌటయ్యాడు. దీంతో 57 పరుగుల తొలి వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది.

టపా..టపా

తర్వాత ఆస్ట్రేలియా మళ్లీ కోలుకోలేదు. దక్షిణాఫ్రికా బౌలర్లు తర్వాత వరుస క్రమంలో వికెట్లు తీస్తూ ఆసీస్ ఇన్నింగ్స్‌ను తక్కువ స్కోరుకే పరిమితం చేశారు. డేవిడ్ వార్నర్ 32 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. మిఛెల్ మార్ష్ (16) తప్ప మిగతావారు కనీసం రెండంకెలా స్కోరును కూడా అందుకోలేక పోయారు. మోర్నిమోర్కెల్ అసాధారణ బౌలింగ్‌తో ఆసీస్ ఇన్నింగ్స్‌ను కుప్పకూల్చాడు. 23 పరుగులు మాత్రమే ఇచ్చిన మోర్కెల్ ఐదు వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు. కేశవ్ మహారాజ్‌కు రెండు వికె ట్లు దక్కాయి. అంతకుముందు దక్షిణాఫ్రికా రెండో ఇన్నింగ్స్‌లో 373 పరుగుల భారీ స్కో రుకు ఆలౌటైంది. వికెట్ కీపర్ డికాక్, ఫిలాండర్‌లు హాఫ్ సెంచరీలతో జట్టును ఆదుకున్నారు. డివిలియర్స్ 63 పరుగులు, కీలక ఇన్నింగ్స్ ఆడిన డికాక్ 8ఫోర్లు, సిక్స్‌తో 65, ఫి లాండర్ ఆరు ఫోర్లు, ఒక సిక్స్‌తో 52 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. ఆసీస్ బౌలర్లలో హాజిల్‌వుడ్, కమిన్స్, లియాన్ మూడేసి వికెట్లను పడగొట్టారు.

విజేత అఫ్గాన్



- ఫైనల్లో విండీస్‌కు షాక్, వరల్డ్‌కప్ అర్హత టోర్నీ

ఫైనల్లో విండీస్‌కు షాక్, వరల్డ్‌కప్ అర్హత టోర్నీ

హరారే: ప్రపంచకప్ క్రికెట్ అర్హత టోర్నమెంట్‌లో పసికూన అఫ్గానిస్థాన్ విజేతగా నిలిచింది. ఆదివారం జరిగిన ఫైనల్లో అఫ్గాన్ ఏడు వికెట్ల తేడాతో పటిష్ఠమైన విండీస్‌పై సంచలన విజయం సాధించింది. లీగ్ దశలో పేలవమైన ఆటతో నిరాశ పరిచిన అఫ్గాన్ సూపర్‌సిక్స్ దశ నుంచి వరుస విజయాలతో ఆకట్టుకుంది. ఇదే క్రమంలో ఇంగ్లాండ్‌లో వచ్చే ఏడాది జరిగే వన్డే వరల్డ్‌కప్‌కు అర్హత కూడా సాధించింది. మరోవైపు విండీస్‌కు కూడా ప్రపంచకప్ బెర్త్ దక్కించుకున్న విషయం తెలిసిందే. కాగా, ఆదివారం జరిగిన తుది సమరంలో అఫ్గాన్ అసాధారణ ఆటతో విండీస్‌ను చిత్తు చేసింది. ముందుగా బ్యాటింగ్ చేసిన విండీస్ 204 పరుగులకు ఆలౌటైంది. టాస్ గెలిచి బ్యాటింగ్ చేపట్టిన విండీస్‌కు ప్రారంభంలోనే ఇబ్బందులు మొదలయ్యాయి. స్టార్ ఓపెనర్ క్రిస్ గేల్ తన పేలవమైన ప్రదర్శనను ఈ మ్యాచ్‌లోనూ కొనసాగించాడు. కేవలం పది పరుగుల మాత్రమే చేసి పెవిలియన్ చేరాడు. మరో ఓపెనర్ ఎవిన్ లెవిస్ ఆరు ఫోర్లతో 27 పరుగులు సాధించాడు. వన్‌డౌన్‌లో వచ్చిన వికెట్ కీపర్ షాయ్ హోప్ 23 పరుగులు చేశాడు. షిమ్రోన్ హెత్మియర్ (38), అశ్లే నర్స్ 26 (నాటౌట్) తప్ప మిగతావారు విఫలమయ్యారు. మరోవైపు రొమన్ పావెల్ 44 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అఫ్గాన్ బౌలర్లలో ముజీబుర్ రహ్మాన్ నాలుగు, గుల్బాదిన్ నైబ్ రెండు వికెట్లు తీశారు. రషీద్, అశ్రఫ్, జర్దాన్‌లకు ఒక్కో వికెట్ లభించింది. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన అఫ్గానిస్థాన్ 40.4 ఓవర్లలోనే కేవలం మూడు వికెట్లు మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని అందుకుంది. కీలక ఇన్నింగ్స్ ఆడిన ఓపెనర్ మహ్మద్ షెజాద్ 93 బంతుల్లో 11 ఫోర్లు, రెండు సిక్సర్లతో 84 పరుగులు చేశాడు. రహ్మత్ షా 51 పరుగులతో తనవంతు పాత్ర పోషించాడు. కాగా షమీవుల్లా 20(నాటౌట్), మహ్మద్ నబి 27 (నాటౌట్) మిగతా లాంఛనాన్ని పూర్తి చేశారు.

రషీద్ @ 100

మరోవైపు అఫ్గాన్ యువ సంచలనం, మిస్టరి స్పిన్నర్ రషీద్ ఖాన్ ఈ క్రమంలో కొత్త ప్రపంచ రికార్డును నెలకొల్పాడు. అతి తక్కువ వన్డేల్లో వంద వికెట్లు తీసిన తొలి బౌలర్‌గా చరిత్ర సృష్టించాడు. విండీస్ వికెట్ కీపర్ షాయ్ హోప్‌ను ఔట్ చేయడం ద్వారా రషీద్ తన ఖాతాలో వందో వన్డే వికెట్‌ను జమ చేసుకున్నాడు. కేవలం 44 వన్డేల్లో రషీద్ వంద వికెట్లను సాధించి సరికొత్త రికార్డును నెలకొల్పాడు. అంతేగాక అత్యంత చిన్న వయసులో ఈ ఘనత సాధించిన బౌలర్‌గా కూడా రషీద్ నిలిచాడు.



తేది	మ్యాచ్	సమయం	వేదిక
ఏప్రిల్ 7	ముంబయి ఇండియన్స్ x చెన్నై సూపర్‌కింగ్స్	రాత్రి 8:00	ముంబయి
ఏప్రిల్ 8	కింగ్స్ లెవన్ పంజాబ్ x ఢిల్లీ డేర్ డెవిల్స్	సా. 4:00	మొహాలీ
	కోల్‌కతా నైట్‌రైడర్స్ x రాయల్ చాలెంజర్స్	రా. 8:00	కోల్‌కతా
ఏప్రిల్ 9	సన్‌రైజర్స్ హైదరాబాద్ x రాజస్థాన్ రాయల్స్	రాత్రి 8:00	హైదరాబాద్
ఏప్రిల్ 10	చెన్నై సూపర్ కింగ్స్ x కోల్‌కతా నైట్‌రైడర్స్	రాత్రి 8:00	చెన్నై
ఏప్రిల్ 11	రాజస్థాన్ రాయల్స్ x ఢిల్లీ డేర్‌డెవిల్స్	రాత్రి 8:00	జైపూర్
ఏప్రిల్ 12	సన్‌రైజర్స్ హైదరాబాద్ x ముంబయి ఇండియన్స్	రాత్రి 8:00	హైదరాబాద్
ఏప్రిల్ 13	రాయల్ చాలెంజర్స్ x కింగ్స్ లెవన్ పంజాబ్	రాత్రి 8:00	బెంగళూరు
ఏప్రిల్ 14	ముంబయి ఇండియన్స్ x ఢిల్లీ డేర్‌డెవిల్స్	సా. 4:00	ముంబయి
	కోల్‌కతా నైట్‌రైడర్స్ x సన్‌రైజర్స్ హైదరాబాద్	రాత్రి 8:00	కోల్‌కతా
ఏప్రిల్ 15	రాయల్ చాలెంజర్స్ x రాజస్థాన్ రాయల్స్	సా 4:00	బెంగళూరు
	కింగ్స్ లెవన్ పంజాబ్ x చెన్నై సూపర్ కింగ్స్	రాత్రి 8:00	మొహాలీ
ఏప్రిల్ 16	కోల్‌కతా నైట్ రైడర్స్ x ఢిల్లీ డేర్ డెవిల్స్	రాత్రి 8:00	కోల్‌కతా
ఏప్రిల్ 17	ముంబయి ఇండియన్స్ x రాయల్ చాలెంజర్స్	రాత్రి 8:00	ముంబయి
ఏప్రిల్ 18	రాజస్థాన్ రాయల్స్ x కోల్‌కతా నైట్‌రైడర్స్	రాత్రి 8:00	జైపూర్
ఏప్రిల్ 19	కింగ్స్ లెవన్ పంజాబ్ x సన్ రైజర్స్ హైదరాబాద్	రాత్రి 8:00	మొహాలీ
ఏప్రిల్ 20	చెన్నై సూపర్ కింగ్స్ x రాజస్థాన్ రాయల్స్	రాత్రి 8:00	చెన్నై
ఏప్రిల్ 21	కోల్‌కతా నైట్ రైడర్స్ x కింగ్స్ లెవన్ పంజాబ్	సా 4:00	కోల్‌కతా
	ఢిల్లీ డేర్ డెవిల్స్ x రాయల్ చాలెంజర్స్	రాత్రి 8:00	ఢిల్లీ
ఏప్రిల్ 22	సన్‌రైజర్స్ హైదరాబాద్ x చెన్నై సూపర్ కింగ్స్	సా. 4:00	హైదరాబాద్
	రాజస్థాన్ రాయల్స్ x ముంబయి ఇండియన్స్	రాత్రి 8:00	జైపూర్
ఏప్రిల్ 23	ఢిల్లీ డేర్ డెవిల్స్ x కింగ్స్ లెవన్ పంజాబ్	రాత్రి 8:00	ఢిల్లీ
ఏప్రిల్ 24	ముంబయి ఇండియన్స్ x సన్‌రైజర్స్ హైదరాబాద్	రాత్రి 8:00	ముంబయి
ఏప్రిల్ 25	రాయల్ చాలెంజర్స్ x చెన్నై సూపర్ కింగ్స్	రాత్రి 8:00	బెంగళూరు
ఏప్రిల్ 26	సన్‌రైజర్స్ హైదరాబాద్ x కింగ్స్ లెవన్ పంజాబ్	రాత్రి 8:00	హైదరాబాద్
ఏప్రిల్ 27	ఢిల్లీ డేర్ డెవిల్స్ x కోల్‌కతా నైట్ రైడర్స్	రాత్రి 8:00	ఢిల్లీ
ఏప్రిల్ 28	చెన్నై సూపర్ కింగ్స్ x ముంబయి ఇండియన్స్	రాత్రి 8:00	చెన్నై
ఏప్రిల్ 29	రాజస్థాన్ రాయల్స్ x సన్‌రైజర్స్ హైదరాబాద్	సా. 4:00	జైపూర్
	రాయల్ చాలెంజర్స్ x కోల్‌కతా నైట్ రైడర్స్	రాత్రి 8:00	బెంగళూరు
ఏప్రిల్ 30	చెన్నై సూపర్ కింగ్స్ x ఢిల్లీ డేర్ డెవిల్స్	రాత్రి 8:00	చెన్నై
మే 01	రాయల్ చాలెంజర్స్ x ముంబయి ఇండియన్స్	రాత్రి 8:00	బెంగళూరు
మే 02	ఢిల్లీ డెర్ డెవిల్స్ x రాజస్థాన్ రాయల్స్	రాత్రి 8:00	ఢిల్లీ
మే 03	కోల్‌కతా నైట్ రైడర్స్ x చెన్నై సూపర్ కింగ్స్	రాత్రి 8:00	కోల్‌కతా
మే 04	కింగ్స్ లెవన్ పంజాబ్ x ముంబయి ఇండియన్స్	రాత్రి 8:00	ఇండోర్
మే 05	చెన్నై సూపర్ కింగ్స్ x రాయల్ చాలెంజర్స్	సా. 4:00	చెన్నై
	సన్‌రైజర్స్ హైదరాబాద్ x ఢిల్లీ డేర్‌డెవిల్స్	రాత్రి 8:00	హైదరాబాద్
మే 06	ముంబయి ఇండియన్స్ x కోల్‌కతా నైట్ రైడర్స్	సా. 4:00	ముంబయి
	కింగ్స్ లెవన్ పంజాబ్ x రాజస్థాన్ రాయల్స్	రాత్రి 8:00	ఇండోర్
మే 07	సన్‌రైజర్స్ హైదరాబాద్ x రాయల్ చాలెంజర్స్	రాత్రి 8:00	హైదరాబాద్
మే 08	రాజస్థాన్ రాయల్స్ x కింగ్స్ లెవన్ పంజాబ్	రాత్రి 8:00	జైపూర్
మే 09	కోల్‌కతా నైట్ రైడర్స్ x ముంబయి ఇండియన్స్	రాత్రి 8:00	కోల్‌కతా
మే 10	ఢిల్లీ డేర్ డెవిల్స్ x సన్ రైజర్స్ హైదరాబాద్	రాత్రి 8:00	ఢిల్లీ
మే 11	రాజస్థాన్ రాయల్స్ x చెన్నై సూపర్ కింగ్స్	రాత్రి 8:00	జైపూర్
మే 12	కింగ్స్ లెవన్ పంజాబ్ x కోల్‌కతా నైట్ రైడర్స్	సా. 4:00	ఇండోర్
	రాయల్ చాలెంజర్స్ x ఢిల్లీ డేర్‌డెవిల్స్	రాత్రి 8:00	బెంగళూరు
మే 13	చెన్నై సూపర్ కింగ్స్ x సన్‌రైజర్స్ హైదరాబాద్	సా. 4:00	చెన్నై
	ముంబయి ఇండియన్స్ x రాజస్థాన్ రాయల్స్	రాత్రి. 8:00	ముంబయి
మే 14	కింగ్స్ లెవన్ పంజాబ్ x రాయల్ చాలెంజర్స్	రాత్రి 8:00	ఇండోర్
మే 15	కోల్‌కతా నైట్ రైడర్స్ x రాజస్థాన్ రాయల్స్	రాత్రి 8:00	కోల్‌కతా
మే 16	ముంబయి ఇండియన్స్ x కింగ్స్ లెవన్ పంజాబ్	రాత్రి 8:00	ముంబయి
మే 17	రాయల్ చాలెంజర్స్ x సన్‌రైజర్స్ హైదరాబాద్	రాత్రి 8:00	బెంగళూరు
మే 18	ఢిల్లీ డెర్ డెవిల్స్ x చెన్నై సూపర్ కింగ్స్	రాత్రి 8:00	ఢిల్లీ
మే 19	రాజస్థాన్ రాయల్స్ x రాయల్ చాలెంజర్స్	సా. 4:00	జైపూర్
	సన్‌రైజర్స్ హైదరాబాద్ x కోల్‌కతా నైట్ రైడర్స్	రాత్రి 8:00	హైదరాబాద్
మే 20	ఢిల్లీ డేర్ డెవిల్స్ x ముంబయి ఇండియన్స్	సా. 4:00	ఢిల్లీ
	చెన్నై సూపర్ కింగ్స్ x కోల్‌కతా నైట్ రైడర్స్	రాత్రి 8:00	చెన్నై
మే 22	క్వాలిఫయర్–1	రాత్రి 8:00	ముంబయి
మే 23	ఎలిమినేటర్ మ్యాచ్	రాత్రి 8:00	పుణె
మే 24	క్వాలిఫయర్–2	రాత్రి 8:00	పుణె
మే 27	ఫైనల్ మ్యాచ్	రాత్రి 8:00	ముంబయి

Printed and published by K Sreenivas Reddy, Printed at M/s. JAGATI PUBLICATIONS LIMITED, Sakshi Press, D-75 & C-52, Industrial Estate (APIE), Balanagar-500037, R.R.Dist., TELANGANA and Published from H.No.12-1-493/VA, Giriprasad Bhavan,Opp:Rajiv Swagruha Offices Complex, Bandlaguda Main Road, Nagole, R.R. Dist. and owned by M/s. Moveon Media Private Limited, **Editor: K. Sreenivas Reddy,** RNI Regn. No.TELTEL/2012/42234, Phone No/Fax:040-27655666, e-mail : editor@manatelangana.org.